ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

8-2-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 8 పేజీలు: 10+4 వెల: 6.50

మాజీ మంత్రి బాబూ మోహన్ బిజెపికి రాజీనామా

9 వేల అంగన్‌వాడీ ఉద్యోగాల భర్తీకి కసరత్తు

3లో




## మెట్రోలో ముర్ము

సామాన్యురాలిలా రైల్లో ప్రయాణించిన రాష్ట్రపతి

ప్రయాణికుల సమస్యలు అడిగి తెలుసుకున్న వైనం



7లో

బుధవారం న్యూఢిల్లీలో మెట్రో రైల్లో ప్రయాణించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

## సభాసమరానికి రెడీ

నేటి నుంచి అసెంబ్లీ



గవర్నర్ తమిళిసై ప్రసంగంతో మొదలు

అధికార, విపక్షాల వ్యూహ ప్రతివ్యూహాలు

ఇరిగేషన్‌పై శ్వేతపత్రం

కాళేశ్వరం విజిలెన్స్ నివేదికను సభకు సమర్పించనున్న సర్కార్

అసెంబ్లీ వద్ద భారీ భద్రత

ఏర్పాట్లపై సమీక్షించిన సభాపతులు, మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** మండే ఎండలను మించిన హీట్‌తో తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ సమావేశాలకు సర్వం సిద్ధమైంది. గురువారం ఉదయం 11.30 గంటలకు ఉభయ సభలనుద్దేశించి గవర్నర్ తమిళిసై ప్రసంగంతో బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. శాసనసభా సమావేశాలకు వీలుగా ఇప్పటికే మంత్రిమండలి ఆమోదంతో గవర్నర్ నోటిఫికేషన్ విడుదలచేశారు. తొలిరోజు జాయింట్ సెషన్‌లో గవర్నర్ ప్రసంగానికి సంబంధించిన ప్రసంగ ప్రతికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. బడ్జెట్ సమావేశాల్లో భాగంగా ఈనెల 10న ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. ఈ సమావేశాల్లోనే ఇరిగేషన్ శాఖకు చెందిన అంశాలపై శ్వేతపత్రం విడుదల చేసే అవకాశాలున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టు విజిలెన్స్ విచారణలో వెల్లడైన అంశాలను, సమర్పించిన నివేదికను సభకు >>2

## నేడు ప్రభుత్వానికి 'ధరణి' నివేదిక

### చట్టసవరణకే మొగ్గు

**హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాత వార్త:** ధరణి కమిటీ సంప్రదింపులు, ప్రభుత్వ శాఖల వారీగా సమావేశాలు, సమాచార సేకరణ పూర్తవడంతో మధ్యంతర నివేదికను రెడీ చేస్తోంది. వీలైతే గురువారం రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి మధ్యంతర నివేదికను అందించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. బుధవారం ఈ కమిటీ సచివాలయంలో టీఎస్ ఐఐసీ, స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖలతో సమావేశమై పలు అంశాలను చర్చించి వివరాలను సేకరించింది. ఈ సమావేశంలో ప్రధానంగా 22 ఏ, టీఎస్ఐఐసీ భూముల కేటాయింపులు, తిరిగి స్వాధీనపర్చుకున్నతీరు, కేటాయించిన సందర్భాల్లో పక్క భూములను నిషేధిత జాబితాలో చేర్చిన అంశాలపై సుధీర్ఘంగా చర్చించి పరిష్కార మార్గాలను రూపొందించారు. రాష్ట్రంలో భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి రెవెన్యూ చట్టంలో సవరణలు అనివార్యమని కమిటీ మధ్యంతర నివేదికలో పొందుపర్చనున్నట్లు >>2



## మేడిగడ్డ: విజిలెన్స్ నివేదికతో ఇంజినీర్లపై కొరడా

ఇఎన్సీ రాజీనామాకు మంత్రి ఉత్తమ్ ఆదేశం

నీటిపారుదల శాఖలో భారీ ప్రక్షాళన

కాళేశ్వరం ఇన్‌చార్జ్ ఇఎన్సీ వెంకటేశ్వర్లు తొలగింపు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి7:** నీటిపారుదల శాఖలో ప్రభుత్వం భారీ ప్రక్షాళన చేపట్టింది. ఈ మేరకు సంచలన నిర్ణయాలు తీసుకుంది. మేడిగడ్డపై విజిలెన్స్ నివేదిక ఆధారంగా ఇంజనీర్లపై చర్యలు చేపట్టింది. రామగుండం(కాళేశ్వరం ఇన్‌చార్జ్) ఈఎన్సీ వెంకటేశ్వర్లును తొలగిస్తూ ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వగా... ఈఎన్సీ మురళీధరన్ రాజీనామా చేయాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. మరికొందరు ఇంజనీర్లపైనా చర్యలు తీసుకోనున్నట్లు సమాచారం. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలపై దృష్టి సారించింది. మేడిగడ్డ ఆనకట్ట కుంగిన నేపథ్యంలో విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి ప్రాథమిక నివేదిక అందింది. గురువారం నుంచి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో నీటిపారుదల శాఖకు సంబంధించి శ్వేతపత్రం విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈ నేపథ్యంలో నీటిపారుదల శాఖలో ప్రక్షాళన దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం సంచలనంగా మారింది. చాలా ఏళ్లుగా కీలక బాధ్యతలు నిర్వహిస్తోన్న ఇంజనీర్లపై వేటు వేసింది. పదవీ విరమణ చేసిన తర్వాత కూడా సర్వీసులో కొనసాగుతోన్న ఈఎన్సీ మురళీధర్‌రావును రాజీనామా చేయాలని మంత్రి ఆదేశించారు. రామగుండం ఈఎన్సీగా ఉండి... కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబందించిన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలు,పంప్‌హౌస్‌లకు సంబంధించిన పనులను పర్యవేక్షిస్తున్న వెంకటేశ్వర్లును తొలగిస్తూ నిర్ణయం తీసుకున్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోయిన అంశంపై ప్రభుత్వం చాలా సీరియస్‌గా ఉంది. విజిలెన్స్ విచారణకు ఆదేశించడంతో పాటు మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోయిన అంశంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మంత్రుల బృందం స్వయంగా మేడిగడ్డతో పాటు బ్యారేజ్‌లను సందర్శించి డ్యామేజ్‌లను పరిశీలించారు.విజిలెన్స్ నివేదిక ప్రభుత్వానికి అందడంతో అధికారులపై చర్యలు ప్రారంభించారు. విజిలెన్స్ విచారణలో విస్తుపోయే నిజాలు ఉన్నాయి. నివేదిక ఆధారంగా చర్యలకు ప్రభుత్వం పూనుకున్నది. కాళేశ్వరం అవినీతి విషయంలో ప్రభుత్వం కఠిన చర్యలకు పూనుకోవడంతో ఇంకా ఎంత మందిపై చర్యలు ఉంటాయోనని చర్చ జరుగుతోంది. అసెంబ్లీ సమావేశాలలో నీటిపారుదలపై శ్వేతపత్రం ఇస్తామని చెప్పినప్పటికీ దానికంటే ముందే ప్రభుత్వం భారీ చర్యలకు పూనుకోవడంతో రాష్ట్రంలో సంచలన అంశంగా కాళేశ్వరం వ్యవహారం మారిపోయింది. కాళేశ్వరం ప్రాజెక్టు రూ.90వేల కోట్లలో నిర్మించినా ప్రయోజనం లేకపోగా చివరకు అప్పులు మీద పడి గుదిబండగా మారే ప్రమాదం ఏర్పడింది. ఈఎన్సీ మురళీధరన్,రామగుండం ఈఎన్సీ వెంకటేశ్వర్లులను తొలగిస్తూ రాష్ట్రం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఆలస్యమైనా సరైనదేనని టిపిసిసి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జి.నిరంజన్ పేర్కొన్నారు. 21 అక్టోబర్ >>2

## కాళేశ్వరం విచారణకు సిట్టింగ్ జడ్జిని ఇవ్వలేం

ప్రభుత్వానికి హైకోర్టు లేఖ

రిటైర్డ్ జడ్జితో విచారణకు సర్కార్ సిద్ధం

ఒకటి రెండు రోజుల్లో నిర్ణయం



**హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కాళేశ్వరం ఎత్తిపోతల పథకం (కెఎల్ఐఎస్) సంబంధించి మేడిగడ్డ ఎత్తిపోతల పిల్లర్ల కుంగుబాటు, నిర్మాణంలో లోపాలు, బిఆర్ఎస్ ప్రభుత్వ అక్రమాలపై విచారణకు సిట్టింగ్ జడ్జిని కేటాయించేందుకు హైకోర్టు నిరాకరించినట్లు సమాచారం. ఇప్పటికే హైకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య తక్కువగా ఉన్నందున కేసుల విచారణలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని, రిటైర్డ్ జడ్జిని కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే తరపున హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసినట్లు తెలిసింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కాళేశ్వరం అక్రమాలపై సిట్టింగ్ జడ్జితో విచారణకు ఆదేశిస్తామని శాసనసభ సాక్షిగా సిఎం ఎ రేవంత్ రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. శాసనసభతో పాటు పలు బహిరంగ సభల్లో కూడా చెప్పారు. ఈమేరకు కాళేశ్వరంప్రాజెక్టు పిల్లర్లు కుంగుబాటుతో పాటు సుందిళ్ల,అన్నారం >>2



నకిలీ కాల్ సెంటర్ ఐజిఎస్ సంస్థ నుంచి జప్తు చేసిన కంప్యూటర్లు

## 300 రకాల సేవలంటూ ఆన్‌లైన్ టోకరా

మరో నకిలీ కాల్ సెంటర్ గుట్టురట్టు

**హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** హైదరాబాద్ కేంద్రంగా కొనసాగుతున్న మరో నకిలీ కాల్ సెంటర్ గుట్టు రట్టయ్యింది. 300 రకాల ఆన్‌లైన్ సర్వీసులను తక్కువ ధరకు అందిస్తామని చెబుతూ దేశ వ్యాప్తంగా అమాయకులను నిండా ముంచుతున్న ఐజిఎస్ డిజిటల్ సెంటర్ కంపెనీ అనే గోల్‌మాల్ సంస్థ బాగోతాన్ని పశ్చిమ మం డల పోలీసులు రట్టుచేశారు. ఈ సందర్భంగా సదరు సంస్థకు చెందిన ముగ్గురిని అరెస్టు చేయడంతో పాటు మోసం చేయడానికి వాడిన కంప్యూటర్లు ఇతర వస్తువులను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను పంజాగుట్ట ఎసిపి మోహన్ కుమార్ బుధవారం మీడియాకు వెల్లడించారు. పంజాగుట్టలోని వైట్ హౌస్ బిల్డింగ్‌లో ఐజిఎస్ డిజిటల్ సెంటర్ కంపెనీ అనే గోల్‌మాల్ సంస్థ కొంతకాలంగా పనిచేస్తుంది. ఈ కంపెనీ ప్రధాన కార్యాలయం రా జస్తాన్‌లోని జైపూర్‌లో వుండగా హైదరాబాద్‌లో బ్రాంచిని నెలకొల్పి ఇక్కడి నుంచి కూడా సదరు సంస్థ మోసాలను చేయసాగింది. వాస్తవానికి ఈ సంస్థ అందిస్తున్న ఐదు రకాల ఆన్‌లైన్ సేవలు అన్ని ఈసేవా కేంద్రాలు, ప్రభుత్వ విభాగాల్లో ఉచితంగా లభిస్తున్నాయి. అయితే దీనికి తోడుగా తమ సంస్థ 300 రకాల ఆన్‌లైన్ సేవల ను తక్కువ ధరకు అందిస్తున్నట్లు వెబ్‌సైట్లు, సోషల్ మీడియాల ద్వారా ప్రకటనలు ఇస్తూ అమాయకులను ఒక పథకం >>2

## సింగరేణిని ఆదుకుంటాం



కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

15 రోజుల్లో 15వేల పోలీసు ఉద్యోగాల భర్తీ

త్వరలో గ్రూప్1 నోటిఫికేషన్.. అదనంగా 60 ఖాళీలు

441 మంది సింగరేణి ఉద్యోగులకు నియామక పత్రాలను అందజేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి7:** రానున్న 15 రోజుల్లో 15వేల పోలీసుల ఉద్యోగాల భర్తీ చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. 60 కొత్త ఖాళీలతో గ్రూప్-1 నోటిఫికేషన్ కూడా జారీ చేస్తామన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగులందరూ పోటీ పరీక్షలకు సిద్దం కావాలని ఆయన సూచించారు. తమ ప్రభుత్వం ఉద్యోగాల నియామకాల కోసం అన్ని రకాల ప్రయత్నాలు చేస్తుందని ముఖ్యమంత్రి తెలిపారు. పదేండ్ల పాలనలో నిర్లక్ష్యానికి గురై వ్యవస్థపై విశ్వాసం కోల్పోయిన 32 లక్షల మంది నిరుద్యోగుల్లో విశ్వాసం నింపేందుకు తమ ప్రభుత్వం కార్యక్రమాలు చేపడుతుందన్నారు. గత ప్రభుత్వంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన సింగరేణి సంస్థను అన్ని రకాలుగా ఆదుకుంటామన్నారు. సింగరేణిలో 441 మందికి హైదరాబాద్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క,మంత్రి పొన్నం ప్రభాకర్‌తో పాటు పలువురు ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి 412 మందికి కారుణ్య నియామక పత్రాలు, 29 మందికి ఉద్యోగ నియామకాల పత్రాలను అందజేశారు. వీరిలో బదిలీ వర్కర్లు,జూనియర్ అసిస్టెంట్లు, మోటారు మెకానిక్‌లు ఉన్నారు. ప్రజాస్వామ్యం స్ఫూర్తికి నిదర్శనంగా,అంబేద్కర్ విగ్రహ సాక్షిగా నియామకాల పత్రాలను అందజేస్తున్నట్లు సిఎం పేర్కొన్నారు. తెలంగాణ సాధనలో సింగరేణి కార్మికుల పాత్రను ఎవరూ తగ్గించలేరని ఆయన స్పష్టం చేశారు. పార్టీలు తెలంగాణ సాధనలో వైఫల్యం చెందినా >>2

## హైదరాబాద్‌లో కొత్తగా డ్రోన్ పోర్ట్

డ్రోన్ పైలట్లకు అధునాతన శిక్షణ

సిఎం రేవంత్‌తో ఇస్రో చైర్మన్ సోమనాథ్, ఎన్.ఎస్.ఆర్.సి బృందం భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి7:** ఇస్రోకు చెందిన నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్ఆర్ఎస్సీ)తో తెలంగాణ స్టేట్ ఏవియేషన్ అకాడమీ డ్రోన్ పైలెట్లకు అధునాతన శిక్షణపై అవగాహన ఒప్పందం చేసుకుంది. బుధవారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఇస్రో చైర్మన్ ఎస్.సోమనాథ్ సమక్షంలో తెలంగాణ ఏవియేషన్ అకాడమీ సీఈవో ఎన్.ఎన్.రెడ్డి,ఎన్.ఆర్.ఎస్సీ డైరెక్టర్ ప్రకాశ్ చౌహాన్ ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి,ఆర్ అండ్ బి ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజుతో పాటు ఎన్ఆర్ఎస్సి డిప్యూటీ డైరెక్టర్ మురళీకృష్ణతో పాటు అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ ఒప్పందంలో భాగంగా డ్రోన్ పైలెటింగ్,డ్రోన్ డేటా మేనేజ్‌మెంట్,డేటా >>7

## విదేశాల్లోని తెలంగాణ విద్యార్థుల కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్

యుఎస్‌లో హైదరాబాద్ విద్యార్థిపై దాడితో సిఎం రేవంత్ తక్షణ చర్య

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి7:** అమెరికా సహా ఇతర దేశాల్లో నివసిస్తోన్న తెలంగాణ విద్యార్థులు,యువత కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. చికాగోలో హైదరాబాద్ విద్యార్థి సయ్యద్ మజాహిర్‌పై దాడి, ఒహియోలో శ్రేయాస్‌రెడ్డి హత్య కలవర పెడుతున్నాయని సిఎం ట్వీట్ చేశారు. తమ ఆందోళనను అమెరికాకు తెలపాలని కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్‌ను కోరారు. తెలంగాణ ప్రజలు ఈ భూమిపై ఎక్కడ ఉన్నా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని సిఎం పేర్కొన్నారు. ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లిన సయ్యద్ మజాహిర్ అలీ అనే హైదరాబాద్ విద్యార్థి అక్కడ దాడికి గురయ్యాడు. కొద్ది నెలల క్రితమే లంగర్ హౌజ్ హాషీమ్‌నగర్‌కు చెందిన మజాహిర్ అలీ అమెరికా వెళ్లి అక్కడ ఇండియానా వెస్లయన్ యూనివర్సిటీలో మాస్టర్స్ చదువుతున్నారు. మంగళవారం రోజు రాత్రి అతడు హోటల్ నుంచి ఇంటికెళ్తున్న సమయంలో ముగ్గురు వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. ఈదాడిలో అతడి తల, ముక్కు, కళ్లపై గాయాలయ్యాయి. రక్తంతో తడిసిన అతడు అలాగే తనపై జరిగిన దాడి గురించి ఓ వీడియో >>2



కువైట్ నుంచి ముంబయి సముద్ర తీరంలోని గేట్‌వే ఆఫ్ ఇండియా ప్రాంతానికి బుధవారం అనుమతి లేకుండా చేరుకున్న బోటును అదుపులోకి తీసుకున్న పోలీసులు

# నేడు ప్రభుత్వానికి 'ధరణి' నివేదిక

>> తెలిసింది. ధరణిని మార్చి భూమాతగా పోర్టల్ ద్వారా సమస్యల పరిష్కారం, ఒకే దరఖాస్తుతో అన్ని సమస్యలకు పరిష్కారం, టైటిల్ గ్యారెంటీకి వీలుగా చర్యలకు, ఆర్వోఆర్ చట్టంలో మార్పులకు చట్ట సవరణ సిఫార్సు చేయనున్నది. ధరణి పేరు మార్పుతో పాటు యావత్ సంస్కరణలకు వీలుగా చట్ట సవరణ చేస్తేనే ఫలితం ఉంటుందని సూచించనున్నట్లు తెలిసింది. సాదాబైనామాల పరిష్కారం, ధరణిలో 33 మాడ్యూల్స్‌లో ఉన్న ఫిర్యాదులపై చర్చలకు, ఎమ్మార్వోలకు కీలక బాధ్యతలు వంటివాటికి ఆర్వోఆర్ చట్ట సవరణ చేస్తే మంచిదని సూచించనున్నారు. శాసనసభా బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో తక్షణమే సవరణకు వీలుగా చర్యలు తీసుకుంటే మెరుగైన వ్యవస్థ అమలులోకి తెచ్చేందుకు వీలు కల్గుతుందనే సిఫార్సులు రెడీ చేసింది. ప్రస్తుతం రాష్ట్రంలో అమలులో ఉన్న తెలంగాణ భూ యాజమాన్య హక్కులు పట్టాదార్ పాస్ పుస్తకాల చట్టం 2020లో పలు సవరణలు చేయాలని కోరనుంది. 2020 అక్టోబర్ 29కి ముందున్న భూ యాజమాన్య హక్కుల చట్టం 1971లో కొన్ని అంశాలు అనుసరణీయమని, మళ్లీ అడాప్ట్ చేసుకోవాలని సూచనలు చేయనున్నదని సమాచారం.

ధరణి రాకతో తహశీల్దార్లు, ఆర్డీవోలకు ఉన్న హక్కులను కలెక్టర్లకు బదలాయించిన సంగతి తెలిసిందే. దీంతో హక్కుల కల్పన, పాస్ పుస్తకాల జారీ, మ్యుటేషన్, ఇతర సవరణలకు కలెక్టర్ కీలకంగా మారారు. పాత చట్టం ప్రకారం మండల స్థాయిలో తహశీల్దార్లు చేసే వసరణ అధికారాలు కొత్త చట్టంతో పూర్తిగా తుడిచిపెట్టుకుపోయాయి. ఫలితంగా సమస్యలు తీవ్రమయ్యాయి. పాస్ పుస్తకాలు దక్కని 8లక్షలకుపైగా భూ యజమానులతోపాటు, 18లక్షల ఎకరాలు ధరణిలో రికార్డు కాలేదు. ఈ బాధ్యతలను కలెక్టర్లు నిర్వర్తించలేక చేతులెత్తేసిన పరిస్థితి నెలకొంది. దీంతో కలెక్టర్ల అధికారాలను మళ్లీ విభజించి క్షేత్రస్థాయికి విస్తరించాలనే సూచన చేయనుంది. ఇందుకు చట్ట సవరణ అనివార్యం కానున్న నేపథ్యంలో రెవెన్యూ మంత్రికి పూర్తి వివరాలతో మధ్యంతర నివేదిక ఇవ్వనున్నారు. తద్వారా ఈ సమావేశాల్లోనే వీలైతే చట్ట సవరణకు వీలు కల్గుతుందని ధరణి కమిటీ భావిస్తోంది.

బుధవారం రిజిస్ట్రేషన్ల శాఖతో జరిగిన సమావేశంలో పలు అభ్యంతరాలను, సూచనలు ఆ శాఖ అధికారులు కమిటీకి వివరించారు. ధరణి పోర్టల్ ద్వారా రిజిస్ట్రేన్లఉ జరిగిన వాటికి లింకులు దొరకవని, అనేక సమస్యలున్నాయని చెప్పారు. గతంలో వలే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లోనే వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లు జరపాలని సూచించారు. సభ డివిజన్లు అడ్డగోలుగా పెరిగిపోతున్నాయని, ధరణికి వాస్తవ విస్తీర్ణానికి తేడా పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. అనేక ఆప్షన్లు లేవని ఉదాహరణలతో వివరించారు. కొనుగోలుదారు లేకపోతే రిజిస్ట్రేషన్‌కు ధరణిలో అవకాశం లేదని, వీలునామాలకు ధరణిలో గుర్తింపులేదని పేర్కొన్నారు. ధరణితోపాటు, కొత్త చట్టంలో అనేక లోపాలున్నాయని వివరించారు. ధరణిలో టీఎస్ఐఐసీ భూములు నమోదు కాలేదని అధికారులు స్పష్టం చేశారు. తమ భూములు సగం కూడా ధరణిలో లేకపోవడం శోచనీయమని పేర్కొన్నారు. ఇంకా అనేక సమస్యలను ధరణి కమిటీ దృష్టికి తీసుకొచ్చారు. అయితే నేటితో ప్రభుత్వ శాఖలతో భేటీలు ముగిశాయని, త్వరలో క్షేత్రస్థాయికి వెళతామని ధరణి కమిటీ సభ్యులు తెలిపారు. కాగా ఈ సమావేశానికి భూ చట్టాల నిపుణులు సునీల్ మినహా మిగతా సభ్యులు హాజరయ్యారు. సునీల్ తండ్రి మతిచెందిన నేపథ్యంలో ఆయన గైర్హాజరయ్యారు.

# ఆన్‌లైన్ టోకరా

>> ప్రకారం ఆకర్షిస్తూ వారి వద్ద నుంచి మొదట 1800 రూపాయలను ఫీజుకింద తీసుకుని, ఆ తరువాత మరో నాలుగు వేల 40 రూపాయలను తీసుకుంటోంది. దీని తరువాత కూడా ఆన్‌లైన్ సేవల కోసం డౌన్ లోడ్ కావాల్సిన యాప్ రాకపోగా దీనిపై వినియోగదారులు కంపెనీ నిర్వాహకులను నిలదీస్తే ఎర్రర్ వచ్చిందని, ఈ సారి మరో 30 వేల రూపాయలు కడితే అంతా సవ్యంగా వుంటుందని నమ్మిస్తోంది. ఈ విషయమై వినియోగదారులు మళ్లీ మళ్లీ ఫోన్‌లు చేస్తే వారి ఫోన్‌లకు బదులు ఇవ్వరు. ఇందుకోసం ఈ సంస్థ నిర్వాహకులు

హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యక్తి 300 రకాల సేవల కోసం మొదట 1800 రూపాయలు ఆ తరువాత 4040 రూపాయలు చెల్లించినా తనకు యాప్ డౌన్ లోడ్ కాకపోవడంతో సాంకేతిక పరిజ్ఞానం వాడి ఈ కంపెనీ వైట్ హౌస్ బిల్డిం గ్‌లో వుందని తెలుసుకుని గత డిసెంబర్ నెలలో అక్కడికి వెళ్లి నిర్వాహకులను నిలదీయగా వారు దురుసుగా సమాధానం ఇవ్వడంతో పాటు అతనిపై దౌర్జన్యం చేశారు. దీంతో బాధితుడు గత నెల 10వ తేదీన ఐజిఎస్ డిజిటల్ సెంటర్ కంపెనీపై పంజాగుట్ట పోలీసుకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి విచారణ చేబట్టిన పోలీసులు ఐజిఎస్ డిజిటల్ సెంటర్ కంపెనీ ఓ గోల్‌మాల్ సంస్థగా తేల్చారు. దీనిపై కంపెనీ నిర్వాహకులను వివరాలు అడిగితే వారు నీళ్ల నమిలారు. ఆ సంస్థ చెబుతున్నట్లుగా ప్రచారం చేసుకుంటున్నట్లుగా 300 రకాల ఆన్‌లైన్ సేవలు ఎక్కడా ఇవ్వడం లేదు. కేవలం ఐదు రకాల సేవలను మాత్రమే అదికూడా ఉచి తంగా లభిస్తున్న వాటినే అందిస్తోందని తేలింది. దీంతో ఈ కేసులో ఐజిఎస్ డిజిటల్ సెంటర్ కంపెనీ సిఈఓగా వున్న జైపూర్‌కు చెందిన ప్రతీక్ చావ్‌వే, హెచ్‌ఆర్ అ ధిపతిగా వున్న దాసరి స్వర్ణలత (ఈమె హైదరాబాద్ వాసి), మీడియేటర్‌గా వున్న జైపూర్ వాసి శ్రవణ్‌లాల్ శర్మలను అరెస్టు చేశారు. కంపెనీని సీల్ వేయడంతో పాటు అందులో అమాయకులను మోసం చేసేందుకు వాడిన కంప్యూటర్లు, ఇతర వస్తువులను జప్తు చేశారు. బాధితులు ఎవరైనా వుంటే ధైర్యంగా వచ్చి ఫిర్యాదు చేయాలని పోలీసులు కోరారు. ఇటువంటి మోసకారి సంస్థల పట్ల ప్రజలు అ ప్రమత్తంగా వుండాలని ఎసిపి మోహన్ కుమార్ కోరారు.

# కాళేశ్వరం విచారణకు సిట్టింగ్ జడ్జిని ఇవ్వలేం

>> బ్యారేజీలపై ప్రభావం, రూ. కోట్లు వృధా కావడం తదితర అంశాలపై విచారణకు సిట్టింగ్ న్యాయమూర్తిని కేటాయించాలని గత నెలలో హైకోర్టు చీఫ్ జస్టిస్‌కు ప్రభుత్వం లేఖ రాసింది. ప్రభుత్వం రాసిన లేఖకు ఇటీవల రిజిస్ట్రార్ జనరల్ బదులిచ్చారు. హైకోర్టులో ప్రతిపాదిన న్యాయమూర్తుల సంఖ్య 42 కాగా, ప్రస్తుతం 26 మంది న్యాయమూర్తులే ఉన్నారని, న్యాయమూర్తుల సంఖ్యతక్కువగా ఉన్నందున కేసుల పని భారం అధికంగా ఉందని కాబట్టి సిట్టింగ్ జడ్జిని కేటాయించలేమని బదులిచ్చారు. ఒకవేళ రిటైర్ జడ్జిని కేటాయించాలని కోరితే పరిశీలించి కేటాయించేందుకు అభ్యంతరం లేదని లేఖలో రిజిస్ట్రార్ జనరల్ పేర్కొన్నట్లు తెలిసింది. అందుకు సంబంధించి సుప్రీంకోర్టు మార్గదర్శకాలను కూడా లేఖలో ప్రస్తావించారు. ఇదిలా ఉండగా, సిట్టింగ్ జడ్జిని కేటాయించేందుకు హైకోర్టు నిరాకరించడంతో రిటైర్ జడ్జి లేదా సిబిఐతో విచారణ జరిపించాల్సిన పరిస్థితి ప్రభుత్వానికి ఏర్పడింది. ఈ నేపథ్యంలో రిటైర్ జడ్జితో విచారణ జరిపించేందుకు ప్రభుత్వం సిద్ధపడుతున్నట్లు తెలిసింది. ఇందుకు సంబంధించి త్వరలో మంత్రి మండలి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. అయితే, ఈ విషయమై మంత్రి వర్గం నిర్ణయం తీసుకుందని..., పదవీ విరమణ చేసిన న్యాయమూర్తి ఎవరనేది ముఖ్యమంత్రి రేవంత్ శాసనసభ సమావేశాల్లో ప్రకటిస్తారని ప్రభుత్వ వర్గాలు చెప్పాయి.

కాళేశ్వరం ప్రాజెక్టు పిల్లర్ల కుంగుబాటు, నిర్మాణంలో లోపాలు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం తదితర అంశాలపై విచారణ జరిపిన విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ సమర్పించిన నివేదికను శాసనసభ ముందు పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. కాళేశ్వరంలో భాగమైన మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీలను సందర్శించిన కమిటి ప్రభుత్వానికి ఇప్పటికే ప్రాథమిక నివేదిక సమర్పించింది. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో రూ. వేలకోట్లు దుర్వినియోగం అయినట్లు ప్రకటించింది. ఈ నివేదికను ఉభయ సభల్లో ప్రవేశ పెట్టాలని నిర్ణయించిన మేరకు అధికారులు నివేదికను రూపొందిస్తున్నారు. నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటి (ఎన్‌డిఎస్ఎ) ఈ బ్యారేజీల నిర్మాణంలో ఉన్న లోపాలపై ఇప్పటికే నివేదిక ఇచ్చింది. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ కూడా వేలకోట్ల నిధులు దుర్వినియోగం అయినట్లు ప్రకటించిన విషయం తెలిసిందే.

# సింగరేణిని ఆదుకుంటాం

>> కార్మికులు రాష్ట్రం కోసం అనేక పోరాటాలు చేశారని ఆయన గుర్తు చేశారు. గత ప్రభుత్వం సింగరేణిని ఖాయిలా పడేలా చేసిందని ఆయన అన్నారు. కేంద్రం కూడా సింగరేణి సంస్థకు అనేక అడ్డంకులు సృష్టించిందన్నారు. గత ఎన్నికల్లో సింగరేణి ప్రాంతం కాంగ్రెస్‌కు అండగా నిలిచి ప్రజా ప్రభుత్వం ఏర్పాటుకు సహకరించిందని సిఎం అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులకు వేలాది ఓట్ల మెజారిటీ రావడం వెనుక సింగరేణి కార్మికుల కృషి ఉందని ఆయన పేర్కొన్నారు. సింగరేణిలో 80శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలని ఇటీవలే తాను ఆదేశించినట్లు వెల్లడించారు. సింగరేణి ప్రాంతంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మించే అంశంపై చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని సిఎం తెలిపారు. కారుణ్య నియామకాల వయస్సు సడలింపు అంశాన్ని కూడా పరిశీలిస్తామన్నారు.

తెలంగాణకు తలమానికమైన సింగరేణి కాలరీస్‌ను ఇందిరమ్మ రాజ్యంలో కంటికి రెప్పలా కాపాడుకుంటామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం ముందుంటుందన్నారు. కార్మికుల పట్ల మానవీయ కోణంలో తమ పాలన ఉంటుందని తెలిపారు. ఈ సంస్థలో 1.05 లక్షల ఉద్యోగాలను గత ప్రభుత్వం 42వేలకు కుదించిందని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో మళ్లీ గెలిచి ఉంటే ఐదు వేలకు కుదించేవారని ఎద్దేవా చేశారు. సింగరేణి సంస్థలో ఇచ్చిన మాటకు కట్టుబడి తమ ప్రభుత్వం 441మందికి నియామక పత్రాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఎల్‌బీ స్టేడియంలో ఒకేరోజు 7వేల మంది నర్సులకు నియామక పత్రాలు అందించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, పాయం వెంకటేశ్వర్లు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ప్రేమ్‌సాగర్‌రావు, గడ్డం వివేక్, గడ్డం వినోద్, కోవా లక్ష్మీ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సింగరేణి ఎండీ బలరాం నాయక్ పాల్గొన్నారు.

# తెలంగాణ విద్యార్థుల కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్

>> రికార్డు చేశాడు. దానికి సీసీటీవీ ఫుటేజీ కూడా జత చేసి సోషల్ మీడియాలో పోస్టు చేశాడు. ఈ సందర్భంగా తనకు సాయం చేయాలని భారత ప్రభుత్వాన్ని, అమెరికాలోని మన దౌత్య సిబ్బందిని అభ్యర్థించారు. ఈ విషయం తెలుసుకున్న సయ్యద్ అలీ కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. అతడి పరిస్థితి ఎలా ఉందోనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే సయ్యద్ భార్య ఫాతిమా రిజ్వి తన భర్తకు సాయం చేయాలని కోరుతూ కేంద్ర విదేశాంత మంత్రి ఎస్. జైశంకర్‌కు లేఖ రాశారు. తన భర్తపై దాడి జరిగిందని అతడి స్నేహితుడొకరు ఫోన్ చేసి చెప్పారని తెలిపారు. వీలైతే నేనూ ఆమెరికా వెళ్లేందుకు అనుమతించాలని ఆమె లేఖలో జైశంకర్‌ను కోరారు. మరోవైపు సయ్యద్‌పై దాడి ఘటనపై అమెరికా చికాగోలోని భారత కాన్సులేట్ స్పందించింది. ఈ నేపథ్యంలోనే సిఎం రేవంత్ స్పందించారు. అమెరికాలోని తెలుగు విద్యార్థులపై దాడుల సంఘటన పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల భద్రతపై తమ ఆందోళనను అమెరికాకు తెలపాలని విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్‌కు విజ్ఞప్తి చేశారు. విదేశీ విద్యార్థుల కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. తెలంగాణ ప్రజలు ఎక్కడున్నా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు.



ఒడిశా అసెంబ్లీ ముట్టడికి బుధవారం భారీగా తరలివచ్చిన ఆందోళనకారులను అడ్డుకుంటున్న పోలీసులు

# సభాసమరానికి రెడీ

>> వెల్లడించనున్నారు. మిషన్ భగీరథపై విజిలెన్స్ విచారణకు ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో కీలక ప్రకటన చేసే అవకాశాలున్నాయి. అదేవిధంగా మరో రెండు గ్యారెంటీలకు ఈ సమావేశాలు వేదిక కానున్నాయి. నీటి ప్రాజెక్టుల నిర్వహణను కేంద్రానికి అప్పగించారనే విమర్శలు, ప్రతివిమర్శలు ఈ సభలో ప్రత్యేకంగా చర్చకు రానున్నాయి. ఈ నేపథ్యంలో ఈ సమావేశాలు హాట్‌హాట్‌గా సాగే అవకాశాలున్నాయి. ఇదే అంశంపై సీఎం రేవంత్‌రెడ్డి మాజీ సీఎం కేసీఆర్‌కు సవాల్ విసిరారు. సభకు రావాలని, సభలో ఎంతసేపైనా మైక్ కట్ చేయకుండా మాట్లాడే అవకాశం ఇస్తామని బహిరంగంగా ప్రకటించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించారని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోపిస్తుండగా, కాంగ్రెస్ ప్రభుత్వమే అప్పగించిందని బీఆర్ఎస్ ప్రతిగా విమర్శిస్తోంది. ఈ నేపథ్యంలో ఈ ఉదంతంపై వాస్తవాలు సబ వేదికగా వెలుగులోకి రానున్నాయి. ఇందుకు సంబంధించిన మొత్తం ఒప్పంద పత్రాలను ప్రభుత్వం బైటపెట్టాలని యోచిస్తోంది. తొలిసారి ప్రతిపక్ష నేత హోదాలో మాజీ సీఎం కేసీఆర్ శాసనసభకు వస్తుండటంతో సహజంగానే సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఆశక్తితో రాష్ట్ర ప్రజలు శాసనసభలో ఏం జరగనుందోనని బడ్జెట్ సమావేశాలను గమనించేందుకు సిద్ధయ్యారు. కాగా ఈ సమావేశాలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అధికార, విపక్ష పార్టీలు అస్త్రశస్త్రాలతో సిద్ధమయ్యాయి. బీఆర్ఎస్ ఇప్పటికే పార్టీ వాసనసభా పక్ష సమావేశం నిర్వహించి వ్యూహం ఖరారు చేసుకుంది. సభలో అనుసరించాల్సిన వ్యూహంపై బీఆర్ఎస్ అధినేత పార్టీ సభ్యులకు దిశానిర్దేశం చేశారు. ఇక బీజేపీ, ఎంఐఎంలు తమదైన ఎజెండాతో సమావేశాలకు సిద్ధమయ్యాయి. అధికార పార్టీ కాంగ్రెస్ ఇప్పటికే సభలో ప్రవేశపెట్టనున్న శ్వేతపత్రంతోపాటు విజిలెన్స్ నివేదికపై పూర్తి స్థాయిలో సన్నద్ధంగా ఉన్నది.

**వీటిపై చర్చకే ఫోకస్...**

అధికార కాంగ్రెస్, విపక్ష బీఆర్ఎస్ మధ్య వాడివేడిగా సమావేశాలు కొనసాగే అవకాశాలున్నాయి. గత ప్రభుత్వం నీటి పంపకాలపై అనుసరించిన తీరుపై, గత ప్రభుత్వ నిర్ణయాలపై ప్రభుత్వం పూర్తిస్థాయిలో అంశాలను వెల్లడించనుంది. ఏపీ సీఎం జగన్‌తో గత ప్రభుత్వం చేసుకున్న రహస్య ఒప్పందాలను బైటపెడ్తామని ఇప్పటికే ప్రకటించారు. కృష్ణాన్న బేసిన్, ఎస్ఎల్‌బీసీ, పలు ప్రాజెక్టులు, కొత్త సాగు ఆయకట్టు, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం, లోపాలు, అవినీతిపై చర్చ జరిగే అవకాశం ఉంది. విజిలెన్స్ ఎంక్వైరీ నివేదికను ఈ సమావేశాల్లో బైటపెట్టి గత ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టే అవకాశం ఉంది. మిషన్ భగీరథ చెల్లింపులు, పైప్‌లైన్ల నిర్మాణాలు, బిల్లుల వివరాలు, మొత్తం వ్యయం వంటి డీటెయిల్డ్ నివేదకతోపాటు విజిలెన్స్‌న విచారణకు ఆదేశించనున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ, అధికార పక్షాల మధ్య పూర్తిగా అవినీతి అక్రమాలు, ప్రాజెక్టులు, నీటి పంపకాలు, రహస్య ఒప్పందాలు, తెలంగాణకు నీటి వాటాల్లో అన్యాయం వంటి అంశాలే కీలకం ఎజెండాగా హీట్ పెంచనున్నాయి.

**బీఏసీలో నిర్ణయం మేరకే...**

కాగా ఈ సమావేశాలు ఎన్ని రోజులు నిర్వహించాలనే అంశంపై బీఏసీ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క తొలిసారిగా శాసనసభలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్ట నున్నారు. ఇప్పటికే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లపై అన్ని చర్యలు తీసుకున్నారు. శాసనసభ చుట్టూ మూడంచెల భద్రతను ఏర్పాటు చేస్తున్నారు. శాసనసభ సమీపంలో పలు నిషేధాజ్ఞలు విధించారు. ఈ మేరకు బుధవారం అసెంబ్లీ మీటింగ్ హాల్‌లో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్, డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు తదితరులు సమావేశమై సమీక్షించారు. ఈ సమీక్షా సమావేశంలో సీఎస్ శాంతికుమారి, అసెంబ్లీ సెక్రటరీ నరసింహాచార్యులు, ఆర్థిక శాఖ స్పెషల్ సీఎస్ రామకృష్ణారావు, డీజీప రవిగుప్తా, ఇంటలిజెన్స్ చీఫన శివధర్‌రెడ్డి, పోలీస్ కమిషనర్లు, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మండలి చైర్మన్ గుత్తా మాట్లాడుతూ సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు త్వరితగతిన ఇవ్వాలన్నారు. భద్రత, రక్షణ విషయంలో పటిష్ట చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖను ఆదేశించారు. శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ ఎటువంటి లోటుపాట్లు లేకుండా సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ఆయా విభాగాల అధికారులు దగ్గరుండి సమన్వయంతో పర్యవేక్షించాలని ఆదేశించారు. డిప్యూటీ చైర్మన్ బండ క్రాస్ మాట్లాడుతూ సమావేశాల సందర్భంగా మంత్రులు అందుబాటులో ఉండాలని, అసెంబ్లీ కమిటీల ఏర్పాటు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. మండలి, శాసనసభకు ఎన్నికైన నూతన సభ్యులకు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించి అవగాహన కల్పించాలన్నారు.

శాసనసభ సమావేశాల సందర్భంగా అన్ని విభాగాలను సమన్వయం చేసి త్వరతగతిన సమాధాలు అందించేలా సీనియర్ ఐఏఎస్ అధికారిన ఇందుకు నియమించాలని మంత్రి శ్రీధర్‌బాబు సీఎస్‌ను ఆదేశించారు. ఈ సమావేశాల్లో మంత్రులకు సబ్జెక్టుల వారీగా బాధ్యతలు అప్పగిస్తున్నామని, సమాధానాలు వీలైనంత తొందరగా ఇవ్వాలని ఆదేశించారు. ప్రోటోకాల్ విషయంలో తప్పిదాలు జరగొద్దన్నారు. గతంలో ప్రోటోకాల్ విషయంలో తానుకూడా బాధితుడినేనని చెప్పారు. మండలిని అసెంబ్లీ ప్రాంగణంలోకి తరలించే ప్రక్రియకు త్వరితగతిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇందుకు సంబంధించిన సమస్యలు వెంటనే పరిష్కరించాలని సీఎస్‌ను, అసెంబ్లీ సెక్రటరీని ఆదేశించారు. కొత్తగా ఎన్నికైన సభ్యులకు అవగాహన కోసం అసెంబ్లీ సమావేశాల తర్వాత రెండు రోజుల ఓరియంటేషన్ నిర్వహిస్తామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.

## వారం - వర్జ్యం

తేది : 08-02-2024, గురువారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, ఉత్తరాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
త్రయోదశి ఉ.11.18 ఉత్తరాషాఢ రా.2.13
వ.ఉ.11.49-1.15
దు.ఉ.10.35-11.21
2) మ.3.10-3.56 ధనిష్ట కార్తె
శుభసమయం ఉ.7.40-8.30
రాహుకాలం-మ.1.30-3.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** ప్రతి విషయాన్ని పోటీగా తీసుకొని స్ఫూర్తితో పూర్తి చేయగలుగుతారు. ధనలాభం.

**వృషభం :** కఠినమైన నిర్ణయాలు తీసుకుని వాటిని అమలు పరుస్తారు. క్రమశిక్షణకు ప్రాధాన్యతనిస్తారు.

**మిథునం :** కుటుంబంలో అందరితోనూ మీ సంబంధ బాంధవ్యాలు మరింత బలపడతాయి.

**కర్కాటకం :** నూతనమైన అవకాశాలు కలిసి వస్తాయి. ఆనందోత్సాహాలు కలిగి ఉంటారు.

**సింహం :** వృత్తి వ్యాపారాలలో మీదే పై చేయిగా ఉంటుంది. శుభ ఆహ్వానాలు అందుతాయి.

**కన్య :** ఆర్థిక విషయాలు లాభసాటిగా ఉంటాయి. రావలసిన ఋణాలు చేతికంది వస్తాయి.

**తుల :** మీ ప్రమేయం లేకుండానే కొన్ని శుభఫలితాలు చేతికందుతాయి. అధికంగా శ్రమిస్తారు.

**వృశ్చికం :** భూమి కొనుగోలు వ్యవహారం సానుకూల పడుతుంది. ఆర్థికంగా బాగుంటుంది.

**ధనుస్సు :** నిత్యవసర వస్తువుల కొనుగోలుకు అధికంగా ఖర్చు చేస్తారు. ఓర్పు కలిగి ఉంటారు.

**మకరం :** అవసరాలకు సరిపడా ధనాన్ని సముపార్జించుకో గలుగుతారు. దైవదర్శనం.

**కుంభం :** వివాహాది శుభకార్య చర్చలు సానుకూల ఫలితాలనిస్తాయి. ఆరోగ్యం సాధారణంగా ఉంటుంది.

**మీనం :** అవ్వవు-కావు అనుకున్న మొండి వ్యవహారాలలో ఒక కదలికను తీసుకు రాగలుగుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# విజిలెన్స్ నివేదికతో ఇంజినీర్లపై కొరడా

>> 2023న మేడిగడ్డ సమస్య వెలు వడిన వెంటనే ఈ నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. భవిష్యత్తులో ఎవరూ ఎలాంటి నిర్లక్ష్యానికి పాల్పడే సాహసం చేయని విధం గా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందులో పాల్గొన్న కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్‌లో ఉంచాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. ఇప్పటికే ఉన్న కాంట్రాక్టుల నుంచి వారిని పక్కన పెట్టాలని పేర్కొన్నారు.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:07/02/24

DAY - SINGAM SERIES Dr No:225
1st Prize Rs.100000/- 166748
2nd Prize Rs.7000/- 36431
3rd Prize Rs.3500/-
01593 02942 06381 12556 12872
21702 31631 62457 66858 76352
4th Prize Rs.200/-
3264 3827 4503 4838 5033 6009 7137
9193 9336 9760
5th Prize Rs.100/-
0238 0710 1246 2712 3379 3928 5915
7450 8023 9285
6th Prize Rs.50/-
0110 1634 3922 5063 6181 7593 9119
0130 1873 3968 5182 6238 7646 9220
0427 1967 3994 5244 6293 7718 9259
0501 2016 3998 5395 6372 7901 9264
0847 2525 4050 5459 6413 7931 9517
0878 2542 4141 5569 6726 7951 9574
0920 2661 4175 5576 6934 8350 9625
0969 2985 4180 5629 6943 8416 9681
1267 3088 4288 5636 6958 8430 9772
1316 3119 4533 5645 7173 8541 9812
1326 3324 4648 5780 7205 8578
1366 3437 4691 5787 7437 8917
1370 3612 4863 5921 7483 9078
1388 3695 4867 5939 7551 9079
1585 3725 4985 6160 7560 9097

DAY - KUIL SERIES Dr No:225
1st Prize Rs.100000/- 937827
2nd Prize Rs.7000/- 85398
3rd Prize Rs.3500/-
16957 21286 57715 63106 69052
79548 80558 84855 93686 93696
4th Prize Rs.200/-
0704 0802 1290 2650 3915 4283 6706
9776 9800 9838
5th Prize Rs.100/-
0575 1660 1822 2248 2689 4834 5884
8119 9322 9801
6th Prize Rs.50/-
0068 0847 1983 3577 5364 7500 9166
0107 0898 2001 3739 5456 7538 9168
0163 0925 2065 3989 5640 7644 9274
0165 0945 2185 4104 5740 7832 9279
0292 0953 2234 4135 6323 8076 9335
0295 0957 2830 4346 6489 8177 9344
0350 1135 2855 4385 6516 8201 9382
0361 1186 2881 4433 6599 8245 9405
0481 1282 3134 4572 6862 8276 9503
0488 1515 3327 4640 6935 8420 9547
0552 1554 3338 5018 7008 8533
0678 1647 3380 5061 7037 8795
0766 1745 3448 5126 7038 8859
0793 1918 3530 5128 7353 8956
0823 1950 3557 5313 7373 9068

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:07/02/24

DAY - ROSA SERIES Dr No:225
1st Prize Rs.100000/- 374999
2nd Prize Rs.7000/- 34718
3rd Prize Rs.3500/-
10287 36585 37158 45530 47827
67009 72333 83037 84648 87638
4th Prize Rs.200/-
0389 1162 1528 2616 3572 3888 4012
6576 9188 9802
5th Prize Rs.100/-
0571 2083 2459 3097 6107 7246 9629
9799 9845 9850
6th Prize Rs.50/-
0050 1817 3702 5980 7012 8184 9221
0272 1849 3788 6000 7065 8185 9377
0438 2025 4157 6218 7145 8296 9397
0732 2149 4253 6265 7163 8304 9402
0743 2317 4294 6298 7366 8355 9591
0935 2482 4544 6310 7430 8507 9646
0955 2667 4571 6349 7649 8675 9696
1115 2895 4603 6363 7678 8825 9730
1210 2899 5094 6457 7711 8966 9788
1221 3056 5201 6461 7744 8987 9820
1380 3114 5337 6469 7859 9022
1504 3205 5339 6473 7912 9049
1578 3342 5375 6505 8003 9110
1717 3383 5450 6861 8077 9204
1796 3669 5738 6906 8168 9205

DAY - DEAR SERIES Dr No:225
1st Prize Rs.100000/- 266126
2nd Prize Rs.7000/- 49545
3rd Prize Rs.3500/-
09485 11917 14731 15578 21570
28693 28970 47094 58676 66267
4th Prize Rs.200/-
1542 1686 3079 3749 5041 6220 6452
8219 8634 9492
5th Prize Rs.100/-
0523 0705 1641 1699 2206 3723 4167
4938 7232 8045
6th Prize Rs.50/-
0019 0936 2501 3649 5592 6983 8636
0021 1024 2631 3780 5597 7007 8657
0045 1048 2826 4207 5726 7096 8658
0180 1162 2869 4299 5822 7316 8744
0187 1209 2882 4503 5824 7334 9095
0202 1254 2896 4559 5859 7582 9158
0232 1567 2902 4777 5899 7593 9326
0302 1854 3005 4975 6146 7609 9339
0347 2038 3014 5058 6184 7670 9798
0497 2107 3114 5104 6225 7849 9960
0530 2131 3120 5113 6439 8145
0571 2303 3281 5397 6812 8340
0689 2352 3510 5419 6863 8359
0807 2455 3569 5444 6899 8437
0850 2475 3590 5529 6975 8531

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:07/02/24

DAY - THANGAM SERIES Dr No:225
1st Prize Rs.100000/- 812394
2nd Prize Rs.7000/- 52717
3rd Prize Rs.3500/-
09144 10620 34695 39030 64168
76535 78930 84096 92604 99245
4th Prize Rs.200/-
1347 2180 2462 3415 3735 5521 5899
7245 7667 8434
5th Prize Rs.100/-
1656 5317 6060 7088 7128 7690 7930
8001 8760 8991
6th Prize Rs.50/-
0001 1356 2834 4342 6090 7018 8825
0257 1368 2930 4639 6109 7032 8854
0329 1383 2961 4661 6123 7070 9092
0378 1390 3080 4730 6125 7328 9145
0560 1405 3238 4741 6260 7533 9394
0627 1457 3331 4980 6297 7545 9474
0704 1861 3368 4990 6436 7567 9659
0913 1955 3491 5102 6471 7774 9719
0997 2168 3537 5507 6537 7883 9818
1008 2278 3635 5535 6571 7901 9880
1051 2299 3640 5616 6641 8004
1120 2326 3743 5706 6683 8541
1164 2534 3941 5813 6742 8616
1190 2766 4153 5840 6823 8688
1298 2780 4338 5949 6886 8790

DAY - VAIRAM SERIES Dr No:84
1st Prize Rs.50000/- 719302
2nd Prize Rs.7000/- 70759
3rd Prize Rs.3500/-
02598 05847 26832 33011 42419
63978 83320 83422 86548 95640
4th Prize Rs.200/-
0442 3396 6738 7442 7888 8230 8550
8796 9011 9510
5th Prize Rs.100/-
0433 2107 2739 2907 5098 5918 7601
8904 8918 9764
6th Prize Rs.50/-
0231 1156 2611 3810 5658 7417 9075
0291 1247 2633 3812 5743 7464 9303
0383 1433 2650 3897 5857 7478 9310
0411 1784 2722 3911 5863 7514 9399
0603 1935 2779 4013 5979 7723 9433
0605 2099 2892 4342 6002 7828 9485
0618 2141 3052 4483 6078 7978 9616
0677 2170 3118 4678 6093 8268 9698
0693 2383 3287 4776 6547 8475 9855
0704 2392 3304 4814 6889 8524 9999
0779 2446 3393 5075 6952 8536
0954 2526 3432 5078 7198 8540
0955 2547 3520 5297 7205 8778
0965 2582 3585 5330 7238 8866
0992 2610 3733 5365 7405 9033

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:07/02/24

DAY - NALLANERAM SERIES Dr No:225
1st Prize Rs.50000/- 441226
2nd Prize Rs.7000/- 32192
3rd Prize Rs.3500/-
05259 09444 22240 23518 35941
51992 62900 72335 79019 94316
4th Prize Rs.200/-
2649 3560 5080 6675 6678 7766 8089
8598 8945 9098
5th Prize Rs.100/-
0944 3359 4013 4899 5072 6532 6778
7500 8357 8777
6th Prize Rs.50/-
0098 1552 2897 4469 6015 7836 9082
0140 1609 2940 4481 6162 7950 9306
0174 1617 3194 4919 6396 8076 9492
0389 1619 3313 4948 6622 8126 9545
0420 1637 3366 5198 6635 8137 9615
0607 1830 3419 5222 6839 8256 9628
0754 2190 3434 5370 6905 8267 9713
0884 2230 3448 5475 6940 8306 9742
0991 2286 3620 5510 6943 8499 9799
1017 2730 3706 5645 6997 8595 9935
1198 2738 3939 5657 7308 8661
1317 2814 3951 5724 7319 8733
1494 2824 3959 5765 7497 8750
1495 2870 4361 5909 7541 8752
1538 2889 4419 6000 7555 8819

DAY - MANI SERIES Dr No:84
1st Prize Rs.50000/- 546321
2nd Prize Rs.7000/- 38380
3rd Prize Rs.3500/-
33795 39291 39899 58031 59800
65767 80887 92781 94016 94322
4th Prize Rs.200/-
0340 0387 1205 1774 3058 4652 6412
6505 8102 8515
5th Prize Rs.100/-
0135 1373 1406 2181 5665 6618 7038
8301 9372 9487
6th Prize Rs.50/-
0057 1744 3550 4927 6439 7855 9345
0112 1833 3571 5093 6537 7928 9506
0154 1907 3625 5124 6688 8189 9516
0566 1982 3662 5187 6695 8451 9549
0643 2021 3705 5259 6806 8476 9640
0685 2040 3782 5381 6815 8531 9702
0869 2097 3825 5535 6869 8545 9721
1051 2140 3842 5680 6982 8620 9760
1370 2145 3869 5816 7028 8750 9820
1565 2419 4387 5821 7137 9009 9898
1575 2906 4608 5985 7304 9053
1604 3099 4670 6078 7327 9086
1663 3209 4857 6320 7463 9101
1681 3319 4869 6351 7711 9136
1704 3409 4924 6393 7718 9141

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:07/02/24

DAY - KUMARAN SERIES Dr No:225
1st Prize Rs.50000/- 633743
2nd Prize Rs.7000/- 22666
3rd Prize Rs.3500/-
00629 10383 16454 22995 34814
55210 62125 78225 88573 91806
4th Prize Rs.200/-
1565 2126 4400 4923 7233 8144 9307
9442 9877 9950
5th Prize Rs.100/-
1100 1702 2131 5837 6385 6400 6516
6818 9156 9176
6th Prize Rs.50/-
0436 1873 3390 4946 6006 6964 8712
0532 1895 3424 4962 6023 7109 8892
0639 1931 3538 4966 6042 7300 8945
0652 2260 3691 5127 6052 7509 8960
0791 2272 3729 5153 6222 7538 9075
0889 2297 3802 5218 6224 7832 9263
1035 2309 3910 5226 6327 8040 9320
1167 2731 4022 5227 6426 8081 9559
1235 2755 4241 5372 6456 8189 9719
1590 2857 4258 5400 6525 8198 9865
1617 3023 4264 5533 6535 8245
1652 3054 4322 5600 6661 8281
1705 3164 4741 5697 6680 8300
1767 3190 4882 5755 6804 8383
1864 3255 4938 5767 6904 8423

DAY - VISHNU SERIES Dr No:225
1st Prize Rs.50000/- 774690
2nd Prize Rs.7000/- 62407
3rd Prize Rs.3500/-
25533 35826 42789 53078 54887
57256 58557 64192 92649 93542
4th Prize Rs.200/-
2125 3308 5731 6196 6626 6831 8641
8755 8834 9365
5th Prize Rs.100/-
1858 3036 3134 3869 5438 7108 7251
8364 9276 9873
6th Prize Rs.50/-
0130 2322 3779 5294 6981 8676 9169
0466 2346 3873 5472 7339 8688 9184
0607 2412 3874 5532 7368 8693 9237
0776 2448 3943 5539 7608 8705 9464
0894 2669 4048 5676 7675 8727 9554
1106 2877 4151 5775 7804 8758 9567
1241 2978 4176 5807 7889 8819 9600
1399 2992 4409 5869 8072 8845 9671
1424 3167 4638 5958 8202 8855 9747
1485 3312 4769 5981 8427 8884 9852
1651 3365 4795 6068 8458 8909
1800 3401 5159 6339 8506 8921
1980 3567 5229 6570 8595 8939
1986 3571 5231 6745 8613 9010
2070 3580 5253 6869 8621 9123

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:07/02/24

SWARNALAXMI SERIES Dr No:225
1st Prize Rs.50000/- 913901
2nd Prize Rs.7000/- 79370
3rd Prize Rs.3500/-
13537 24730 35810 46339 46649
57289 68291 81200 81851 92507
4th Prize Rs.200/-
0195 1054 2239 2478 3006 3909 4398
5457 8886 9877
5th Prize Rs.100/-
3178 3608 4660 5489 6536 7411 8954
9484 9532 9549
6th Prize Rs.50/-
0003 1420 3111 4367 6191 7207 9057
0280 1547 3118 4382 6202 7233 9278
0385 1579 3191 4401 6346 7305 9441
0451 2292 3353 4415 6476 7374 9539
0520 2319 3493 4612 6587 7588 9714
0573 2547 3536 4920 6688 7606 9717
0603 2565 3656 5176 6718 7663 9742
0846 2595 3736 5410 6844 7693 9899
0957 2787 3810 5663 6859 8051 9935
1007 2891 3846 5814 6907 8095 9941
1058 2922 3970 5958 7005 8255
1169 2924 4035 6008 7025 8621
1284 2926 4076 6046 7098 8704
1318 3024 4145 6123 7178 8847
1386 3057 4183 6176 7203 8969

DAY - LION SERIES Dr No:84
1st Prize Rs.50000/- 612984
2nd Prize Rs.7000/- 56682
3rd Prize Rs.3500/-
12891 23865 34190 45658 56497
67502 78991 89122 91109 91371
4th Prize Rs.200/-
0815 2310 2867 5697 6383 6416 7229
7772 9708 9868
5th Prize Rs.100/-
0159 1180 2704 3242 3299 4900 5196
5220 6699 7322
6th Prize Rs.50/-
0320 1338 2889 4838 6557 7835 8953
0416 1391 3188 4915 6574 7883 9049
0453 1416 3340 5134 6738 7967 9155
0476 1480 3435 5187 6781 8254 9259
0496 1552 3655 5223 6913 8310 9318
0504 1569 3857 5374 6998 8391 9445
0533 1595 3899 5534 7209 8439 9486
0743 1744 4178 5557 7328 8470 9547
0762 1906 4263 5714 7338 8498 9807
0763 1976 4374 5771 7420 8543 9840
1010 2068 4398 5779 7455 8560
1036 2162 4401 5804 7626 8566
1061 2173 4706 6072 7665 8634
1111 2287 4741 6271 7680 8730
1238 2544 4826 6303 7777 8911

# బిజెపికి బాబూమోహన్ రాజీనామా

## వరంగల్ ఎంపి సీటు విషయంలో వివాదం



రాజీనామా ప్రకటిస్తున్న బాబూమోహన్

**జోగిపేట, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** పార్టీలో ప్రాధాన్యం ఇవ్వకపోటం, ముందుగా ఇచ్చిన హామీని నిలుపుకోలేకపోవటం, పార్టీ హైకమాండ్ కూడా పట్టించుకోకపోవటం తదితర కారణాల నేపథ్యంలో మాజీ మంత్రి పి.బాబూమోహన్ మరోసారి బిజెపికి రాజీనామా చేస్తున్నట్లు బుధవారంనాడు ప్రకటించారు. వరంగల్ ఎంపి సీటు తనకు ఇస్తామని ఇచ్చిన హామీ మేరకే తాను బిజెపిలో చేరినట్లు బాబూమోహన్ పేర్కొంటున్నారు. కాగా ప్రస్తుతం వరంగల్ పార్లమెంటు సీటును బాబూమోహన్‌కు కాకుండా మరొకరికి ఇచ్చే అవకాశాలున్న నేపథ్యంలో బిజెపికి రాజీనామా చేస్తున్నట్లు బాబూమోహన్ ప్రకటించారు. ఇటీవలే ముగిసిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో కూడా బాబూమోహన్ బిజెపికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఆ సమయంలో ఆయనకు కాకుండా కుమారుడికి అందోలు బిజెపి టికెట్ ఇచ్చేందుకు పార్టీ అంతర్గతంగా నిర్ణయం, మొదట ప్రకటించిన రెండు ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాలో బాబూమోహన్ పేరు లేకపోవటంతో అప్పుడే బాబూమోహన్ రాజీనామా ప్రకటించారు. అయితే తదనంతర పరిణామాల నేపథ్యంలో మళ్లీ బాబూమోహన్‌కే అందోలు బిజెపి టికెట్‌కు కట్టబెట్టారు. అయినప్పటికీ ఆయన అందోలులో ఓటమిపాలయ్యారు. అయితే అసెంబ్లీ ఎన్నికల అనంతరం పార్టీకి చెందిన రాష్ట్ర నాయకులు ఎవరూకూడా బాబూమోహన్‌తో సంప్రదించకపోవటం, పార్టీ కార్యక్రమాలకు సంబంధించి బాబూమోహన్‌కు సరైన సమాచారం ఇవ్వకపోవటంతోపాటు అత్యంత ప్రధానంగా వరంగల్ పార్లమెంటు సీటును ఆయనకు కేటాయించే అవకాశం లేకపోవటంతో బిజెపి ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు బాబూమోహన్ ప్రకటించారు.

**భవిష్యత్ ప్రణాళిక ఏమిటో?:** అందోలు నియోజకవర్గం నుంచి రాజకీయ అరంగేట్రం చేసిన బాబూమోహన్ మూడు పర్యాయాలు శాసన సభ్యుడిగా ఇక్కడి నుంచి గెలుపొందటంతోపాటు ఉమ్మడి రాష్ట్రంలో కార్మికశాఖ మంత్రిగాకూడా పనిచేశారు. అయితే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం అనంతరం 2014లో టిఆర్ఎస్ నుంచి అందోలు ఎమ్మెల్యేగా గెలుపొందిన్పటికీ 2018లో ఆయనకు టిఆర్ఎస్ టికెట్ ఇవ్వకపోవటంతో బిజెపిలో చేరారు. బిజెపిలో చేరినప్పటి నుంచి అందోలు నియోజవకర్గంలోని బిజెపి క్యాడర్ చీలిపోయింది. ముఖ్యంగా బాబూమోహన్ తనకు సన్నిహితంగా ఉన్నవారికే ప్రాధాన్యాన్ని ఇచ్చి, ఏళ్లతరబడిగా అందోలులో పార్టీ అభ్యున్నతికి కృషిచేసినవారితో సత్సంబంధాలు కలిగి ఉండకపోవటంతో బాబూమోహన్‌కు అందోలు బిజెపి సీనియర్ కేడర్‌వ్యతిరేంగా పనిచేస్తూ వచ్చింది. ఈ నేపథ్యంలోనే ఆయనకు అందోలు బిజెపి టికెట్ ఇవ్వొద్దని మాజీ జడ్పీ ఛైర్మెన్ బాలయ్యకు బిజెపి టికెట్ ఇవ్వాలని పార్టీ హైకమాండ్ దృష్టికి పలుమార్లు తీసుకెళ్లారు. ఈ పరిస్థితుల్లోనే బాబూమోహన్‌కు టికెట్ ఇచ్చే విషయంలో రాష్ట్రపార్టీ నాయకత్వం ఆయన కుమారుడివైపు మొగ్గుచూపింది. ఆ పరిస్థితుల్లో బాబూమోహన్ పార్టీకి రాజీనామా ప్రకటించగా ఎట్టకేలకు మళ్లీ ఆయనకే అందోలు బిజెపి టికెట్‌ను కేటాయించారు.

**ఇంకా ఏ నిర్ణయం తీసుకోలేదు: బాబూమోహన్**
వరంగల్ పార్లమెంటు ఇస్తామంటేనే పార్టీలో చేరానని, ఇపుడు అందుకు నిరాకరిస్తున్నారనే పార్టీకి రాజీనామా చేశానని బాబూమోమన్ తెలిపారు. అయితే తనరాజకీయ భవితవ్యంపై ఇపుడే ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ఆయన పేర్కొన్నారు. తనకు రాజకీయాలకన్నా సినీరంగం ప్రధానమని, మున్ముందు తగిన నిర్ణయం తీసుకుంటానని, తన రాజీనామా విషయంలో పార్టీకి చెందిన ఎవరూ కూడా సంప్రదించలేని, వెనక్కు తగ్గేదిలేదని బాబూమోహన్ స్పష్టం చేశారు.



ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, మల్లురవి, విహెచ్ తదితరులు

## బిసిబిల్లు పెట్టేవరకు ఉద్యమం: ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, ఫిబ్రవరి 7,ప్రభాతవార్త:** పార్లమెంట్‌లో బిసిబిల్లుపెట్టేవరకు తమ ఉద్యమాన్ని ఆపేదిలేదని బిసిసంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య అన్నారు. ఈమేరకు బుధవారం ఢీల్లీలోని తెలంగాణభవన్‌వద్ద నిర్వహించిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ నేత మల్లురవి, వి.హనుమంతరావులతో కలిసి మాట్లాడారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ బిసిలకు విద్యా, ఉద్యోగ, ఆర్థిక రంగాల్లో జనాభా దామాషా ప్రకారం వాటా కల్పించాలని గతవారం రోజులుగా బిసిసంఘం నాయకులు ఢిల్లీలో పర్యటించి 70మంది పార్లమెంట్ సభ్యులును..5గురు కేంద్రమంనరతులను కలిశామని తెలిపారు. అలాగే 5,6తేదీల్లో జంతర్‌మంతర్ వద్ద పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. బిసిబిల్లుపై గత30ఏళ్లుగా కొట్లాడుతుంటే కేంద్రప్రభుత్వాలు పట్టించుకోకపోవడం బాధాకర మన్నారు. బిసిలు బిచ్చగాళ్లు కాదని ప్రజాస్వామ్య వ్యవస్థలో జనాభా దామాషా ప్రకారం ఎవరివాటా వారికి ఇవ్వాలని లేకుంటే రాబోయే రోజుల్లో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, భరత్‌కుమార్, లాల్‌కృష్ణ, రాజ్‌కుమార్, పితాని ప్రసాద్, రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వ నిర్ణయాలపై సమగ్ర సమీక్షకు సై

## పథకాలపై విజిలెన్స్‌తో నిఘా

### పలు పథకాలపై అనుమానాలు

### నిధుల దుర్వినియోగంపై సీరియస్‌గా కాంగ్రెస్ సర్కార్

**హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** గత ప్రభుత్వ నిర్ణయాలపై సమీక్ష చేయాలని తలపోస్తున్న కాంగ్రెస్ సర్కార్ త్వరలో పక్కా సమాచారంతో రంగంలోకి దిగనుందని తెలుస్తోంది. రాష్ట్రంలో వివిధ ఇండస్ట్రీలు, కంపెనీలకు, ప్రాజెక్టులకు భూకేటాయింపులు, ప్రోత్సాహకాలే కాకుండా నిధులు పక్కదారి పట్టాయని అనుమానాలున్న పథకాలపై కూడా సమీక్షలు, విజిలెన్స్ విచారణలకు యోచిస్తోంది. తాజాగా జరిగిన మంత్రివర్గ సమావేశంలో పలు అనుమానాలు వ్యక్తమైన మిషన్‌భగీరథ పథకంతోపాటు, విషన్ కాకతీయ, హరిత హారం కార్యక్రమాలపై దృష్టిసారించినట్లు తెలిసింది. గత ప్రభుత్వ క్యాబినెట్ నిర్ణయాలు, కాన్ఫిడెన్షియల్ జీవోలు, రహస్య ఒప్పందాలపై ఆరా తీస్తోందని తెలిసింది. గత ప్రభుత్వం క్యాబినెట్ సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలు, బైటికి వెల్లడించకుండా రహస్యంగా దాచిన అంశాలపై ఫోకస్ పెట్టింది. మంత్రివర్గ ఆమోదం లేకుండా, బడ్జెట్‌లో పేర్కొనకుండా చేసిన వ్యయాలపై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించి ఎప్పుడెప్పుడు అప్రూవల్స్ ఇచ్చారనే కోణంలో వివరాలు సేకరిస్తోంది. కాబినెట్ సమావేశాలో తీసుకున్న నిర్ణయాలు ఎవరికి మేలు చేకూర్చాయి. వాటితో లబ్దిపొందినవారెవరు... మంత్రుల పాత్ర ఏమిటనే అంశాలను వెలికితీసే పనిలో ప్రభుత్వం పడింది. ఈ దిశలో గత ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించిన నేతల నియోజకవర్గాలలో ఆయా పథకాల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించే అవకాశాలున్నాయని అంటున్నారు.

**పథకాలపై ఆరా...విచారణలతో నిగ్గు తేల్చేలా..**
అంతేకాకుండా పథకాల అమలు పేరుతో కోట్లాది రూపాయల ప్రజాధనం వెచ్చించిన తీరు, వాటితో కల్గిన ప్రయోజనాలు, వాస్తవంగా నిర్దేశిత లక్ష్యం నెరవేరిందా...తొలుత కేటాయింపులెన్ని, పెరిగిన అంచనాలెంత అన్న పూర్తి విషయాలను రాబడుతోంది. గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసి హరితహారంలో అన్ని వర్గాలను భాగస్వామ్యం చేసిన సంగతి తెలిసిందే. అట్టహాసంగా చేపట్టిన కార్యక్రమంలో నాటిన మొక్కలు, చేసిన వ్యయం, నిధుల దుర్వినియోగం వంటివాటిపై ప్రభుత్వం వివరాలను సేకరిస్తోంది. మొత్తం సమాచార సేకరణకు ఒక ప్రత్యేక కమిటీ వేయాలని భావిస్తున్నట్లుగా తెలిసింది. 2015 16లో ఆరంభమై తొమ్మిది విడతలుగా కొనసాగిన హరితహారంపై మంత్రిమండలిలో చర్చించినట్లు తెలిసింది. ఈ పథకం కింద ఇప్పటివరకు 292కోట్ల మొక్కలు రాష్ట్రవ్యాప్తంగా నాటినట్లు, ఇందుకు రూ. 11,747కోట్లు ఖర్చు చేసినట్లు అధికారుల లెక్కలు చెబుతున్నాయి. నాటిన మొక్కలకు రెట్టింపు నమోదు చేశారని, ఎండిన మొక్కల పేరుతో దుర్వినియోగం జరిగినట్లుగా ప్రభుత్వం అనుమానిస్తోంది.

**హరిత నిధిపై సమీక్ష...**
ఈ క్రమంలోనే అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ బుధవారం హరిత నిధి, విరాళాలు, వ్యయాలపై సమీక్షించారు. హరితనిధి నిధులను పారదర్శకంగా, జవాబుదారీతనంతో ఖర్చు చేయాలని సూచించారు. 2021లో మొదలైన హరితనిధి ద్వారా ఇప్పటివరకు రూ. 69.21కోట్లు జమయినట్లు అధికారులు తెలిపారు. ఇందులో రూ. 43కోట్ల పనులు మంజూరీ అయ్యాయని, రూ. 29.39కోట్లు విడుదల కాగా, రూ. 18.72కోట్ల మేర పనులు పూర్తయినట్లు అధికారులు వెల్లడించారు. నర్సరీల నాణ్యతపై మంత్రి కీలక ఆదేవాలు జారీ చేశారు. కేటాయింపులు, ఖర్చులపై వివరాలను ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచాలని సూచించారు. పూర్తయిన పనులకు ఆడిట్ నిర్వహించాలన్నారు.

## 16న ఆటో డ్రైవర్లు, అద్దె వాహన యజమానుల సమ్మె

**హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** హిట్ అండ్ రన్ నిబంధనలను కఠినతరం చేయాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి నిరసనగా ఈనెల 16న సమ్మె చేయాలని ఆటో డ్రైవర్లు, అద్దె వాహనాల యజమానులు నిర్ణయించారు. ఇప్పటి వరకు ఉన్న నిబంధనలను సడలించి ఈ తరహా కేసుల్లో నిందితులకు పదేళ్ల జైలు శిక్షతో పాటు భారీ జరిమానా విధించాలని నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూన్నట్లు ఆయా సంఘాలు పేర్కొన్నాయి. ఆటో డ్రైవర్లు, అద్దె వాహనాల యజమానులు నిందితులుగా తేలితే పదేళ్ల జైలు శిక్షతో పాటు రూ.7 లక్షలు జరిమానాగా చెల్లించాల్సి ఉంటుందని ఇటీవల కేంద్ర రవాణా శాఖ తాజాగా నిబంధనలు రూపొందించింది. దీనికి నిరసనగా ఆయా సంఘాలు దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయి. కాగా తెలంగాణలో ఆటోల్లో ప్రయాణించే వారికి నిర్దిష్ట ఫేర్ నిర్ణయించాలనీ, అలాగే, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రం లో ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించిన కారణంగా తమకు జీవనోపాధి కరువైందనీ, ఆటో డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పథకం కారణంగా జీవనోపాధి కరువై ఇప్పటి వరకు రాష్ట్రంలో 13 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆటో డ్రైవర్ల యూనియన్ నేతలు ఆరోపిస్తున్నారు. ఈనెల 16న నిర్వహించనున్న సమ్మెలో భాగంగా మహాలక్ష్మి పథకంతో జీవనోపాధి కోల్పోతున్న ఆటో డ్రైవర్ల కుటుంబాలను ఆదుకోవాలన్న డిమాండ్‌ను కూడా ప్రభుత్వం ముందు ఉంచనున్నట్లు ఆ సంఘాలు పేర్కొన్నాయి.

# ఇక అంగన్వాడీలకు ఇంటర్ అర్హత

### తాజాగా మార్గదర్శకాల్లో మార్పులు

### రాష్ట్రంలో 9 వేల అంగన్వాడీ ఉద్యోగాల భర్తీ

### 50 శాతం పోస్టుల్లో హెల్పర్లకు పదోన్నతులు

### త్వరలో నోటిఫికేషన్‌కు మహిళా, శిశు సంక్షేమ శాఖ కసరత్తు

**హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** తెలంగాణలోని అంగన్వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న టీచర్లు, ఆయాల నియామకానికి సంబంధించి ఇక నుండి ఇంటర్మీడియట్ అర్హత ఉండాలని రాష్ట్ర సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు వీటికి సంబంధించి అంగన్వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగుల పోస్టులను భర్తీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగం దీనికి సంబంధించి మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ కసరత్తు చేస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా 35,700 అంగన్వాడీ కేంద్రాలు ఉండగా, వీటిలో సూపర్‌వైజర్లుగా ప్రమోషన్లు, ఉద్యోగాలను వదలి వెళ్లిపోవడంతో వాటిలో పలు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటన్నింటినీ క్రోడీకరించిన అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ కేంద్రాల్లో దాదాపు 9వేల పోస్టులు టీచర్లు, హెల్పర్ల పోస్టులు ఖాళీగా ఉన్నట్లు గుర్తించింది. వీటి నియామకాల ప్రక్రియ కోసం కార్యచరణను సిద్ధం చేస్తోంది.

ఈ పోస్టుల్లో హెల్పర్ల నుండి 50 శాతం పోస్టులను టీచర్లుగా పదోన్నతి కల్పించనున్నారు. మిగిలిన పోస్టులను రాష్ట్ర ప్రభుత్వం అనుమతించిన వెంనే జిల్లాల వారీగా కలెక్టర్ల నేతృత్వంలో ఖాళీల భర్తీకి సంబంధించిన నోటిఫికేషన్‌ను విడుదల చేయనున్నారు. ఇందుకుగాను మార్గదర్శకాల్లో మార్పులు చేయాలని నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకూ అంగన్వాడీ టీచర్ల పోస్టులకు కనీసం 10వ తరగతి ఉత్తీర్ణత అర్హతగా నియామకాలు జరిగేవి. అయితే ఇందులో మార్పులు చేస్తూ మార్గదర్శకాల్లో మార్పులు చేసింది. ఈ తాజా మార్గదరశకాల ప్రకారం ఉపాధ్యాయులతో పాటు, హెల్పర్లుగా నియమితులైన వారు కనీసం ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై ఉండాలి. అలాగే వయోపరిమితి 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాలు వరకూ ఉన్న వారు అర్హులు అవుతారు. 65 సంవత్సరాలు దాటిని తర్వాత వారికి పదవీ విరమణ అమలవుతుంది.

విద్యార్హతకు సంబంధించి ఇంటర్మీడియట్‌లో మెరిట్‌తో మార్కులును చూస్తారు. అంతేకాకుండా స్థానికత, ఇంటర్వ్యూ తదిర వాటిలో వచ్చిన మార్కుల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేయనున్నారు. ఈ పోస్టుల భర్తీకి సంబంధించి త్వరలోనే నోటిఫికేషన్లు విడుదల చేసేందుకు మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

## పార్లమెంట్ ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ ఖాళీ..

### అందుకే కెఆర్ఎంబి పేర కేసిఆర్ డ్రామాలు: మంత్రి జూపల్లి

**హైదరాబాద్, ఫిబ్రవరి 7 , ప్రభాతవార్త :** పార్లమెంట్ ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ పార్టీ ఖాళీ కావడం ఖాయమనీ..., పార్టీలో పట్టును నిలబెట్టుకునేందుకే కేసిఆర్ కెఆర్ఎంబి పేర డ్రామాలు చేస్తున్నారని రాష్ట్ర ఆబ్కారి, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆరోపించారు. బుధవారం గాంధీభవన్‌లో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ప్రత్యేక ఆహ్వానితులు వంశీచంద్ రెడ్డితో కలిసి విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. నదీ జలాల పరంగా తెలంగాణకు ద్రోహం చేసిన వారిలో ముందు వరుసలో ఉండేది కేసీఆరేనని మండిపడ్డారు. కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలో తెలంగాణ 68.5శాతం ఉందని, కానీ, తెలంగాణకు కేవలం 299 టిఎంసీలు కేటాయింపులు జరిగేలా ఒప్పందం కుదుర్చుకుని తెలంగాణ ప్రజలకు కల్వకుంట్ల చంద్రశేఖరరావు ద్రోహం చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎపితో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు కూడా గడచిన పదేళ్లుగా కృష్ణా జలాలలను వినియోగించుకోలేదని జూపల్లి చెప్పారు. ఎపి సిఎం వైఎస్ జగన్‌తో కుదుర్చుకున్న రహస్య ఒప్పందం మేరకు పోతిరెడ్డి పాడు ద్వారా 100 టిఎంసిల నీటిని తరలించేందుకు సహకరించారని ఆరోపించారు. రాష్ట్ర రైతులకు అన్యాయం జరిగే విధంగా ఎపి సర్కార్ వ్యవహరిస్తున్నప్పటికీ 10 సంవత్సరాలు మౌనంగా ఉండి ఇప్పుడు మాట్లాడటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలకు కేసిఆర్ చేసిన ద్రోహం నుంచి ప్రజలకు విముక్తి కలిగించేందుకు సిఎం ఎ రేవంత్‌రెడ్డి సారథ్యంలో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

**తెలంగాణకు కేసీఆర్ చేసిన ద్రోహాన్ని ప్రజలు క్షమించరు : వంశీచంద్ రెడ్డి**
తెలంగాణకు కేసీఆర్ చేసిన ద్రోహాన్ని ఆంధ్రా పాలకులు కూడా చేయలేదని, ఆయనను తెలంగాణ ప్రజలు ఎప్పటికీ క్షమించరని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ప్రత్యేక ఆహ్వానితులు వంశీచంద్ రెడ్డి ఆరోపించారు. ఆయన నిజ స్వరూపాన్ని చూసే ప్రజలు ఎన్నికల్లో ఓడించారని చెప్పారు. అబద్ధాలు చెప్పడంలో కేసీఆర్ సిద్ధహస్తుడని విమర్శించారు.

## అసెంబ్లీ ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ సమావేశాలకు భారీ భద్రత

### శాసనసభ పరిసర ప్రాంతాలలో ముందస్తుగా నిషేధాజ్ఞలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** రాష్ట్ర శాసనసభ ఓట్ అకౌంట్ బడ్జెట్ సమావేశాలు గురువారం నంచి మొదలవనుండడంతో పోలీసులు భారీ భద్రత చేబట్టారు. గత డిసెంబర్ నెలలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన తరువాత కాంగ్రెస్ సర్కారు తొలిసారిగా నిర్వహిస్తున్న అసెంబ్లీ సమావేశాలు ఏకంగా ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ సమావేశాలుగా వుండడంతో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా వుండేందుకు శాసనసభ పరిసరాలలో ముందస్తుగా పది రోజుల నిషేధాజ్ఞ లు విధించారు. పది రోజుల పాటు జరగనున్న ఈ సమావేశాల సందర్భంగా అసెంబ్లీ లోపల, వెలుపలా ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా చూసేందుకు సాయుధ బలగాలను కూడా రంగంలో దించారు. అసెంబ్లీ సమావేశాంటేనే పోలీసులు హడలెత్తిపోయే రోజులివి. అందునా బడ్జెట్ సమావేశాలు లేదా ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ సమావేశాలంటే ప్రతిపక్ష పార్టీలతో పా టు ప్రజా సంఘాలు పోరాటాలు చేసే సమయమిది. ఈ సమావేశాల్లో ఏదైనా విభాగాలకు కేటాయింపుల్లో అన్యాయం జరిగిందని అనిపించినా దానికి సంబంధించిన వారు ఆందోళనకు దిగడం విదితమే. ఈ క్రమంలోనే అసెంబ్లీ సమీప ప్రాంతంలో ధర్నాలు చేయడం వీలైతే శాసనసభను ముట్టడించేందుకు ప్రయత్నించడం వంటివి చేయడానికి ప్రతిపక్ష పార్టీలతో పాటు ప్రజా సంఘాలు ప్రయత్నాలు చేస్తుంటాయి. ఈ నేపథ్యంలో కొన్నిసార్లు అసెంబ్లీ వద్ద ఆందోళనలు జరగడం, ఇంకొన్నిసార్లు శాసన సభలోని దూసుకుపోవడం, అసెంబ్లీ భవనం పైకి ఎక్కి నిరసనలు తెలపడం వంటి ఘటనలు గతంలో చాలాసార్లు జరిగాయి. ఈ నేపథ్యంలోనే అసెంబ్లీ వద్ద రక్షణ కో సం మరో అంచె భద్రతను ఏర్పాటు చేయడంతో పాటు భద్రతా బలగాల కోసం ప్రత్యేకంగా ఓ మార్గాన్ని కూడా ఏర్పాటు చేశారు. ఈ మార్గం ఏర్పాటైన తరువాత అసె ంబ్లీ సమావేశాల సమయంలో భద్రతా బలగాలు ఇక్కడ నిరంతరం మొహరించసాగాయి. అయినప్పటికీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సమయంలో ఇందిరా పార్కు, సుందరయ్య పార్కుల వద్ద ఆందోళనకు దిగిన ప్రజా సంఘాలు, నిరుద్యోగ సంఘాలు, ప్రతిపక్ష పార్టీలు చాలాసార్లు పోలీసుల వలయాన్ని చేధించుకుని శాసనసభ వరకు దూసుకువచ్చిన ఘటనలు అనేకం వున్నాయి. ఈ నేపథ్యంలోనే భద్రతా కారణాలతో ఇందిరా పార్కు వద్ద వున్న ధర్నా చౌక్‌తో పాటు నాంపల్లి, బాబు జగజీవన్ రాం చౌరస్తా, బషీర్‌బాగ్ చౌరస్తా వాటి సమీపంలోని ప్రాంతాలలో నిషేధాజ్ఞలు విధిస్తూ పోలీసు అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఇక అసెంబ్లీ లోపలకు కేవలం శాసన సభ్యులు, అనుమతులు వున్న అధికారులు, మీడియా సిబ్బంది, విధి నిర్వహణలో వున్న పోలీసులు మినహాయించి ఇతరులు రాకుండా చూడాలని ఉన్నతాధికారులు ఇ ప్పటికే ఆదేశాలు జారీ చేశారు. అసెంబ్లీ భవనాన్ని పోలీసులు ఇప్పటికే తమ అదుపులోకి తీసుకున్నారు. గురువారం నుంచి మొదలుకానున్న సమావేశాల కోసం లోపల, వెలుపల సాయుధ బలగాలను మొహరించారు. సమావేశాలు జరిగే సమయంలో ఆందోళనకారులు అసెంబ్లీ వైపు రాకుండా వుండేందుకు రవీంద్ర భారతి చౌరస్తా, ఇక్బా ల్ మినార్ చౌరస్తా, పబ్లిక్ గార్డెన్ చౌరస్తా, ఏ ఆర్ పెట్రోల్ బంకు చౌరస్తాతో పాటు సచివాలయం, తెలుగుతల్లి ఫ్లై ఓవర్ బ్రిడ్జి, బషీర్‌బాగ్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి తదితర ప్రా ంతాలలో పోలీసులను మొహరించారు. ఎక్కడైనా తేడావచ్చి ఆందోళనకారులు దూసుకువస్తే వారిపై కఠినంగా వ్యవహరించాలని ఆదేశాలు జారీ అయ్యాయి.


దక్షిణ మధ్య రైల్వే

Follow us on @SCRailwayIndia

www.scr.indianrailways.gov.in

బహిరంగ ఇ-టెండర్ ప్రకటన నం.NED /E.29/ TrD/టెండర్/19/2023-24 తేది: 06.02.2024

PUB/0114

[illegible]

A0136

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, TR, నాందేడ్.

తదుపరి టెండరు నిబంధనలు / వివరాల కొరకు మరియు టెండరు డాక్యుమెంట్ల కొరకు వెబ్‌సైట్ www.ireps.gov.in లేదా http://www.scr.indianrailways.gov.in వద్ద దర్శించండి.



IN THE COURT OF THE HON'BLE VII JUNIOR CIVIL JUDGE : CITY CIVIL COURT, AT HYDERABAD

O.S. NO. 5006 OF 2023

Between:-

M/s. ICICI BANK LIMITED
Having its Regional Processing Center, 6-2-1012, TGV Mansions, Opp. Institution of Engineers, Khairtabad Rd, Taj Enclave. Khairtabad. Hyderabad, Telangana- 500 004. ...Plaintiff

And

SATULURI SANDHYA, S/o. VENKATA MURALI KRISHNA, Age : 42 yrs, Occ : Not Known, R/o. 5-2-127/102 MEERPET, BEHIND NTR STATUE TIRUMAL NAGAR, MOULALI, HYDERABAD- 500 040. ...Defendant

To,
SATULURI SANDHYA, S/o. VENKATA MURALI KRISHNA, Age : 42 yrs, Occ : Not Known, R/o. 5-2-127/102 MEERPET, BEHIND NTR STATUE TIRUMAL NAGAR, MOULALI, HYDERABAD- 500 040.

Take Notice that the above suit is filed against you for recovery of money. Take notice that the matter is posted on 28.02.2024 for your appearance. You are hereby informed to appear in the Court at 10:30 AM on that day either in person or through your counsel. Failing which the matter would be decided in your absence and will be heard ex-parte.

(By order of the Court)
C.V. Srinath
Advocate
Office No. 403 & 404, LEGEND COMMERCIAL COMPLEX, BARKATPURA, HYDE-27.


# మాజీ ఎంఎల్ఏ తనయుడి హిట్ రన్ కేసు

## ఒకడిని తప్పించబోయి 15 మంది నిందితులుగా చేరిన వైనం

### దేశంలో రెండవ ఉత్తమ పోలీసు స్టేషన్ సిబ్బంది అందరిపైనా వేటు

**హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** ప్రివెన్షన్ ఆఫ్ డామేజ్ పబ్లిక్ ప్రాపర్టీ యాక్ట్ (ఎవరైనా నిర్లక్ష్యంగా లేదా ఉద్దేశ పూర్వకంగా ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేస్తే సదరు వ్యక్తిపై పోలీసులు ప్రయోగించే చట్టం). వాస్తవానికి ఇది ఓ చిన్నపాటిది. సాధారణంగా అనేకచోట్ల అనేకసార్లు తెలిసో? తెలియకో? లేదా మరేదైనా కారణాల వల్లో డ్రైవర్లు బారి కేడ్లను, లేదా ట్రాఫిక్ బూత్‌లను ఢీకొనడం, ఇతర ప్రభుత్వ ఆస్తులను ఢీకొట్టి ఆగకుండా వెళ్లిపోతుంటారు. ఈ సందర్భంగా అవి ధ్వంసం అయిన ఉదంతా లు అనేకం వున్నాయి. ఇటువంటి సందర్భాలలో దీనికి కారకులైన వారిపై పోలీసులు కేసులు నమోదు చేస్తే తప్పుచేసిన వారు క్షమాపణలు చెప్పి తమ వల్ల జరిగిన నష్టాన్ని సరిచేయడం చేస్తుంటారు. ఇలా చేయడం వల్ల పోలీసు కేసుల నుంచి విముక్తి పొందే వీలుంటుంది. కానీ పంజాగుట్ట పరిధిలో ప్రజా భవన్ వద్ద గత డిసెంబర్ నెల 23వ తేదీన బోధన్ మాజీ ఎంఎల్ఏ షకీల్ తనయుడు రాహిల్ అలియాస్ సాహిల్ కారును నిర్లక్ష్యంగా వేగంగా నడిపి బారికేడ్లను ఢీకొన్న ఘటనలో ఏకంగా 15 మంది నిందితులుగా చేరగా ఇందులో అతని తండ్రి మాజీ ఎంఎల్ఏ సహా ఇద్దరు ఇన్‌స్పెక్టర్లు కూడా వుండడం దేశ వ్యాప్తంగా హాట్ టాఫిక్‌గా మారింది. ఈ కేసులో వాస్తవానికి రాహిల్ నిందితుడు కాగా అతన్ని తప్పించేందుకు యత్నించిన కారణంగా 15 మంది నిందితులుగా మారారు. ఈ కేసులో నాటి పంజాగుట్ట ఇన్‌స్పెక్టర్ దుర్గారావు, బోధన్ సిఐ ప్రేం కుమార్‌లు అరెస్టు కాగా వీరితో పాటు ఐదుగురు అరెస్టయ్యారు. ఇదే సమయంలో ఈ కేసులో పోలీసుల అరెస్టు నుంచి తప్పించుకునేందుకు షకీల్, రాహిల్ దుబాయ్ పారిపోగా వీరితో పాటు మరో ఎనిమిది మంది దుబాయ్‌లో మకాం వేశారు. దుర్గారావు పరారయ్యేందుకు సహకరించిన హనుమాన్ అలియాస్ నాని, వెంకటేశ్వరరావులపై తాజాగా కేసు నమోదు కాగా వారు కూడా పరారీలో వున్నారు. ఈ కేసులో ఏ1గా రాహిల్ ఎ2గా డ్రైవర్ ఆసిఫ్, ఎ3గా మాజీ ఎంఎల్ ఎ షకీల్ వున్నారు. ఎ4గా రాహిల్ దుబాయ్ పారిపోయేందుకు సహకరించిన అతని బంధువు సాహద్ అలియాస్ జుబ్బా భాయ్, ఎ5గా మరో బంధువు సయ్యద్ జకి యా రెహమాన్ వున్నాడు. వీరంతా దుబాయ్‌లోనే వున్నారని పోలీసుల విచారణలో తేలింది. వీరిపై లుకవుట్ నోటీసులు జారీ చేశారు. ఈ కేసులో ప్రమాదం జరిగిన రోజు రాత్రి సాహిల్ స్థానంలో ఆసిఫ్ అనే డ్రైవర్‌ను వుంచినందుకు అస్లాం, ఖలీల్, అర్బాలను అరెస్టు చేయడం తెలిసిందే. కాగా ఈ కేసులో ఎ11గా పంజాగుట్ట నాటి ఇన్‌స్పెక్టర్ దుర్గారావు వున్నారు. ప్రమాదం జరిగిన రోజున రాహిల్‌కు అనుకూలంగా వ్యవహరించాలని బోధన్ నాటి ఇన్‌స్పెక్టర్ ప్రేం కుమార్ దుర్గారావుతో మంతనాలు జరిపిన విషయాన్ని పోలీసులు రట్టుచేశారు. ఇందులో అబ్దుల్ వాసే మధ్యవర్తిగా వ్యవహరించగా అతన్ని కూడా అరెస్టు చేశారు. మొత్తం మీద ఒక కేసులో అసలు నిం దితుడిని తప్పించినందుకు 15 మంది నిందితులుగా చేరగా అందులో ఇద్దరు ఇన్‌స్పెక్టర్లు వుండడం గమనార్హం. ఇదంతా ఒక ఎత్తయితే ఈ ఘటన నేపథ్యంలో దేశంలో రెండవ అత్యుత్తమ పోలీసు స్టేషన్‌గా కేంద్ర హోం శాఖ నుంచి జాతీయ అవార్డు అందుకున్న పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లోని 85 మంది సిబ్బందిని కొత్వాల్ శ్రీనివాస్ రెడ్డి మూకుమ్మడిగా బదిలీ చేశారు. బదిలీ అయిన వారిలో ఎస్ఐల నుంచి హోంగార్డు వరకు వున్నారు.

బదిలీ అయిన వారికి ఎక్కడా పోస్టింగ్ ఇవ్వకుండా సాయుధ బ లగం హెడ్ క్వార్టర్స్‌కు అటాచ్ చేశారు. ఒక ముఖ్యమైన పోలీసు స్టేషన్‌లోని అందరు సిబ్బందిని ఇలా అటాచ్ చేయడం కూడా సిటీ పోలీసు విభాగంలో ఇదే తొలిసారి గా చెబుతున్నారు. అటాచ్ చేయడం అంటే ఒకరకంగా శిక్ష వేయడమే అని విశ్రాంత పోలీసు అధికారులంటున్నారు.

# రిజర్వేషన్ల వర్గీకరణ ద్వారానే సామాజిక న్యాయం సుసాధ్యం

## సుప్రీంకోర్టుకు కేంద్రం నివేదన

**హైదరాబాద్, ఫిబ్రవరి 7 , ప్రభాతవార్త :** రిజర్వేషన్లను వర్గీకరించడం ద్వారానే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని సుప్రీంకోర్టుకు కేంద్ర ప్రభుత్వం నివేదించింది. రిజరేషన్ల లక్ష్యం నెరవేరాలంటే ఎస్సి,ఎస్టీ,ఓబీసీ వర్గాలకు సమాన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా విన్నవించారు. ఎస్సి,ఎస్టి రిజర్వేషన్లు వర్గీకరణపై సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్లను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం సుప్రీంకోర్టులో బుధవారం విచారించింది. విద్య, ఉద్యోగాలు, పదోన్నతులకు రాజ్యాంగం రిజరేషన్లు కల్పిస్తోందని, సమాజంలో అణచివేయబడ్డ వర్గాలలో పై స్థాయిలో ఉన్నవారికి అందుతున్నాయని, ఈ వర్గాలలో మరింత వెనుకబడిన వర్గాలకు కూడా సమానంగా అందాలంటే సమాన అవకాశాలు కల్పించాల్సి ఉంటుందని తుషార్ మెహతా వాదించారు. రిజర్వేషన్లు వర్గీకరించకపోతే అసమానతలు తలెత్తుతాయని, ఇప్పటికే దేశంలోని దాదాపు అన్ని రాష్ట్రాలలో అసమానతలు నెలకొన్నాయని తెలిపారు. సమానఫలాలు అందరికీ అందించేందుకు రిజర్వేషన్లు వర్గీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు విధానపరమైన నిర్ణయాలు తీసుకోలేని పరిస్థితి ఉందని ధర్మాసనం దృష్టికి తెచ్చారు. రిజర్వేషన్లలో హేతుబద్ధత తీసుకువచ్చేందుకు రిజర్వేషన్ల వర్గీకరణకు రాష్ట్రాలకు అధికారాలు ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్సి రిజర్వేషన్లు వర్గీకరించాలని సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు, అప్పీల్ పిటిషన్లు దాఖలయ్యాయి. ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడు మందకృష్ణమాదిగ కూడా ఈ కేసులో ఇంప్లీడ్ అయ్యారు.


తెలంగాణ ప్రభుత్వం
ఘట్‌కేసర్ మునిసిపల్ కౌన్సిల్ కార్యాలయం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా

ప్రతిపాదన కొరకు అభ్యర్థన

నం. MCG/RFP/138/2023-24 తేది:07.02.2024

తెలంగాణ, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో ఘట్‌కేసర్ మునిసిపాలిటీ కొరకు "GIS ఆధారిత బహుళార్థ సాధక బేస్ మ్యాప్‌లు మరియు QR కోడ్-ఆధారిత అస్సెట్ రిజిస్టర్ అభివృద్ధి కొరకు కన్సల్టెన్సీ సర్వీసెస్"కు పేరొందిన సంస్థలు/ఏజన్సీల నుండి ప్రతిపాదన కొరకు అభ్యర్థన (RFP) ను ఇందుమూలముగా కమిషనర్ కోరుతున్నారు. మునిసిపల్ కమిషనర్ మరియు పాలనాశాఖ Roc.No.E-613967/2023/H1, తేది: 13.09.2023చే జారీ చేయబడిన సర్క్యులర్ ప్రకారం ప్రతిపాదనకు అభ్యర్థన కోరుతున్నారు. 14.02.2024న లేదా ముందు, దరఖాస్తుదారులు వారి దరఖాస్తులను "కమిషనర్ ఘట్‌కేసర్ మునిసిపాలిటీ" పేరిట రూ.5,000/- కి తీసిన తిరిగి చెల్లింపులేని DD సక్రమంగా జతపరిచి ఈ కార్యాలయమునకు దాఖలు చేయవలెను. తదుపరి వివరాలకు, మునిసిపల్ కమిషనర్‌ను కార్యాలయవేళలలో ఎప్పుడైనా సంప్రదించవచ్చును.

DIPR.No.10193-PP/CL/Advt/1/2023-24 తేది: 07.02.2024 సం/-. కమిషనర్, ఘట్‌కేసర్ మునిసిపాలిటీ.

వార్త

వివేకి సలహాల కోసం చూస్తే,
మూర్ఖుడు పొగడ్తల కోసం పడి చస్తాడు.

-గాంధీ

# సూత్రధారులే మూలం!

ఎన్ని చట్టాలు చేసినా, ఎంత మంది అధికారులను నియమించినా, మరెన్నిసార్లు హెచ్చరించినా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఎర్రచందనం తరలిపోతూనే ఉన్నది. పట్టుబడిన స్మగ్లర్లపై కేసులు నమోదు చేస్తున్నారు. జైళ్లకు పంపుతున్నారు. కొన్ని సందర్భాల్లో కాల్పులకు వెనుకాడడం లేదు. అయినా ఇవేమీ స్మగ్లింగ్‌ను ఆపలేకపోతున్నాయి. అరుదైన ఎర్రచందనం వృక్షసంపదను కాపాడేందుకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను కూడా ఏర్పాటు చేశారు. అవసరమైన హంగులు కల్పించారు. ప్రాణాలకు తెగించి ఆ సిబ్బంది రాత్రింబవళ్లు శక్తిమేరకు కృషి చేస్తున్నారు. ఏకంగా పదుల సంఖ్యలో స్మగ్లర్లు టాస్క్‌ఫోర్స్ సిబ్బందిచేతిలో మరణించినా ఏమాత్రం వెరవడంలేదు. కొన్ని సందర్భాల్లో సిబ్బందిపై దాడులకు, చంపడానికి కూడా స్మగ్లర్లు వెనుకాడడంలేదు. ఇందుకు వారు తుపాకులు వంటి మారణాయుధాలు కూడా వాడుతున్న విషయం వారి వద్ద నుండి గతంలో స్వాధీనం చేసుకున్న తుపాకులే సజీవ సాక్ష్యం. తాజాగా మంగళవారం వేకువజామున ఎర్రచందనం తరలిస్తున్న ఒక కారును కానిస్టేబుల్ ఆపే ప్రయత్నం చేయడంతో తొక్కించుకుంటూ స్మగ్లర్లు వెళ్లిపోయారు. తీవ్రంగా గాయపడ్డ కానిస్టేబుల్‌ను ఆస్పత్రికి తరలించే ప్రయత్నం చేస్తుండగానే మరణించాడు. అయితే తమ సహచర ఉద్యోగిని ఢీకొట్టి పారిపోతున్న వాహనాన్ని మిగిలిన సిబ్బంది వెంబడించి కొంతదూరం వెళ్లినతర్వాత పట్టుకోగలిగారు. అందులో ఇద్దరు స్మగ్లర్లను అదుపులోకి తీసుకున్నారు. వారు తమిళనాడుకు చెందినవారిగా గుర్తించారు. గత మూడు, నాలుగు దశాబ్దాలుగా అత్యంత విలువైన వృక్ష సంపద తరలిపోతూనే ఉన్నది. ప్రతిసారి కూలికోసం వచ్చి ఎర్రచందనం చెట్లను కూలగొడుతున్న కూలీలే పట్టుబడుతున్నారు తప్ప వారి వెనుక ఉన్న పెద్దల హస్తం వెలుగు చూడడం లేదు. ఆ ప్రాంతంలో ఎవరిని అడిగినా ఎర్రచందనం స్మగ్లింగ్ వెనుక పాత్ర ఎవరెవరికి ఉందో కథలు కథలుగా చెప్తారు. అయినా పాలకపెద్దలు ఆవైపు దృష్టి సారించకుండా మూలాల్లోకి వెళ్లకుండా ఈఅక్రమ స్మగ్లింగ్‌ను నిరోధించేందుకు ప్రయత్నాలు చేయడం ప్రయోజనం లేకుండా పోతున్నది. ఆంధ్రప్రదేశ్‌లో కడప, చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో మాత్రమే ఈ ఎర్రచందనం వృక్షాలు విస్తరించి ఉన్నాయి. వీటిని 1973లో అరుదైన వృక్షజాతుల జాబితా సైట్స్ (కన్వెన్షన్ ఆఫ్ ఇంటర్నేషనల్ ట్రేడింగ్ ఎన్ డేంజర్డ్ స్పైయిస్)లోకి చేర్చారు. దీనివల్ల ఎర్రచందనం దుంగలు ఎగుమతిపై నిషేధం అమలులోకి వచ్చింది. కొన్ని ప్రాంతాలకే పరిమితమైన ఈ వృక్షాలను సంరక్షించేందుకు వెసులుబాటు కల్పించారు. వాస్తవంగా చూస్తే ఈ ఎర్రచందనానికి మనదేశంలో పెద్దగిరాకీ లేదు. మార్కెట్ కూడా లేదని చెప్పొచ్చు. జపాన్, చైనా దేశాల్లో ఊహించని రీతిలో డిమాండ్ ఉంది. అది అంతకంతకు పెరుగుతుండడంతో కోట్లాదిరూపాయల ఆదాయం వస్తుండడం ఎర్రచందనం దుంగలను స్మగ్లర్లు అక్రమంగా విదేశాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. సముద్రమార్గాల ద్వారా దేశసరిహద్దులు దాటించేందుకు ఎప్పటికప్పుడు కొత్తవ్యూహాలు అనుసరిస్తున్నారు. కొన్నిప్రాంతాల్లో అయితే వ్యవసాయోత్పత్తుల పేరుతో బోగస్ అనుమతులు కూడా పొందుతున్నారు. చెన్నై, ముంబయి, కొచ్చి తదితర రేవుల నుండి సరుకు రవాణా ఓడలద్వారా తరలిపోతున్నది. రోడ్డుమార్గాలను కూడా వదిలిపెట్టడం లేదు. ఢిల్లీ, ఛండీగఢ్‌లోని గోదాముల్లో దాచిన సరుకును ఒక వ్యూహం ప్రకారం నేపాల్‌కు తరలిస్తున్నారు. అక్కడినుంచి చైనాకు రవాణా అవుతున్నది. ఇదేకాదు మణిపూర్, మిజోరం రాష్ట్రాల నుంచికూడా రవాణా యధేచ్ఛగా జరుగుతున్నట్లు సమాచారం. ఆ చెట్లు కేవలం వెలుగొండలు, శేషాచలం అడవుల్లో మాత్రమే పెరగడానికి కారణాలుఏమిటి? ఇప్పటికీ మన శాస్త్రవేత్తలు కనుక్కోలేకపోతున్నారు. పదిహేడువందల సంవత్సరంలో బ్రిటిష్ శాస్త్రవేత్తలు ఎర్రచందనం చెట్లకు దేశంలోని వివిధ ప్రాంతాలకు, తమ దేశానికి కూడా తీసుకువెళ్లి పరీక్షలు జరిపారు. అక్కడ కూడా ఆశించిన ఫలితాలు రాలేదు. చెట్లు అనుకున్నరీతిలో పెరగడం లేదు. పెరిగినా కావలసిన నాణ్యత లభించడం లేదు. ఈ చెట్లకు ఇంత విలువ ఎందుకు వస్తున్నది? ఎందుకు ఉపయోగిస్తున్నారు? అన్నవిషయంలో కూడా ఇప్పటికీ స్పష్టత లేదు. సంగీత పరికరాలకు, ఆటంబాంబుల కోసం జపాన్ వీటిని కొంటున్నదని ప్రచారం జరిగినా ఆ తర్వాత అది తప్పని తేలిపోయింది. అణుఇంధనం తయారీలోనూ, శృంగారసామర్థ్యం పెంచే మందుల్లోనూ, వీటిని వాడుతున్నారనే ఊహాగానాలు వెలువడుతున్నాయి. మరొకపక్క అటు జపాన్ కానీ, ఇటు చైనా కానీ వాటిని తాము ఎందుకు కొంటున్నారు? ఎందుకు ఉపయోగిస్తున్నామనే విషయం ఏమాత్రం బయటపడకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాయి. అంతర్జాతీయ బయోడైవర్సీటీ సంస్థ అధ్యయనం ప్రకారం ఒక టన్ను ఎర్రచందనానికి ఆరేడు కోట్ల రూపాయల వరకు పలుకుతుందని చెప్తారు. అందుకే రాయలసీమలోని కొన్ని మాఫియా ముఠాలు, కొందరు ఫ్యాక్షన్ నేతలు మరికొందరు రాజకీయ నాయకులు ఎర్రచందనం స్మగ్లింగ్‌ను తమ వ్యాపకంగా మార్చుకున్నారు. దీనికితోడు అటవీపోలీసు శాఖ సిబ్బంది అధికారుల్లో కొందరు వారితో చేతులు కలుపుతున్నట్లు ఆరోపణలు కూడా ఉన్నాయి. చట్టాల్లోని లొసుగులు కూడా స్మగ్లర్ల పాలిటవరాలుగా మారుతున్నాయి. ఇప్పటికైనాపాలకులు కళ్లుతెరవాలి. ప్రధానంగా కడుపుకూటికోసం ఎర్రచందనంచెట్లను కూలగొట్టేందుకు వస్తున్న కూలీలు పాత్రధారులనే విషయం పాలకులకు తెలియందికాదు. వీరి వెనుక ఉన్న సూత్రధారులను బయటకుతీసి మూలాలపై చర్యలు తీసుకుంటేనే కొంతవరకైనా ఫుల్‌స్టాప్ పెట్టగలుగుతాం.

భవిష్యత్తు ఏమికానున్నదో అని భయపడేవారు ఈ లోకంలో అత్యంత దుర్భలులు.



బెర్ట్రాండ్ రస్సెల్

పేరు, ప్రఖ్యాతలు పెరుగుతున్న కొద్దీ తలదించుకునే నడవాలి. కానీ తల కెక్కించుకోకూడదు.



హరివంశరాయ్ బచన్

# ఓటును దాచేస్తే అది బాధ్యతారాహిత్యమే

***ప్రతి అసెంబ్లీ, లోక్‌సభ నియోజకవర్గాల్లో 30 నుంచి 40 మంది ఆపైన అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. వారిలో మంచివారు లేకపోలేదు. వారిని గుర్తించకుండా నోటాకు ఓటువేయడం ఎంత మాత్రం మంచిదికాదు. ప్రస్తుత రాష్ట్రాల, దేశ పరిస్థితుల్లో ఓటర్‌కు మరింత బాధ్యత ఉంది. ఓటు వజ్రాయుధం. ప్రజాస్వామ్య పరిపాలనకు పునాది. ప్రముఖకవి కాళోజి అన్నట్లు 'అభ్యర్థి ఏ పార్టీ వాడని కాదు ఏ పాటివాడో చూడు. ఎన్నుకుంటే వెలగబెట్టడం కాదు. ఇప్పటిదాకా ఏం చేశాడోచూడు'రాష్ట్రం, దేశ భవిష్యత్తు గురించి సీరియస్‌గా ఆలోచించాల్సిన తరుణం ఆసన్నమైంది. ప్రతి ఒక్క ఓటరు తన ఓటు ప్రాధాన్యతను గుర్తించాలి. ఓటు హక్కు ఉంటేనేచాలదు. సక్రమంగా వినియోగించుకుంటేనే రాష్ట్రాన్ని, దేశాన్ని రక్షించుకోగలం.***



డాక్టర్ టి.సేవకుమార్

ఓటు హక్కు ప్రజాస్వామ్య పార్లమెంటరీ పరిపాలన వ్యవస్థకు ఆయువుపట్టు. మనదేశంలో స్థానిక సంస్థల నుండి అసెంబ్లీ, లోక్‌సభ, రాజ్యసభ, రాష్ట్రపతి ఎన్నికలవరకు ఓటరు ఎవరైనా ఓటే కీలకం. అయితే ఏస్థాయి ఎన్నికలైనా నేడు అత్యధికులు ప్రలోభాలకు లొంగిపోయి ఓటు వేయడం, కొందరు అసలు ఓటు హక్కును వినియోగించుకోకపోవడం జరుగుతోంది. నిజాయితీగా రాష్ట్ర, దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొనిమంచి, చెడు ఆలోచించి ఓటువేసే వారిసంఖ్య నానాటికి తగ్గిపోతుంది. దీనివల్ల నిజాయితీపరులు, నిజంగా ప్రజాసేవ చేద్దామనుకునే వారు రాజకీయాల్లోకి రావడం లేదు. ఎన్నికలు అనగానే గెలుపు, ఓటములు, లక్షలు, కోట్లు పెట్టుబడి, వ్యాపారంగాను ఐదేళ్ల భద్రత, జీతం ఆ తర్వాత పింఛన్ వచ్చే ఆర్థిక వనరుగామారిపోయాయి. అందువల్లనే నేడు ఎన్నికలు చాలా ఖరీదైపోయాయి. ఒక స్థాయిలోని ఓటర్లు ఎన్నికలను పెద్ద పండుగలుగా భావిస్తున్నారు. అంటే అతిశయోక్తి లేదు. ఎన్నికల సంఘం ఎన్ని నిబంధనలు పెట్టినా నిరోధించడం అసాధ్యమవుతుంది. అందుకు పాలకపక్షం అండదండలు ఉండడం కూడా కొంతవరకు కారణం కావచ్చును. ఓటర్లను ప్రలోభపెట్టడంలో గ్రామీణ, పట్టణ, నగర ప్రాంతాలపరంగా కొద్దిపాటి తేడాలే తప్ప నేడు దాదాపు ప్రజలందరూ ఏదో ఒక విధంగా ప్రలోభాలకు లోనవుతున్నారు. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో ఈ ప్రలోభాలు, ఉచిత సంక్షేమ పథకాలు స్థాయిని మించిపోయి, రాష్ట్రాల అభివృద్ధి, ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాయి. తను, తన కుటుంబం గురించి తప్ప రాష్ట్రం, దేశం గురించి ఆలోచించలేని సాధారణ ఓటరు ఇప్పుడు ఎన్నికలలో కీలకపాత్ర పోషిస్తున్నారు. తెలుగు రాష్ట్రాలలో ప్రభుత్వ ఉద్యోగులతో సహా నేడు అధికశాతం ఓటర్లు ఏదో ఒక పార్టీకి లోపాయికారీగా అయినా సపోర్టుగా ఉండడం జరుగుతుంది. ఏవిధంగానూ రాజకీయ రంగు పులుముకొని ఓటర్ల సంఖ్య బాగా తగ్గిపోయింది. ఓటు హక్కును వినియోగించుకోని వారిలో ఇలాంటి వారే అత్యధికులు. వీరు ఓటు హక్కును వినియోగించుకోకపోవడం వల్లనే, రాజకీయ పార్టీలకు, సామాన్య ఓటరును ప్రలోభాలకు గురిచేసి తమకు అనుకూలంగా మలుచుకుంటే గెలుపు ఖాయమవుతుంది. అందుకే రాజకీయ పార్టీలు, వారిపై కోట్లు కుమ్మరించడానికి, అలవికాని, అమలు కాని హామీలు, సంక్షేమ పథకాలు ప్రకటించడం అలవాటైపోయింది. నేటి సామాన్య ఓటరు కూడా ఎవరు ఏమైతే నాకెందుకు? నాకు ఆ పైసలు, పథకాలు అందినవా లేవా అన్నదే ప్రధాన అంశంగా ఆలోచిస్తున్నాడు. అందువల్లనే రాజకీయ పార్టీలు అధికారంలో ఉన్నప్పుడే సంక్షేమ పథకాల పేరుతో ప్రజాధనంతోనే ఓట్లు కొనుగోలు చేస్తున్నాయి. కులాలు, మతాలు, విద్యార్థతలు, వృత్తులు పరంగానేకాక స్త్రీ, పురుష ఓటర్లుగా విభజించి మరీ పథకాలు ఇస్తున్నాయి. ఈ ప్రలోభాలు మన ఆర్థికవ్యవస్థను నాశనం చేస్తున్నాయి. గతంలో ఇలాంటి పథకాలు ఇవ్వడం సాధ్యంకాదని, రాష్ట్రాల అభివృద్ధి కుంటుపడుతుందని లోక్‌సత్తా, ఆమ్ ఆద్మీపార్టీ, ఇతర పార్టీలు వంటిరాజకీయ పార్టీలు పుట్టుకొచ్చినా, ఆమ్ ఆద్మీపార్టీ పోరాడి పోరాడి ఓడిపోయింది. కొత్తగా ఇటీవల వచ్చినపార్టీలు ఎంతవరకు ప్రజాదరణ పొందుతాయో వేచిచూడాల్సిందే. అయితే ఒకటి నిజం. గతంలో సమాజంలో 'మనం' అనే భావన ఉండేది. అప్పటి ఆ తరం పిల్లలు అదే వాతావరణంలో పెరిగేవారు. ఇప్పటి



తరంలో సమాజం గురించి ఆలోచించేవారు బాగా తగ్గిపోయారు. మనం అన్న భావన పోయి 'నేను' అన్న భావన వచ్చింది. నేను బాగుంటేచాలు, ఇతరులు ఎలాఉంటే నాకేంటి అన్న స్వార్థపూరిత ఆలోచనలు పెరిగిపోయాయి. సమాజంలో అత్యధికులు ఎవరికి వారే తాము మాత్రం సేఫ్‌జోన్‌లో ఉండాలని కోరుకుంటున్నారు. సమాజం సేఫ్ జోన్‌లో ఉంటేనే అందులో మనం ఉంటామన్న సామాజిక స్పృహ కొరవడింది. ప్రతి విషయంలో నాకేంటి?అన్న ప్రశ్న ఎదురవుతోంది. ఆ ప్రశ్న మానవ సంబంధాలనే మార్చేసింది. రాజకీయ పార్టీలకు ఇదే వరమైంది. ఓటర్ నాకేంటి అంటే ఇదిగో నీకు ఇది అనగానే సంతృప్తి చెందిన ఓటర్లు మరో ఆలోచన లేకుండా వారికే ఓటు వేస్తున్నారు. అందుకు ప్రభుత్వఉద్యోగులు, పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలు, విద్యావంతులు కూడా అతీతులు కారు. రాష్ట్రంలో, దేశంలో మళ్లీమళ్లీ తామే గెలవాలని కళంకితపార్టీలు పోటీపడుతుంటే సమాజ అభ్యుదయవాదులు తలలుపట్టుకు కూర్చుంటున్నారు. నిరాశ, నిస్పృహలతో కొట్టుమిట్టాడుతున్నారు. ఇటీవల జరిగిన తెలంగాణ రాష్ట్రంలోని అసెంబ్లీ ఎన్నికల్లో డబ్బు, మద్యం పట్టపగలే వికటాట్టసహాం చేశాయి. మళ్లీ కొద్దినెలల్లో లోక్‌సభకు, సార్వత్రిక ఎన్నికలు ఉండటంతో అక్కడ నాయకులు ఆర్థిక భారం గురించి ఆలోచిస్తూ తలలు పట్టుకుంటుంటే ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ, లోక్‌సభ రెండింటికి ఒకేసారి ఎన్నికలు జరుగుతుండటంతో రాజకీయ పార్టీలకు కొంత సౌలభ్యం ఉన్నా అభ్యర్థులందరూ కోట్లు ఖర్చుపెట్టక తప్పదని ప్రిపేర్ అయ్యేఉన్నారని అర్థమవుతుంది. ఓటర్‌కూడా చాలాకాలంగా అలవాటుపడినా తాత్కాలిక తాయిలాల కోసం ఎదురుచూస్తున్నాడు. సందర్భం వచ్చిందిగదా అని ఓటరు కూడా మీకు నా ఓటే కీలకం, మీ రాజకీయ భవిష్యత్తును నిర్ణయించేది నా ఓటే, నేను లేకపోతే నువ్వుఎక్కడివి. నేనే కింగ్ అంటున్నాడు. రాజకీయ పార్టీలు మంచి చెడు విచక్షణ మరిచి మళ్లీమళ్లీ మేమే గెలవాలని, తాయిలాలు ఇచ్చి కొంతకాలం, ఓటరు కులం, పార్టీ, మతం, డబ్బు, మద్యంవంటి ప్రలోభాలకు లొంగిపోయి ఓటువేసినంత కాలం ఈప్రజాస్వామ్య వ్యవస్థకు జీవం లేదు. ఎన్నికల రోజున ఓటరు సౌకర్యార్థం ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించినా నగరాలలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు చాలామంది చదువుకున్న వారు మేధావులు ముందుకు రావడంలేదు. అందుకు హైదరాబాద్ నగరంలో ఇటీవల జరిగిన అసెంబ్లీఎన్నికలే నిదర్శనం. అందుకు ఓటు పట్ల నిర్లక్ష్యంకావచ్చు. రాజకీయ వ్యవస్థ మీద ఉన్న ద్వేషం కావచ్చు. కారణం ఏదైనా ఓటు హక్కు వినియోగించుకోకపోవడం ప్రజాస్వామ్య హననమే కాదు, బాధ్యతారాహిత్యం కూడా. వీరి వల్ల గెలుపు, ఓటములు తారుమారవుతాయి. ఇప్పటికే మద్యం, డబ్బు ప్రలోభపరులు గెలుపు ఓటమిలో కీలకపాత్ర పోషిస్తున్నారు. పోలింగ్‌కు రాని వారిఓట్లను మరొకరు దొంగ ఓట్లు వేసుకుంటున్నారు. నేడు నోటాఉన్నా దానికి ప్రాధాన్యతే లేదు. చాలా రాష్ట్రాల్లో జాతీయ పార్టీ అభ్యర్థులకు సైతం నోటా కంటే తక్కువ ఓట్లే వస్తున్నాయి. నోటా ఆప్షన్ ఉండడం వల్ల రాజకీయ వ్యవస్థ మీద విరక్తి కలిగిన ఓటర్లు, అభ్యర్థులను చూడకుండానే నోటా కీ నొక్కేస్తున్నారు. కానీ ప్రతి అసెంబ్లీ, లోక్‌సభ నియోజకవర్గాల్లో 30 నుంచి 40 మంది ఆపైన అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. వారిలో మంచివారు లేకపోలేదు. వారిని గుర్తించకుండా నోటాకు ఓటువేయడం ఎంత మాత్రం మంచిది కాదు. ప్రస్తుత రాష్ట్రాల, దేశ పరిస్థితుల్లో ఓటర్‌కు మరింత బాధ్యత ఉంది. ఓటు వజ్రాయుధం. ప్రజాస్వామ్య పరిపాలనకు పునాది. ప్రముఖకవి కాళోజి అన్నట్లు 'అభ్యర్థి ఏ పార్టీ వాడని కాదు ఏ పాటివాడో చూడు. ఎన్నుకుంటే వెలగబెట్టడం కాదు. ఇప్పటిదాకా ఏం చేశాడోచూడు'రాష్ట్రం, దేశ భవిష్యత్తు గురించి సీరియస్‌గా ఆలోచించాల్సిన తరుణం ఆసన్నమైంది. ప్రతి ఒక్కఓటరు తన ఓటు ప్రాధాన్యతను గుర్తించాలి. ఓటు హక్కు ఉంటేనే చాలదు. సక్రమంగా వినియోగించుకుంటేనే రాష్ట్రాన్ని, దేశాన్ని రక్షించుకోగలం. ●

# వసతి గృహాల్లో బాలికల భద్రత కరవేనా?

కామిడి సతీష్‌రెడ్డి

రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఉన్న సంక్షేమ హాస్టల్‌లలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారనే కథనాలు వినవస్తున్నాయి. తాజాగా భువనగిరి యస్సీ హాస్టల్ విద్యార్థినుల అనుమానస్పద మృతి ఇంకామిస్టరీ వీడకపోవడం అనుమానాలకు తావిస్తున్నది. వారిది హత్యా? ఆత్మహత్య?అనేది కొలిక్కిరాలేదు. హాస్టల్ నిర్వహణలోలోపాలు, ఆటోడ్రైవర్ జోక్యంతోనే ఈ ఘటన జరిగినట్లు తెలుస్తుంది. ఎంతో భవిష్యత్తు ఉన్న ఇద్దరు అమ్మాయిలు హాస్టల్ గదిలోనే మరణించడం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వివిధ ప్రభుత్వ హాస్టల్‌ల స్థితిగతులను బట్టబయలు చేస్తుంది. గడిచిన యేడు కూడా జరిగిన మరణాలవల్ల విద్యార్థులు భయకంపితులు అవుతున్నారు. పౌష్టికాహార లోపం, రక్తహీనత, సమస్యలు, క్షేత్రస్థాయిలో కొరవడిన ఉన్నతాధికారుల పర్యవేక్షణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆశ్రమ పాఠశాలల పరిస్థితి. వాటిల్లో మొత్తం లక్షల మంది పేద, మధ్యతరగతి విద్యార్థులు చదువుకునే వసతి గృహాలతో విద్యార్థులు సతమతమవుతున్నారు. ముఖ్యంగా గిరిజనఆశ్రమ, ఇతర పేరుపొందిన వసతిగృహాల పరిస్థితి మరీ అధ్వాన్నంగా మారింది. అపరిశుభ్రమైన పరిసరాలతో సీజన్‌లో అంటువ్యాధులు, విషజ్వరాలు చుట్టుముట్టి తరచుగా అనారోగ్యంబారిన పడుతున్నారు. ఈ యేడు కూడా కలుషిత ఆహారం తినడంతో ఎంతోమంది విద్యార్థులు అస్వస్థకు గురయ్యారు. ఇద్దరు విద్యార్థుల ఆరోగ్యం విషమించడంతో మరణించారు. దీనినిబట్టిచూస్తే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో ఇట్టే తెలుస్తుంది. వసతి గృహాలకు వెళ్లాలంటేనే విద్యార్థులు భయపడేపరిస్థితులు ఏర్పడుతున్నాయి. తల్లిదండ్రులు కూడా పిల్లలను వసతి గృహాలకు పంపేందుకు వెనుకాడుతున్నారు. ఏ చిన్నజ్వరం, జలుబుతో అస్వస్థకు గురైనా ఆందోళన చెందుతున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కిందిస్థాయి సిబ్బంది విద్యార్థుల



సంక్షేమాన్ని గాలికొదిలేస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. అన్నిజిల్లాల్లో వందలాది ఆశ్రమ పాఠశాలలు ఉండగా, ఇందులో లక్షలమంది విద్యార్థులు చదువుకుంటున్నారు. వసతి గృహాల్లో విధులు నిర్వహిస్తున్న అధికారులు స్థానికంగా ఉండకపోవడంతో కొన్ని చోట్ల విద్యార్థులే హాస్టల్‌లను నిర్వహించుకుంటూ చదువులు కొనసాగిస్తున్నారు. శిథిలావస్థకు చేరుకున్న భవనాల్లోనే వసతి గృహాలు కొనసాగుతున్నాయి. అలాగే సరిపడా మరుగుదొడ్లు, తాగునీటి వసతి లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. దాదాపుగా అన్ని వసతి గృహాల్లో పడక మంచాలులేకపోవడంతో విద్యార్థులునేలపైనే కునుకు తీయాల్సి వస్తుంది. పలు వసతి గృహాలకు ప్రహరీలు, కంచె లేకపోవడంతో పందులు, కుక్కలు పరిసరాల్లో స్వైర విహారం చేస్తూ కనిపిస్తున్నాయి. చిన్నపాటి జ్వరం వస్తే వసతి గృహాల వార్డెన్‌లే తెలిసీ తెలియని వైద్యాన్ని చేస్తున్నారు. దీంతో పరిస్థితి విషమిస్తే ఆస్పత్రికి తీసుకువెళ్లినా ప్రయోజనం ఉండడం లేదు. విద్యార్థుల ఆరోగ్యంపట్ల వసతి గృహాల్లో నిండు నిర్లక్ష్యమే కనిపిస్తుంది. ఏఒక్క వసతిగృహంలో అర్హులైన వైద్యసిబ్బందిని నియమించిన దాఖలాలు కనిపించడం లేదు. నెలనెలా వైద్యపరీక్షలు నిర్వహించకపోవడంతో ప్రాణాంతక వ్యాధుల బారినపడి విద్యార్థులు ప్రాణాలుపోగొట్టుకుంటున్నారు. దీనికి తోడు నాణ్యమైన భోజనం అందించకపోవడంతో భయంకర వ్యాధులు చుట్టుముడుతున్నాయి. నిత్యావసర వస్తువులు పక్కదారిపడుతున్నాయి. ఒకవేళ విద్యార్థులు ఇదేమిటని ప్రశ్నించే ప్రయత్నంచేస్తే కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారనే ఫిర్యాదులు వస్తున్నాయి. వసతిగృహాల్లో జరుగుతున్న అక్రమాలు, అధికారుల నిర్లక్ష్యంపై నిరంతరంగా నిఘాసారించకపోవడంతోనే విద్యార్థులకు సరైన వసతులు అందడంలేదని తెలుస్తుంది. కొత్తప్రభుత్వం దీనిపై దృష్టిసారిస్తేనే పేద, మధ్య తరగతి విద్యార్థులకు నాణ్యమైన భోజనం, మెరుగైన విద్యావకాశాలు అందే అవకాశం ఉంటుంది. ప్రభుత్వం తక్షణమే స్పందించి వసతి గృహాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలి. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలి. ●

## ప్రజావాక్కు



### మధ్య తరగతుల వద్దకు 'భారత్ రైస్'

దేశంలో బహిరంగ మార్కెట్‌లోకి 'భారత్ రైస్' పేరిట బియ్యాన్ని కేంద్ర ప్రభుత్వం మంగళవారం ప్రారంభించి అందుబాటులోకి తీసుకురావడంశుభపరిణామం. బియ్యాన్ని ఐదు, పదికేజీల సంచుల్లో రూ.29కే కేజీ అందివ్వడం మధ్యతరగతి ప్రజలకు ధరల విషయంలో భారీ ఊరట కలిగిస్తుంది. దేశంలో సన్నబియ్యం తినలేని స్థితిలో మధ్య తరగతి ప్రజలు ఎంతో మంది ఉన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్నరేషన్ బియ్యంతోనే ఏళ్లుగా పొట్ట నింపుకుంటున్నారు. తాజాగా 'భారత్‌రైస్'ను అందుబాటులోకి తీసుకువచ్చి, సన్న బియ్యం తినాలనే వారి ఆకాంక్షను కేంద్రం నెరవేర్చినట్లయింది. అదేవిధంగా బియ్యం ధరలు పెరిగాయని ఆందోళనచెందుతున్నవాళ్లకి ఇది శుభ వార్తగా చెప్పవచ్చు. అందులో భాగంగాపెరిగిన బియ్యం ధరలను భారత్ రైస్‌తో నియంత్రించవచ్చు. భవిష్యత్తులో పెరగకుండా చర్యలు చేపట్టవచ్చు.

-తలారి గణేష్, యాదాద్రిజిల్లా

### పేదరికం తగ్గిందా?

నిజమైన ఆదాయాలు తగ్గినాయని ప్రభుత్వమే ప్రకటిస్తున్నప్పుడు దేశంలో 72.3 కోట్ల మంది 1500 డాలర్ల వార్షిక ఆదాయం పొందుతున్నప్పుడు దేశంలో ఆరోగ్యంపైన 1.4 శాతం మాత్రమే నిధులు ప్రభుత్వం ఖర్చు పెడుతున్నప్పుడు దేశంలో 47శాతంమంది రక్తహీనతతో బాధపడుతున్నప్పుడు దేశంలో బహుముఖ పేదరికం తగ్గింది అని ఎలా అనుకుంటాం. అంతేకాదు దేశంలో వినియోగ వ్యయాల సర్వేలు చేయకుండా ప్రజల ఆదాయ స్థాయిని ఎలా లెక్కగడతాంఅనేది పెద్దప్రశ్నగా మిగిలిపోతుంది. దేశంలో మూడు శాతం సంపద 60 కోట్ల మంది చేతిలో ఉన్నప్పుడు బహుముఖ పేదరికం తగ్గింది అని ఎలా అనుకుంటాం.

-భారత అవినాష్, జనగామ

### చైర్మన్ పదవులు ఇవ్వాలి

గత పది సంవత్సరాలలో తెలంగాణ ఉద్యమకారులకు ఎలాంటి ప్రాధాన్యత కల్పించలేదు. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన మార్కెట్ చైర్మన్‌పదవులు గత ప్రభుత్వంలో నియామకం జరగలేదు. అట్టి ఖాళీలను తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వంతెలంగాణ ఉద్యమకారులకు ప్రాధాన్యత కల్పిస్తుంది కనుక ఖాళీగా ఉన్న మార్కెట్ చైర్మన్ పదవులు దళిత తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి ఇవ్వాలి.

-రాపాక రవీందర్, జనగాం

### పెరిగిన ఉష్ణోగ్రతలు

చలికాలంలోనే 38 డిగ్రీల ఉష్ణోగ్రత, హేమంత రుతువులోనే భానుడి ప్రతాపం ప్రారంభమైంది. ఫిబ్రవరి ప్రారంభమై వారం పూర్తికాకుండానే ఉష్ణోగ్రతలు భారీగా నమోదవుతున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ చలికాలం ముగియక ముందే ఎండలు పెరిగిపోయాయి. ఈ వారంలో కర్నూలులో 38 డిగ్రీలు, హైదరాబాద్‌లో 36.3డిగ్రీలు, కడప, రాజమహేంద్రవరాలలో 36 డిగ్రీల సెల్సియస్ గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గత యేడాదితో పోలిస్తే కనిష్ట ఉష్ణోగ్రతలో కూడా గణనీయమైన పెరుగుదల కనిపిస్తుంది. తెల్లవారుజామున చలిగా ఉన్నప్పటికీ ఉదయం 9గంటల నుంచి ఎండ తీవ్రత ఎక్కువగా కనిపిస్తుంది. సాయంత్రం మాత్రం చల్లని గాలులు వీస్తూ ఆహ్లాదనిస్తున్నాయి. రాబోవు రోజుల్లో మరింత ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అంచనా వేస్తున్నది.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### ఎపిలో ఏం జరగబోతోంది?

వై.యస్.షర్మిల చేరికలో ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ బలపడుతుందా? మూడు ప్రధాన పార్టీలతో పాటు కాంగ్రెస్ కూడా పోటీలోకి వస్తుందా? ఖాతా తెరుస్తుందా? తెలంగాణలోనే ఆంధ్రప్రదేశ్‌లోను అధికార మార్పిడిజరుగుతుందా? షర్మిల ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయాలను మలుపుతిప్పగలుగుతారా? ఆ రాష్ట్రంలో ఏదైనా అద్భుతం జరుగుతుందా? ఈ ప్రశ్నలకు జవాబుల కోసంతెలుగు రాష్ట్రాల ప్రజలు కొంతకాలంవేచిచూడక తప్పదు.

-రాశి, హైదరాబాద్

### ప్రశ్నించేహక్కు ఉండాలి

ఓటుహక్కు వినియోగించుకుని కోరుకున్న ప్రభుత్వాన్ని ఏర్పరుచుకున్న ప్రజల కోర్కెలు తీర్చని ప్రభుత్వాలే ప్రశ్నార్థకంగా మారుతున్నాయి. ఏ వర్గమైనా తమ హక్కులకు, తమ ఉనికికి భంగం కలుగుతున్నప్పుడు దానికోసం పోరాడడం, ఉద్యమాలు చేయడం సహజమే. సహేతుకమే. స్వాతంత్ర్య సమర యోధులెందరో జైళ్లలో మగ్గినా అనేక రూపాలైన అహింసాయుత పోరాటాలతో అనుకున్నది సాధించబట్టే నేడు స్వాతంత్ర్య వాయువులు పీల్చగలుగుతున్నారు. ప్రశ్నలకు సమాధానం దొరకని రోజున అదే పోరాటంగా మారుతుంది. దానికి సహజనంగానే కొన్ని వర్గాలు కొమ్ముకాస్తున్నాయి.

-జి. వేణుగోపాల్, హైదరాబాద్

# కర్పూరికి 'గౌరవం' వెనుక రాజకీయ కారణాలు?

లక్కాకుల కృష్ణమోహన్

మండల కమిషన్ కంటే ముందు రిజర్వేషన్లు అమలు చేసిన వ్యక్తిని ప్రస్తుతం దేశంలో అన్నీ పార్టీలు ప్రశంసలతో ముంచెత్తుతున్నాయి. రాత్రికిరాత్రికి అన్నీ రాజకీయ పార్టీలు ఆయనపై ప్రేమను ఒలకబోస్తున్నాయి. ఆయన మరెవరో కాదు బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూర్ ఠాకూర్ అని వేరే చెప్పనక్కర్లేదు. ప్రతిఒక్కరు జననాయక్ కర్పూరీఠాకూర్ గుణగణాలను ప్రశంసించడంలో ఒకరితోఒకరుపోటీ పడుతున్నారు. అందరి కంటే ఎక్కువ బిజెపి ఆయనను ప్రశంసలతో ముంచెత్తుతోంది. రామ్ మనోహర్‌లోషియా శిష్యుడు అయిన కర్పూరీ ఠాకూర్ బీహార్ ఎంగా పనిచేశారు. బీహార్ ప్రజలు ఆయనను జననాయక్‌గా పిలుస్తారు. ఈఏడాది జననాయక్ శతాబ్ది జయంతి ఉత్సవాల సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఆయనకు భారత రత్న అవార్డు ప్రకటించింది. ఆయన సేవలను కొనియాడింది. ప్రధానమంత్రి నరేంద్రమోడీ కూడా ఠాకూర్ భారతరత్న ప్రకటించిన తర్వాత ప్రసంగిస్తూ కర్పూరీ ఠాకూర్ కాంగ్రెస్‌కు బద్ధవ్యతిరేకి అన్నారు. కేంద్రంతోపాటు దేశంలో పలురాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారంలోఉన్నా ఆయన మాత్రం తన సిద్ధాంతాలను తూ.చ తప్పకుండా అమలు చేశారని మోడీ ఠాకూర్‌ను ప్రశంసలతో ముంచెత్తారు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా గళం విప్పారని చెప్పారు. అయితే అకస్మాత్తుగా పరిస్థితులు శరవేగంగా మారిపోతున్నాయి. కర్పూరీ ఠాకూర్ సిద్ధాంతాలు, నిరాడంబరత, నిజాయితీగల రాజకీయాలు చేసినవారు. ఈ తరం వారికి చాలామందికి తెలియని అంశం ఏమిటంటే ఆయన బీహార్ స్కూల్లో మెట్రిక్యులేషన్ తర్వాత నుంచి ఇంగ్లీష్ మీడియం తీసివేయించారు. అలాగే బీహార్‌లో పూర్తిగా మద్యనిషేధం అమలు చేశారు. ప్రస్తుతం కర్పూరీ ఠాకూర్ భారత రత్న ఇవ్వడం పట్ల కాంగ్రెస్‌పార్టీ బిజెపిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తుతోంది. బిజెపి నిరాశతో నయవంచనతో ఏదో బలవంతంగా కర్పూరి ఠాకూర్‌కు భారతరత్న ఇచ్చినట్లు కనిపిస్తోందని మండిపడింది. అయితే కర్పూరీకు భారతరత్న ఇవ్వడాన్ని స్వాగతించింది కాగా బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ మాత్రంభారత ప్రధానమంత్రి నరేంద్రమోడీని ప్రశసంలతో ముంచెత్తారు. పూర్తిక్రెడిట్ మోడీకే వెళ్తుందన్నారు. కాగా జెడియు గతకొన్ని సంవత్సరాల నుంచి భారతరత్న కర్పూరీ ఠాకూర్ ఇవ్వాలని డిమాండ్ చేస్తోంది. ఎట్టకేలకు నితీష్ కోరికను మోడీ మన్నించడం జరిగింది. ఆర్‌జెడీ చీఫ్ లాలూప్రసాద్ యాదవ్ కూడా తన రాజకీయ గురువు కర్పూరీ ఠాకూర్‌కు భారత రత్న ఇవ్వడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ట్వీట్ చేశారు. కాగా బీహార్ ప్రభుత్వం తమ రాష్ట్రంలో కుల ప్రాతిపదికన జనాభా లెక్కలు చేసింది. దీంతో బహుజనులకు లబ్ధిపొందే అవకాశం ఉందని లాలూ అన్నారు. అయితే అకస్మాత్తుగా కర్పూరీ ఠాకూర్‌పై భారతీయ జనతాపార్టీకి ఇప్పుడే ఎందుకు ప్రేమ పుట్టుకొచ్చిందన్న ప్రశ్నఉత్పన్నమవుతోంది. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం 2014నుంచి ఇప్పటి వరకు అధికారంలోఉంది. అలాగే 2019లో ఉత్తరప్రదేశ్‌లో జరిగిన శాసన సభ ఎన్నికల సమయంలో రాష్ట్రంలోని ప్రతిజిల్లాలో కనీసం ఒక్కరోడ్డుపేరు అయినా కర్పూరీ ఠాకూర్ పేరు పెడతామని ప్రకటించింది. బిజెపి అధికారంలోకి వచ్చింది. మరి అక్కడి ఎన్నిరోడ్లకు కర్పూర్ ఠాకూర్ పేరు పెట్టారో ఎవరికి తెలియదు. ఇక కాంగ్రెస్ పార్టీ విషయానికి వస్తే దేశంలో 60 సంవత్సరాల పాటు అధికారంలో ఉంది. అదే సమయంలో బీహార్ సీఎంగా నితీష్‌కుమార్ ఎనిమిదిసార్లు పనిచేశారు. మరోసారి బిజెపితో జట్టుకట్టి ముచ్చటగా తొమ్మిదోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఇక లాలూ ప్రసాద్ యాదవ్‌కూడా దీర్ఘకాలం పాటు బీహార్ సీఎంగా ఉన్నారు. ఆయనతోపాటు ఉత్తరప్రదేశ్ మాజీ సీఎం ములాయం సింగ్ యాదవ్‌లు కర్పూరీ ఠాకూర్‌ను తమ రాజకీయ గురువుగా గొప్పగా చెబుతుంటారు. మరి వీరంతా తమ రాజకీయ గురువు అని గొప్పగా చెప్పుకొనే వారే మరి ఠాకూర్ మెమోరియల్ నిర్మిస్తామన్న హామీ ఇప్పటికి ఎందుకు నెరవేర్చలేదో జవాబు చెప్పాలి. ఒకసారి అమెరికాకు చెందినవిద్యావేత్త ఒకరు జయప్రకాశ్ నారాయణ్‌ను కర్పూరీ ఠాకూర్ గురించి ఆయన తీసుకువచ్చిన రిజర్వేషన్ పాలసీ గురించి ప్రశ్నిస్తే దానికి జేపీ సమాధానమిస్తూ ఆయన చాలా దూకుడుపోతూ ఉన్నాడు. అవి జరగాల్సిన సమయంలో మాత్రమే జరుగుతాయి అనిఅన్నారు. ప్రస్తుతం ఆయన చెప్పిన మాట వాస్తవ రూపం దాలుస్తోంది ఎందుకంటే బీహార్‌లో నితీష్‌కుమార్ కులాల ప్రాతిపదికన జనాభా లెక్కలు చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ కూడా అధికారంలోకి వస్తే తాము కూడా కులప్రాతిపదిక జనాభా లెక్కలు చేపతామని ప్రకటించిది. ఆ దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేస్తామని హామీ ఇచ్చింది. ప్రస్తుతం ప్రతి పార్టీ కులప్రాతిపదికన జనాభా లెక్కలకు మొగ్గుచూపుతున్నాయి. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో లబ్ధిపొందడానికి మోడీ కూడా కర్పూరీ ఠాకూర్‌కు భారతరత్న అవార్డు ప్రకటించారన్న విమర్శలు వినవస్తున్నాయి. రెండుసార్లు బీహార్‌ముఖ్యమంత్రిగా పనిచేసిన కర్పూరి ఠాకూర్ హార్ట్‌ఎటాక్‌తో 1988లో కన్నుమూశారు. ఆయన చనిపోయిన 36 సంవత్సరాల తర్వాత ఆయనకు మోడీ సర్కార్ భారతరత్న ప్రకటించింది. ఇక బీహార్ రాష్ట్రం విషయానికివస్తే ఇప్పటికి ఆయన ప్రభావం రాష్ట్రరాజకీయాలపై తీవ్రంగా ఉందనిచెప్పవచ్చు. అక్కడిప్రతిపక్ష పార్టీలుకూడా ఠాకూర్‌కు ఏనిజమైన వారసులంతా మనమని ప్రకటించుకుంటూన్నాయి. కాగా గత ఆయన వందవజయంతికి రెండు రోజుల ముందు రాష్ట్రపతి భవన్ కర్పూరీఠాకూర్‌కు భారత రత్న అవార్డును ప్రకటించింది. కర్పూరి జయంతి రోజు ఇటు జనతా దళ(యు)తో పాటు బిజెపి పాట్నా పెద్దఎత్తున మెగా షోనిర్వహించాయి. ఈరెండు పార్టీలు కర్పూరి ఠాకూర్‌ను వాడుకోవాల్సిన ఆగత్యం రాజకీయ పార్టీలకు ఏర్పడుతోంది. ప్రస్తుతం బీహార్‌లోని యువకులకు ఠాకూర్ గురించి పెద్దగా తెలియదు. ఆయన నీతినిజాయితీ గురించి పెద్దలను అడిగి తెలుసుకుంటారు. ఇక ఠాకూర్ విషయానికి వస్తే ఆయన మండల కమిషన్ సిఫారసుకంటే ముందే 1978లోనే వెనుకబడిన కులాలవారికి కోటా ప్రకటించారు. ఆయన కోటా ప్రకటించగానే రాష్ట్రంలో కులాల మధ్యచిచ్చు రెపినట్లయింది. తనను ఎంత దుర్భాషలాడిన ఆయన పట్టించుకోకుండా సమాజంలోని అట్టడుగువర్గాలకు న్యాయం చేయాలని పట్టుదలతో రిజర్వేషన్లను కొనసాగించారని ఠాకూర్ రాజకీయ సెక్రటరీ అబ్దుల్‌బారీ సిద్ధిఖీ చెబుతుంటారు. ఆయన వారసత్వం రాజకీయాలకు దూరంగా ఉంటారు. కర్పూరీ ఠాకూర్ చనిపోయిన తర్వాత ఆయన కుమారుడి రామ్‌నాథ్ ఠాకూర్‌ను లాలూప్రసాద్ యాదవ్, తర్వాత నితీష్‌కుమార్ రాజకీయాల్లో ఆహ్వానించి టిక్కెట్ఇచ్చారు. ప్రస్తుతం ఆయన జెడియు తరపున రాజ్యసభ ఎంపీగా కొనసాగుతున్నారు. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# కాంగ్రెస్‌కు 40 సీట్లయినా రావాలని కోరుతున్నా

## రాజ్యసభలో ఛలోక్తులు విసిరిన ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి7:** కాంగ్రెస్ పార్టీ అవాస్తవ కథనాలను సృష్టిస్తోందని చర్చలో భాగంగా ప్రధాని బుధవారం రాజ్యసభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా హస్తం పార్టీపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్‌వి కాలం చెల్లిన సిద్ధాంతాలని ఎద్దేవా చేశారు. రాష్ట్రపతి ప్రసంగంపై కొందరు అభిప్రాయాలు చెప్పారు. మరి కొందరు విమర్శించారు. గతంలో నా ప్రసంగాన్ని విపక్షాలు అడ్డుకుంటున్నాయి. వారు నామాటలు వినేందుకు సిద్ధంగా లేరని తెలుసు. విపక్షాల దుస్థితికి కాంగ్రెస్సే జవాబుదారీ. ఆ పార్టీవన్నీ పనికిరాని ఆలోచనలు. ఉత్తరం, దక్షిణం పేరుతో దేశాన్ని విడదీయాలని చూస్తున్నారు. మనదేశ భూగాల్లో చాలా వరకు కాంగ్రెస్ శత్రువుకు అప్పగించింది. మన సైన్యం ఆధునికీకరణను నిలిపివేసింది. అధికారం కోసం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసింది. ఎన్నికైన ప్రభుత్వాలను పడగొట్టింది. అలాంటి కాంగ్రెస్ జాతీయ భద్రత గురించి పాటాలు చెబుతోంది' అనిప్రధాని మండిపడ్డారు. కాంగ్రెస్‌లో వారి నాయకులు, విధానాలకే ఎలాంటి గ్యారంటీ లేదు. అలాంటి వారు మోడీ గ్యారంటీలను ప్రశ్నిస్తున్నారు. దళితులు, ఆదివాసీలు, వెనబడిన వర్గాల వారికి కాంగ్రెస్ వ్యతిరేకంగా పనిచేసింది. మాజీ ప్రధాని నెహ్రూను వారు గుడ్డిగా అనుసరిస్తున్నారు. రిజర్వేషన్లను ఆయన గట్టిగా వ్యతిరేకించారు. మా హయాంలో ఎస్సీ,ఎస్టీలకు అన్ని పదవుల్లోనా విశేష ప్రాధాన్యం ఇచ్చాం.తొలిసారి ఆదివాసీ బిడ్డను రాష్ట్రపతి చేసింది ఎన్డీయే ప్రభుత్వం. కాంగ్రెస్ పాలకులు వారి కుటుంబీకులకు మత్రమే అత్యున్నత పురస్కారాలను అందించారు.1990లో కేంద్రంలోమా మద్దతులో ఉన్న ప్రభుత్వం రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను 'భారతరత్న'తో సత్కరించింది అని మోడీ గుర్తు చేశారు. ఇటీవల పశ్చిమబెంగాల్ నుంచి కాంగ్రెస్‌కు ఓ సవాల్ ఎదురైంది.హస్తం పార్టీ 40స్థానాలు కూడా సాధించలేదని అన్నారు. కనీసం 40సీట్లైనా గెలవాలను నేను కోరుకుంటున్నా' అని ప్రధాని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా రాజ్యాసభలో ఇటీవల ఖర్గే చేసిన ప్రసంగాన్ని కూడా ప్రస్తావించారు. 'వచ్చే ఎన్నికల్లో మీకు 400 సీట్ల మెజార్టీ వస్తుందని ఖర్గే అంచనా వేశారు. అది మాకు ఆశ్వీర్వాదంగా భావిస్తున్నా. కచ్చితంగా ఆయన అంచనా నిజమవుతుంది. ఆరోజు సుదీర్ఘ ప్రసంగం చేశారు. ఆయనకు అంత స్వేచ్ఛ ఎలా లభించిందని ఆశ్చర్యపోయా. బహుశా ఆ రోజు వారి స్పెషల్ కమాండర్ల ఇద్దరు ఆ రోజు సభకు రాలేదేమో' అని వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. అటు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై ప్రధాని విమర్శల వర్షం కురిపించారు. 'కాంగ్రెస్ పార్టీ పదే పదే ఒకే ఉత్పత్తిని ఆవిష్కరించాలని ప్రయత్నిస్తోంది. అందుకే వారి దుకాణం మూతబడుతోంది. వారు తమ యువరాజును స్టార్పప్‌గా తీసుకురావాలని భావిస్తున్నారు. కానీ ఆయన కనీసం దేన్నీ స్టార్ట్‌చేయడు' అని ఎద్దేవా చేశారు.



# పెళ్లి రోజున జైల్లో సోరెన్

## తానొక వీరుడి భార్యనంటూ సతీమణి ట్వీట్

**రాంచీ, ఫిబ్రవరి 7:** భూ కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో అరెస్టు అయిన ఝార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ ప్రస్తుతం జైల్లో ఉన్న విషయం విదితమే. బుధవారం తమ వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఆయన సతీమణి కల్పనా సోరెన్ సోషల్ మీడియాలో ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. 'ఝార్ఖండ్‌ను కాపాడేందుకు హేమంత్ సోరెన్ పోరాడుతున్నారు. కొందరు చేస్తున్న కుట్ర తల వంచలేదు. ఓటమిని అంగీకరించలేదు. బుధవారం మా 18వ వివాహ వార్షికోత్సవం. కానీ ప్రస్తుతం తన కుటుంబంతో లేరు. అయినా నేనేమీ బాధపడట్లేదు. ఎందుకంటే నేనొక వీరుడి భార్యను. ఆయనలా క్లిష్ట పరిస్థితుల్లోనూ ధైర్యం కూడగట్టుకుని సంతోషంగా ఉంటా. చిరునవ్వు చెదరనివ్వకుండా ఆయనకు అండగా ఉంటాను. హేమంత్ త్వరలో ఇంటికి తిరిగి వస్తారని నమ్ముతున్నా' అంటూ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. గతంలో తాము దిగిన ఓ ఫోటోను షేర్ చేశారు. మనీలాండరింగ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న హేమంత్ సోరెన్ సిఎం పదవికి రాజీనామా చేసిన విషయం విదితమే. గంటల పాటు ప్రశ్నించిన అనంతరం ఇడి అరెస్టు చేసింది. రాజకీయ సంక్షోభం నెలకొన్న ఝార్ఖండ్‌లో జెఎంఎం సీనియర్ నేత చంపయీ సోరెన్ ముఖ్యమంత్రిగా పీఠమెక్కారు.



# పాక్‌లో పేలుళ్లు

## 26 మంది మృతి

**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 7:** నైరుతి పాకిస్థాన్‌లో బలూచిస్తాన్ ప్రావిన్స్‌లో రెండు బాంబుల పేలుళ్లు బుధవారం చోటుచేసుకున్నాయి. ఈ పేలుళ్లలో 26 మంది మృతిచెందినట్లు ప్రభుత్వ ప్రతినిధి జన్ అచక్జాయ్ తెలిపారు. ఈ ఘటనలో సుమారు 24 మందికిపైగా తీవ్రంగా గాయపడ్డారు.క్షతగాత్రులను స్థానిక అస్పత్రికి తరలించారు.వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు. ఇక దేశంలో సార్వత్రిక ఎన్నికలు పోలింగ్ రేపు జరగనున్న ఈ పేలుళ్ల స్వతంత్ర అభ్యర్థి ఎన్నికల కార్యాలయం వద్ద జరగటం గమనార్హం. మరోవైపు ఈ బాంబుదాడులకు ఎవరు బాధ్యత వహిస్తూ ప్రకటన వెల్లడించలేదు.

# 'గేట్‌వే ఆఫ్ ఇండియా' సమీపంలో పడవ కలకలం



**ముంబై, ఫిబ్రవరి 7:** ముంబైలోని గేట్‌వే ఆఫ్ ఇండియా సమీపంలోని అరేబియా సముద్రంలో అనుమానాస్పద పడవ కలకలం సృష్టించింది. కువైట్ నుంచి ముంబైకి చేరుకున్న ఈ పడవను మంగళవారం సాయంత్రం సముద్ర గస్తీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అందులో ఉన్న ముగ్గురిని కస్టడీలోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అయితే ఈ పడవలో ఎలాంటి ఆయుధాలు, అనుమానాస్పద పదార్థాలు లభించలేదు. ముగ్గురిని తమిళనాడులోని కన్యాకుమారికి చెందిన ఆంటోనీ, నిడిసో, డిటో, విజయ్ ఆంటోనీగా గుర్తించరు. మత్స్యకారులైన వీరు కువైట్‌లోని ఓ ఫిషింగ్ కంపెనీలో పనిచేస్తున్నట్లు విచారణలో తేలింది. యజమాని పని చేయించుకుని సరిగా జీతం చెల్లించకపోగా, చిత్రహింసలకు గురిచేసేవాడని ఆరోపించారు. తమ పాస్‌పోర్టులను ఇవ్వకపోవడంతో తప్పించుకునేందుకు యజమాని పడవను దొంగిలించినట్లు అంగీకరించారు. 12 రోజుల పాటు ప్రయాణించామని, రేషన్ ఖాళీ కావడంతో నాలుగు రోజులుగా ఆకలితో ఉన్నామని తెలిపారు. గస్తీని దాటుకుని కువైట్ పడవ ముంబై తీరానికి ఎలా వచ్చిందన్న దానిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటన సముద్ర భద్రతపై ఆందోళన కలిగిస్తోంది. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. 2008లో కొందరు పాక్ ఉగ్రవాదులు సముద్ర మార్గం ద్వారా ముంబైలోకి ప్రవేశించి మారణహోమానికి పాల్పడిన విషయం విదితమే.

# ఆస్ట్రేలియా పార్లమెంటులో భగవద్గీతపై ప్రమాణం




## చరిత్ర సృష్టించిన సెనెటర్

**కాన్‌బరీ,ఫిబ్రవరి 7:** బ్రిటన్ పార్లమెంట్‌లో ప్రధాని రిషి సునాక్ భగవద్గీతపై ప్రమాణం చేయడం భారతీయులకు ఎంతో గర్వంగా అనిపించింది. వలసపాలనతో మనదేశాన్ని పాలించిన ఆంగ్లేయుల దేశంలో మన భారత సంతతి వ్యక్తి రిషిసునాక్ ప్రధాని కావడం, మన హిందుమత గ్రంథం భగవద్గీతపై ప్రమాణం చేయడం ప్రతి భారతీయునికి భావోద్వేగానికి గురిచేసింది. అలా అందరి దృష్టిని ఆకర్షించాడు రిషి సునాక్ .మళ్లీ అదే తరహాలో ఆస్ట్రేలియా పార్లమెంటులో మరో చారిత్రక ఘట్టం ఆవిష్కృతమయ్యింది. అంతే కాకుండా ఆస్ట్రేలియన్ పార్లమెంట్ చరిత్రలో తొలిసారి ఓ చారిత్రక ఘట్టానికి వేదికయ్యింది. భారత సంతతికి చెందిన బారిస్టర్ వరుణ్ ఘోష్ ఆస్ట్రేలియా పార్లమెంటు సాక్షిగా భగవద్గీతపై ప్రమాణం చేశారు.ఆస్ట్రేలియన్ పార్లమెంట్ చరిత్రలో సాధించిన తొలిసభ్యుడిగా చరిత్ర సృష్టించారు. హిందువుల పవిత్ర గ్రంథం భగవద్గీత. ఇప్పటికీ మన కోర్టుల్లో దీనిపై ప్రమాణం చేస్తారు. మన చట్టసభల్లో భగవంతుని సాక్షిగా,మనస్సాక్షిగా మన ప్రజా ప్రతినిధులు ప్రమాణం చేస్తారు. కానీ, ఆస్ట్రేలియన్ పార్లమెంట్‌లో మన పవిత్ర గ్రంథంపై భారతీయ సంతతికి చెందిన సేనెటర్ ప్రమాణం చేసి తొలి ఆస్ట్రేలియన్ సెనెటర్‌గా చరిత్ర సృష్టించారు.

# గాడిద, బండి, వంకాయ్, వాష్ బేసిన్..

## పాక్ ఎన్నికల్లో విచిత్ర గుర్తులు!



**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 7:** పాక్ ఎన్నికలను ప్రపంచమంతా ఆసక్తికరంగా చూస్తోంది. ఈ ఎన్నికల్లో మూడుసార్లు ప్రధానిగా పనిచేసిన నవాజ్ షరీఫ్ తిరిగి ప్రధాని రేసులో ముందున్నారు. షాబాజ్ ప్రభుత్వంలో విదేశాంగ మంత్రిగా పనిచేసిన బిలావల్ భుట్టో కూడా ప్రధాని పదవికి పోటీపడుతున్నారు. కాగా ఎన్నికల కోసం కమిషన్ జారీచేసిన విచిత్రమైన ఎన్నికలగుర్తులుఏవో ఇప్పుడు తెలుసు కుందాం. మొబైల్ ఫోన్ ఛార్జర్, సిమ్‌కార్డ్, గాడిద బండి, వంకాయ్, బూట్లు, బాటిల్, వాష్ బేసిన్, నెయిల్ కట్టర్, స్క్రూ, స్పూన్, తవా, షటిల్ కాక్ ఇవన్నీ ఎన్నికల సంఘం అభ్యర్థులకు కేటాయించిన గుర్తులే. మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ మద్దతుదారు అమీర్ మొఘల్ వంకాయ్ ఎన్నికల గుర్తును పొందారు. ఎన్నికల సంఘం ఉద్దేశపూర్వకంగా తమకు అవమానకరమైన, విచిత్రమైన ఎన్నికల గుర్తులను కేటాయించిందని పలువురు అభ్యర్థులు ఆరోపించారు.

పాకిస్థాన్‌లో ఓటింగ్ కోసం 26 కోట్ల బ్యాలెట్ పేపర్లను ప్రింట్ చేశారు. పాక్‌లోని మొత్తం 22 కోట్ల జనాభాలో 12.69 కోట్లమంది ఓటర్లు నూతన ప్రభుత్వాన్ని ఎన్నుకోనున్నారు.నవాజ్ షరీఫ్, బిలావల్ భుట్టో, ఇమ్రాన్ ఖాన్ ఈముగ్గురూ పాక్ రాజకీ యాల్లో కీలక పాత్ర పోషించారు. వీరికి చెందిన పాకిస్థాన్ ముస్లిం లీగ్-నవాజ్, పాకిస్థాన్- తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్, పాకిస్థాన్ పార్టీ పీపుల్స్ పార్టీ అభ్యర్థుల మధ్యే గట్టి పోటీ ఉండనుంది.

# యూసిసిపై ఎంఐఎం చీఫ్ కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:** ఉత్తరాఖండ్ ప్రభుత్వం తాజాగా అక్కడి అసెంబ్లీలో ప్రవేశపెట్టిన యూనిఫాం సివిల్‌కోడ్ పూర్తిగా హిందూ కోడ్ అని ఎంఐఎం అధినేత, ఎంపి అసదుద్దీన్ ఒవైసీ అభివర్ణించారు. ఈ విషయమై బుధవారం ఢిల్లీలో ఆయన స్పందించారు. హిందువుల కోడ్ అయిన యూసిసిని ముస్లింలతో పాటు ఇతర మతాల వాళ్లకు వర్తింపచేస్తున్నారని ఒవైసీ మండిపడ్డారు. కోడ్‌లో హిందూ అవిభక్త ఫ్యామిలీను ఎందుకు ముట్టుకోలేదని ప్రశ్నించారు. ఇతర మతాలవాళ్ల సంప్రదాయాలను ముస్లింలు ఆచరించాలని చట్టంలో పేర్కొనడం ప్రాథమిక హక్కుల ఉల్లంఘన కిందకే వస్తుందన్నారు. రాజ్యాంగం ప్రకారం తమకు తమ మతాచారాలను ఆచరించే హక్కు ఉందని గుర్తు చేశారు. ఉత్తరాఖండ్ రాష్ట్రం దివాళా తీసే పరిస్థితుల్లో ఉన్నప్పుడు సిఎం పుష్కర్‌సింగ్ యూసిసి బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టి సమస్యను పక్కదారి పట్టించడంపై ఒవైసీ విమర్శలు గుప్పించారు.

# కేజ్రీవాల్‌కు కోర్టు సమన్లు

## మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:** మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు ఢిల్లీ కోర్టు సమన్లు జారీ చేసింది. ఈ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఇచ్చిన నోటీసులకు సిఎం స్పందించకపోవడంతో దర్యాప్తు సంస్థ కోర్టును ఆశ్రయించింది. కేజ్రీవాల్ విచారణకు సహకరించడం లేదంటూ రౌస్ అవెన్యూ సిబిఐ ప్రత్యేక కోర్టులో ఇడి ఫిర్యాదు చేసింది. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం సిఎంకు సమన్లు ఇచ్చింది. ఫిబ్రవరి 17న ఆయన వ్యక్తిగతంగా కోర్టు ఎదుట హాజరుకావాలని ఆదేశించింది. మరోవైపు, కేజ్రీవాల్‌కు ఢిల్లీ కోర్టు సమన్లు ఇవ్వడంపై ఆప్ స్పందించింది. న్యాయస్థానం జారీ చేసిన ఆర్డర్‌ను అధ్యయనం చేస్తున్నామని, అందుకు తగినవిధంగా చర్యలు తీసుకుంటామని ఆప్ నేత జాస్మిన్ షా తెలిపారు. ఈ కేసులో ఇడి ఇప్పటికే అయిదు సార్లు కేజ్రీవాల్‌కు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. తొలుత నవంబరు 2న, ఆ తర్వాత డిసెంబరు 21, జనవరి 3, జనవరి 18న, ఫిబ్రవరి 2న తమ ఎదుట విచారణకు హాజరు కావాలని ఆదేశించింది. కానీ, వివిధ కారణాలు చూపి ఆయన వాటిని తిరస్కరించారు. ఇవి చట్టవిరుద్ధమని, రాజకీయ కుట్రలో భాగంగానే తనను విచారణకు పిలుస్తున్నారని కేంద్రాన్ని దుయ్యబట్టారు.

కాగా, మద్యం కుంభకోణం కేసులో ఇప్పటికే సిబిఐ కేజ్రీవాల్‌ను విచారించింది. గతేడాది ఏప్రిల్‌లో ఆయనను 9 గంటల పాటు ప్రశ్నించారు. ఇప్పుడు ఇడి నమోదు చేసిన కేసులోనూ ఆయనకు సమన్లు అందాయి. ఇక, ఇదే కేసులో ఢిల్లీ మాజీ డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియా, ఆప్ ఎంపి సంజయ్‌సింగ్ అరెస్టయి జైల్లో ఉన్నారు.

# అమెరికాలో మూత పడుతున్న బ్యాంకులు

## ఒక్కనెలలోనే139 బ్యాంకులు క్లోజ్!

**వాషింగ్టన్, ఫిబ్రవరి 7:** అగ్రరాజ్యం అమెరికాలో రికార్డు స్థాయిలో బ్యాంకులు మూత పడుతున్నాయి. అక్కడి బ్యాంకులు గతనెలలో ఒక్క వారంలో 37 బ్యాంచ్‌లను మూసివేయడానికి అనుమతిని కోరాయి. మూసేస్తున్న బ్యాంచ్‌లలో మూడింట రెండువంతుల బ్యాంక్ ఆఫ్ అమెరికా, టీడీబ్యాంక్, కీ బ్యాంక్ శాఖలే ఉన్నాయి. అమెరికాలో బ్రాంచ్‌లను మూసేస్తున్నబ్యాంకుల్లో బ్యాంక్ ఆఫ్ అమెరికా ముందు వరుసలో నిలిచింది. ఇది గత సంవత్సరం దాదాపు 160 శాఖలను మూసేసింది. మొదటి నెలలోనే 30 బ్రాంచ్‌లు మూసేస్తున్నట్లు ఇప్పటికే ప్రకటించింది. ఈధోరణి ఇంతటితో తగ్గేలా కనిపించడం లేదు. యూఎస్ బ్యాంకుల నియంత్రణ సంస్థ 'ఆఫీస్ ఆఫ్ దకంప్ట్రోలర్ ఆఫ్ ద కరెన్సీ' నుంచి సమాచారం ఆధారంగా జనవరి 21నుంచి 27 వ తేదీ వరకు మూతబడిన బ్యాంకు బ్రాంచ్‌ల వివరాలను డైలీ ఈమెయిల్ కథనం పేర్కొంది. అమెరికాలో ఏదైనా బ్యాంక్ బ్రాంచ్‌ను మూసివేయాలనుకున్నా లేదా కొత్తది ఏర్పాటు చేయాలనుకున్నా ఓసీసీ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంటుంది.యూఎస్ బ్యాంకుల నియంత్రణ సంస్థప్రకారం ..గత జనవరి నెలలో మొత్తం 139 మంది షెడ్యూల్డ్ బ్యాంక్ బ్రాంచ్‌లు శాశ్వతంగామూతపడ్డాయి. 2023లో నెలవారీ సగటు కంటే ఇది అధికం. మరో వారంలో 41 శాఖలు మూసివేస్తామని అమెరికా బ్యాంకులు గత నెలలోనే ప్రకటించాయి.

# ఆ విమానం డోర్‌కు నాలుగు బోల్టులు లేవు



## బాంబు పేల్చిన బోయింగ్

**వాషింగ్టన్, ఫిబ్రవరి 7:** గాల్లో ఉండగా విమానం డోర్ ప్లగ్ ఊడిపోయి ప్రయాణికులకు ముచ్చెమటలు పట్టించిన అలాస్కా ఎయిర్‌లైన్స్ ఘటనలో కళ్లుబైర్లు కమ్మే నిజాలు బయటకొచ్చాయి. ప్రమాదానికి కారణమైన డోర్‌కు ఏకంగా నాలుగు బోల్టులు లేవని ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఒక రిపోర్టుకు సమాధానంగా బోయింగ్ ఈ విషయాన్ని బహిర్గతం చేసింది. జరిగిన దానికి తాము పూర్తిగా బాధ్యత వహిస్తామని పేర్కొంది. ఈ మేరకు బోయింగ్ సిఇఒ డేవ్ చల్హౌన్ ఒక ప్రకటన విడుదల చేశారు. 'మా ఫ్యాక్టరీ నుంచి బయటకు వచ్చిన విమానాల్లో ఇటువంటి ఘటనలు కచ్చితంగా జరగకూడదు. మేము మా వినియోగదారులు, వారి ప్రయాణికుల కోసం అత్యుత్తమ ఉత్పత్తులను తయారు చేస్తాయి. సంస్థ ఉత్పత్తుల్లో నాణ్యతను మరింత బలోపేతం చేసేందుకు సమగ్ర ప్రణాళికను అమలుచేస్తున్నాం' అని పేర్కొన్నారు. అమెరికా నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డ్ (ఎన్‌టిఎస్‌బి) దర్యాప్తు నివేదిక విడుదల చేసింది. ఆప్షనల్ ఎగ్జిట్ ద్వారం వద్ద అమర్చిన ప్యానల్‌లో నాలుగు బోల్టులు అమర్చలేదని తేల్చారు. ఇది చాలా తీవ్రమైన తప్పు అని ఎఫ్‌ఎఎను పర్యవేక్షించే ప్రతినిధి రిక్ లార్సెన్ ఆందోళన వ్యక్తం చేశారు. రీఇన్‌స్టాల్ సమయంలో ఈ తప్పు జరిగినట్లు గుర్తించారు. ఆ డోర్ ప్లగ్‌ను స్పిరిట్ ఏరోసిస్టమ్స్ అనే సంస్థ తయారు చేసింది. గతంలో ఇది బోయింగ్ అనుబంధ సంస్థ.

మలేషియాలోని ప్లాంట్‌లో దీనిని తయారు చేసి అమెరికాకు ఎగుమతి చేశారు. జనవరి మొదటి వారంలో అలాస్కా ఎయిర్‌లైన్స్‌కుచెందిన బోయింగ్ 737 మ్యాక్స్ 9రకం విమానం 177 మంది ప్రయాణికులతో గాల్లో ఉండగా, డోర్ ప్లగ్ ఊడిపోయింది. పోర్ట్ ల్యాండ్‌నుంచి ఒంటారియోకు బయల్దేరిన విమానాన్నిఅత్యవసర ల్యాండింగ్ చేశారు. ఈ ఘటన తర్వాత అమెరికా ఎఫ్‌ఎఎ బోయింగ్ భద్రతా ప్రమాణాలపై పూర్తిస్థాయిలో దృష్టిసారించింది. చాలా విమానాల్లో తనిఖీలు నిర్వహించి పలు లోపాలను గుర్తించింది. భారత్‌లో కూడా ఈ రకం విమానాలపై డిజిసిఎ దృష్టి సారించింది.

# ఉద్యోగుల సమ్మెతో వందలాది లుఫ్తాన్సా విమానాలు రద్దు



**బెర్లిన్, ఫిబ్రవరి 7:** జర్మనీ గ్రౌండ్ సమ్మెకు దిగడంతో లుఫ్తాన్సాకు చెందిన వందలాది విమానాలు రద్దుయ్యాయి. జర్మనీకి చెందిన ప్రముఖ విమానయాన సంస్థలు లుఫ్తాన్సాకు సమ్మె దెబ్బ తలిగింది. తమ డిమాండ్ల సాధనకు జర్మనీలోని ఐదు విమనాశ్రయాల్లోని గ్రౌండ్ స్టాఫ్ సమ్మెకుదిగడంతో వందలాది విమానాలను ఆ సంస్థ రద్దు చేయల్సి వచ్చింది చెక్-ఇన్, ఎయిర్ క్రాఫ్ట్ హ్యాండ్లింగ్, మెయింటెయినెన్స్, సరకు రవాణా సిబ్బంది ఒక రోజు సమ్మెకు దిగడంతో ఈ పరిస్థితి తలెత్తింది. దీని ప్రభావం సుమారు లక్షమంది ప్రయాణికులపై పడినట్లు అంచనా వేస్తున్నారు. జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్, మ్యూనిచ్, బెర్లిన్, డ్యూసెల్డార్ఫ్, హ్యాంబర్గ్ విమానాశ్రయాల్లో పనిచేసే గ్రౌండ్ స్టాఫ్ బుధవారం ఉదయం 4గంటల నుంచి 27 గంటలపాటు సమ్మెకు దిగారు. వేతనాల పెంపు కోరుతూ యూనియన్ నేతృత్వంలో 25వేల మంది ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో ప్రయాణికులకు ఉచితంగా రీబుక్ చేసుకునే సదుపాయాన్ని లుఫ్తాన్సా కల్పించింది. దేశీయ విమనాల్లో ప్రయాణించేవారు తమ టికెట్లను రైల్ వోచర్లుగా మార్చుకునే వెసులుబాటును ఇచ్చింది. ఒక్క ఫాంక్‌ఫర్ట్‌లోనే 600 విమానాలు రాకపోకల్లో 80-90శాతం రద్దు చేసినట్లు సంస్థ తెలిపింది. జర్మనీలో ఈ తరహా సమ్మెలు నిత్యకృత్యం కావడంతో ప్రయాణికులు తరచూ ఇబ్బందులు పడుతున్నారు.

# ఫుడ్ పాయిజన్

## రెండు వేల మందికి అస్వస్థత

**ముంబై, ఫిబ్రవరి 7:** కలుషిత ఆహారం తీసుకోవడంతో దాదాపు రెండు వేల మంది అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటన మహారాష్ట్రలో బుధవారం చోటు చేసుకొంది. వివరాల్లోకి వెళితే, నాందేడ్ జిల్లాలోని ఓ గ్రామంలో మతపరమైన కార్యక్రమం జరిగింది. ఇందులో వేలాదిమంది పాల్గొన్నారు. అక్కడ ఏర్పాటు చేసిన భోజనం తిన్న కొందరు అస్వస్థతకు గురయ్యారు. వాంతులు, విరేచనాలతో నీరసించారు. తొలుత 150 మందిని జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆ తర్వాత వందల మంది ఫుడ్ పాయిజన్‌తో ఆసుపత్రిలో చేరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కాకుండా 870 మంది ఇదే సమస్యతో బాధపడుతున్నట్లు తెలుస్తోంది. దీంతో రోగుల కోసం అదనంగా పడకలను ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు.

ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదు. ప్రస్తుతం ఆసుపత్రిలో చేరిన వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు పేర్కొన్నారు. ఎక్కువ మందిలో ఈ లక్షణాలు కనిపించడంతో రోగుల నుంచి నమూనాలు సేకరించారు. ప్రభావిత గ్రామాల్లో సర్వే కోసం ఐదు వైద్య బృందాలను నియమించారు. వీటితో పాటు రెస్పాన్స్ టీమ్‌ను కూడా అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.

# ఇండియా కూటమికి మరో షాక్

## ఎన్డీఎలో చేరనున్న మరో పార్టీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:** ఇండియా కూటమి నుంచి మరో పార్టీ తెగదెంపులు చేసుకునేందుకు సిద్ధమైంది. ఉత్తరప్రదేశ్‌లోని రాష్ట్రీయ లోక్‌దళ్ పార్టీ ప్రస్తుతం ఇండియా కూటమిలో ఉండగా ఆ పార్టీకి బిజెపి వైపు నుంచి ఆఫర్ వచ్చినట్లు తెలుస్తోంది. అయితే ఇప్పటికే ఇండియా కూటమిలో ఉందో లేదో క్లారిటీ లేని సమాజ్ వాది పార్టీతో ఇటీవలె రాష్ట్రీయ లోక్‌దళ్ పార్టీ సరికొత్త పొత్తును ప్రకటించింది. ఈ క్రమంలోనే రాష్ట్రీయ లోక్‌దళ్‌తో పొత్తు కోసం బిజెపి ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ఇందులో భాగంగానే ఆ పార్టీకి భారీగా సీట్లు ఆఫర్ ఇచ్చినట్లు తెలుస్తోంది. జాట్‌లు, దక్షిణ ఉత్తరప్రదేశ్‌లోని రైతుల్లో మంచి పట్టున్న రాష్ట్రీయ లోక్‌దళ్, ఆర్ఎల్‌డితో పొత్తు పెట్టుకోవడం ద్వారా దేశంలోనే అత్యధిక లోక్‌సభ స్థానాలు ఉన్న ఉత్తరప్రదేశ్‌లో అత్యధిక సీట్లు సాధించాలని బిజెపి లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్రమంలోనే ఆర్ఎల్‌డిని ఎన్డీఎలో కలుపుకోవాలని భావిస్తోంది. ఈ క్రమంలోనే 5న పార్లమెంటు స్థానాలతో పాటు 2 మంత్రిపదవులను ఆఫర్ చేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఆర్ఎల్‌డి నేషనల్ ఛైర్మన్ జయంత్ చౌదరిని కాక పడుతోందని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. దీని వల్ల యుపిలో సమాజ్ వాదితో దోస్తి వదిలేసి తమ వైపు జయంత్‌చౌదరి వస్తారని బిజెపి ఆశలు పెట్టుకుంది. అయితే యుపిలో ఆర్ఎల్‌డి, సమాజ్‌వాది పార్టీ చాలాకాలంగా పొత్తులో ఉన్నాయి. ఆ రెండు పార్టీలు ఇప్పటివరకు ఇండియా కూటమిలో ఉండగా గత నెలలోనే ఇండియా కూటమి కాకుండా వేరుగా పొత్తు పెట్టుకోవాలని నిర్ణయించాయి. ఈ క్రమంలోనే ఈ 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఆర్ఎల్‌డికి 7 లోక్‌సభ స్థానాలు ఇచ్చేందుకు సమాజ్‌వాది పార్టీ నిర్ణయించినట్లు సమాచారం. జనవరి 19వ తేదీన సమాజ్‌వాది పార్టీ, రాష్ట్రీయ లోక్‌దళ్ పొత్తును ప్రకటించాయి. అయితే ఆర్ఎల్‌డికి ఈ ఎన్నికల్లో 2 లోక్‌సభ స్థానాలు, ఒక రాజ్యసభ స్థానంతోపాటు యుపిలో అధికారంలో ఉన్న యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వంలో రెండు మంత్రి పదవులు ఇచ్చేందుకు బిజెపి ఆఫర్ ఇచ్చినట్లు సమాచారం. అయితే వీటికి అదనంగా కనీసం 3 లోక్‌సభ స్థానాలు, మరొక కేంద్రమంత్రి పదవి కావాలని ఆర్ఎల్‌డి పార్టీ డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. దీంతోపాటు మాజీ ప్రధాని, యుపి మాజీ సిఎం చరణ్‌సింగ్‌కు మరణానంతరం భారతరత్న ఇవ్వాలని మరో డిమాండ్‌ను తెరపైకి తీసుకువస్తోంది. ప్రస్తుతం ఆర్ఎల్‌డి నేషనల్ ఛైర్మన్‌గా ఉన్న జయంత్ చౌదరి రాజ్యసభ సభ్యుడు కాగా మాజీ ప్రధాని చరణ్‌సింగ్ మనవడు కూడా కావడం గమనార్హం.

# కేంద్ర నిధులు రాబట్టేందుకు ఢిల్లీలో కర్ణాటక సర్కారు ధర్నా

**బెంగళూరు,ఫిబ్రవరి 7,ప్రభాతవార్త ప్రతినిధి :** కర్ణాటక ప్రతీ సంవత్సరం కేంద్రసర్కారు పెద్దఎత్తున పన్నులు చెల్లిస్తున్నా కూడా కర్ణాటకకు నిధుల విడుదల్లో పక్షపాతం చూపుతుందని ఆరోపిస్తూ కర్ణాటక ప్రభుత్వం సిఎం నాయకత్వంలో ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద బుధవారం ధర్నా నిర్వహించింది.దీంట్లో పాలకపక్షానికి చెందిన మంత్రులతో పాటు 136మంది శాసన సభ్యులు రాజ్యసభలోక్‌సభ సభ్యులు విధాన పరిషత్ సభ్యులు పాల్గొన్నారు.సిఎం సిద్ధరామయ్య సభలో మాట్లాడుతూ కర్ణాటకకు గత అయిదు సంవత్సరాల్లో న్యాయంగా రావాల్సిన నిధుల్లో భారీగా కోతపడిందని సుమారు 1.87 లక్షలకోట్ల రూపాయలు రావాల్సి ఉందని చెప్పారు. నిరుడు కేంద్ర బడ్జెట్‌లో అప్పర్‌భద్రా ప్రాజెక్ట్ ఆధునికీకరణకు 5300కోట్లు ప్రకటించి ఇంతవరకు ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదని చెప్పారు.స్పెషల్‌గ్రాంట్స్ కింద మరో 6500కోట్లు ప్రకటించి వాటిని కూడా మంజూరు చేయలేదని అన్నారు.ఏటా కర్ణాటక నుంచి సర్‌చార్జీ,సెస్,జీఎస్టీ ఇతర పన్నుల కింద నాలుగులక్షల 38వేలకోట్ల రూపాయలను చెల్లిస్తున్నా కూడా కర్ణాటకకు నిధుల పంచేందుకు కేంద్రం పక్షపాతం చూపుతోందని ఆరోపించారు. నన్న తెరిగె, నన్న హక్కు (నాపన్నులు, నాహక్కు) ఆందోళనగా మా ప్రతిఘటన కొనసాగిస్తామని చెప్పారు.2018లో 28లక్షల కోట్లు బడ్జెట్ ప్రవేశపెట్టి ఆనాడు కర్ణాటకకు 50వేలకోట్లను వాటాగా కేటాయించారు. తాజాగా 48లక్షల కోట్లు బడ్జెట్ ప్రకటించి అదే 50250కోట్లు కేటాయించారు.వాస్తవంగా మేము పెద్ద ఎత్తున పన్నులు చెల్లిస్తే నిధులు మాత్రం అరకొరగా ఇచ్చారని ఆరోపించారు.ఈ పక్షపాతాన్ని సహించలేకనే ఇవ్వాళ ఢిల్లీలో ధర్నా చేశామన్నారు. సభలో ఉపముఖ్యమంత్రి డికె.శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



బుధవారం కొండాపూర్‌లో శిక్షణ పొందిన కానిస్టేబుళ్ల గౌరవ వందనం స్వీకరిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

# ఆర్టీసిని లాభాల బాట పట్టిద్దాం

## కొండాపూర్‌లో ఘనంగా ఆర్‌టిసి కానిస్టేబుళ్ల పాసింగ్ అవుట్ పెరేడ్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ (గచ్చిబౌలి), ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** టిఎస్‌ఆర్‌టిసిని లాభాల బాట పట్టించేందుకు సంస్థలోని ప్రతి వ్యక్తి సహకరించాలని, ప్రజలు ప్రజారవాణా వ్యవస్థ ఆర్‌టిసిని ఉపయోగించుకోవాలని తెలంగాణ రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. టిఎస్‌ఆర్‌టిసికి చెందిన 82మంది కానిస్టేబుళ్ల శిక్షణా ముగింపు సందర్భంగా కొండాపూర్ టిఎస్‌ఎస్‌పి బెటా లియన్‌లో బుధవారం పాసింగ్ అవుట్ పరేడ్‌ను నిర్వహించారు. కారుణ్య నియామకం ద్వారా టిఎస్‌ఆర్‌టిసిలో 83మంది కానిస్టేబుళ్ల నియామకం జరుగగా, వారికి కొండాపూర్ బెటాలియన్‌లో శిక్షణ అందజేశారు. శిక్షణ పూర్తి చేసుకున్న కానిస్టేబుళ్ల పాసింగ్ అవుట్ పరేడ్‌ను బెటాలియన్ కమాండెంట్ సన్నీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి టిఎస్‌ఆర్‌టిసి ఎండి విసి.సజ్జనార్‌తో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కానిస్టేబుళ్ల మార్చ్‌ఫాస్ట్, ఎరోబిక్ విన్యాసాలతో ఆకట్టుకున్నారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కొత్తగా విధుల్లో చేరుతున్న కానిస్టేబుళ్లకు అభినందనలు తెలుపుతూ, విధుల్లో నిబద్దతతో పనిచేయాలని సూచించారు. సంస్థలోని 50వేల మంది సిబ్బందిని, బస్సులను కాపాడాల్సిన బాధ్యత సంస్థలోని ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రాబోయే రోజుల్లో ఆర్‌టిసిని మరింత ముందుకు తీసుకువెళ్లి, లాభాల బాటపట్టే విధంగా కృషి చేయాలన్నారు. ఆర్‌టిసి ఎండి విసి.సజ్జనార్ మాట్లాడుతూ సంస్థలో చేరిన కొత్త రక్తంతో ఆర్‌టిసి అభివ ృద్ధి పథంలో పయని స్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కొండాపూర్ బెటాలియన్‌లో టిఎస్ ఆర్‌టిసి కానిస్టేబుళ్లకు శిక్షణ అందించినందుకు టిఎస్‌ఎస్‌పి అదనపు డిజిపి స్వాతిలక్రా, కమాండెంట్ సన్నీలకు క ృతజ్ఞ తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌ఆర్ టిసి, టిఎస్‌ఎస్‌పి అధికారులు క్రిష్ణకాంత్, కె.సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# మేడారం జాతరకు ఆన్‌లైన్‌లో మొక్కులు

## మీ సేవ, పోస్టాఫీసు, టీయాప్ ఫోలియో ద్వారా బుకింగ్

## జాతరకు వెళ్లలేని భక్తులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలి : మంత్రి కొండా సురేఖ



**హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** మేడారం జాతరకు వెళ్లలేని భక్తులు సమక్క సారలమ్మలకు నిలువెత్తు బంగారం (బెల్లం) సమర్పించుకునే సదుపాయాన్ని రాష్ట్ర దేవాదాయ శాఖ కల్పించింది. మీ సేవ, పోస్టాఫీసు, టీయాప్ ఫోలియో ద్వారా బుక్ చేసుకునే అవకాశం కల్పించింది. భక్తులు వారి బరువు ప్రకారం కిలోకు రూ.60 చొప్పున చెల్లించి నిలువెత్తు బంగారం సమర్పణ సేవను బుక్ చేసుకోవచ్చు. జాతరకు వెళ్లలేని భక్తులు తమ నిలువెత్తు బంగారాన్ని అమ్మవారి గద్దెల వద్ద సమర్పించే సేవలను బుధవారం సచివాలయంలోని తన కార్యాలయంలో మంత్రి కొండా సురేఖ ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి తన మనవడు కొండా మురళీకృష్ణ పేరుతో మీ సేవ వెబ్‌సైట్‌లో నమోదు చేసి బరువు ప్రకారం డబ్బులు చెల్లించి అమ్మవారి గద్దెల వద్ద నిలువెత్తు బంగారాన్ని సమర్పించే సౌకర్యాన్ని పొందారు. ఈసందర్భంగా మంత్రి కొండా మాట్లాడుతూ ఐటి శాఖ సహకారంతో దేవాదాయ శాఖ అమలు చేస్తున్న ఈ సేవలు బుధవారం నుంచే అమలులోకి వస్తాయన్నారు. రాష్ట్రంలోని దాదాపు 5 వేల మీ సేవ సెంటర్లు, దేశంలోని దాదాపు 1.5 లక్షల పోస్టల్ కేంద్రాలు ఈ సేవలను అందిస్తాయని వెల్లడించారు. సంవత్సరం పొడవునా దేవాదాయ శాఖ బంగారం సమర్పణ సేవలను అందిస్తుందనీ, బంగారం సమర్పణతో పాటు అమ్మవారి ప్రసాదం కావాలనుకునే వారు కూడా పోస్టల్ శాఖ, టీ యాప్, మీ సేవా కేంద్రాల ద్వారా డబ్బులు చెల్లించినట్లయితే కొరియర్ ద్వారా ప్రసాదం అందుతుందని మంత్రి సురేఖ వెల్లడించారు.

**వసంత పంచమి ఉత్సవాలకు మంత్రి కొండా**

బాసర జ్ఞాన సరస్వతీ దేవి జన్మదినోత్సవమైన వసంత పంచమి మహోత్సవాన్ని పురస్కరించుకుని మంత్రి కొండా సురేఖ ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. ఈమేరకు ఆలయ ఈవో విజయరామారావు, ఏఈవో సుదర్శన్, ఆలయ చైర్మన్ శరత్ పాఠక్‌తో పాటు వేద పండితులు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. కాగా, బాసరలో ఈనెల 12 నుంచి 14 వరకు వసంత పంచమి ఉత్సవాలను వైభవోపేతంగా నిర్వహించేందుకు దేవాదాయ శాఖ ఏర్పాట్లు చేస్తున్నది.

## ట్రాన్స్‌జెండర్ల సమస్యలు పరిష్కరించండి:జస్టిస్ శ్యాంకోషీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** అడుగడుగునా వివక్షకు గురవుతున్న ట్రాన్స్‌జెండర్లకు నిత్య జీవితంలో ఎదురవుతున్న సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని హైకోర్టు న్యాయమూర్తి, హైకోర్టు లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ జస్టిస్ పి శ్యాంకోషీ ఆదేశించారు. హైకోర్టు న్యాయసేవల సంస్థ అధ్వర్యంలో ట్రాన్ స్జెండర్ల సమస్యలపై బుధవారం నిర్వహించిన సమావేశంలో జస్టిస్ శ్యాంకోషీ మాట్లాడారు. పని ప్రదేశాలు, విద్యాసంస్థలు తదితర ప్రాంతాలలో వివక్ష, హింసకు గురవుతున్నారని తెలిపారు. ఆరోగ్యపరంగా తలెత్తుతున్న ఇబ్బందులకు న్యాయసేవల సంస్థ ఆధ్వర్యంలో సహకారం అందించాలని కోరారు.నైపుణ్యాభివృద్ధి పరంగా శిక్షణ అందిస్తే వారు స్వతంత్రంగా బతికే పరిస్థితులు ఏర్పడతాయని సూచించారు. ట్రాన్స్‌జెండర్ల వేధించేవారిపై కేసులు నమోదు చేయాలని జస్టిస్ కోషీ ఆదేశించారు. ఈ సమావేశంలో హైకోర్టు న్యాయసేవల కేంద్రం సభ్య కార్యదర్శి ఎస్ గోవర్ధనరెడ్డితో పాటు పోలీస్ సంబందిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దాడికిపాల్పడితే రౌడీషీట్: సజ్జనార్

**హైదరాబాద్ (తార్నాక), ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** దుండగుల చేతిలో దాడికి గురైన కండక్టర్, డ్రైవర్లను బుధవారం తార్నాకలోని ఆర్టీసీ ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎండీ సజ్జనార్ మాట్లాడుతూ గాయపడిన కండక్టర్, డ్రైవర్‌కు ఆర్టీసీ పూర్తిగా అండగా ఉంటుందన్నారు.ఆర్టీసీ సిబ్బందిపై ఎవరైనా దౌర్జన్యం చేస్తే తీవ్రమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. దాడులను ఉపేక్షించేది లేదన్నారు. ఇక రౌడీ షీట్‌లు,కేసులు తెరుస్తామని ఎండీ హెచ్చరించారు. దుండగుల దాడిలో తీవ్ర గాయాలకు గురైన కండక్టర్ రమేష్‌కు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను ఆదేశించారు. ఫరూక్‌నగర్ డిపోకు చెందిన 8ఏ రూట్ బస్సులో విధులు నిర్వర్థిస్తున్న డ్రైవర్, కండక్టర్‌పై ఇద్దరు దుండగులు క్రికెట్ బ్యాట్‌తో విచక్షణా రహితంగా దాడి చేశారని చెప్పారు. టీఎస్‌ఆర్టీసీ సిబ్బంది ఈ నెల 4న ట్యాంక్ బండ్‌పై జరిగిన ఘటనలో కండక్టర్, డ్రైవర్ షేక్ అబ్దుల్‌కు గాయాలయ్యాయని ఎండీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీవోవో డా. రవీందర్, ఈడీలు కృష్ణకాంత్, వెంకటేశ్వర్లు, ఆసుపత్రి సూపరెండెంట్ డా. శైలజామూర్తి, అడ్మిన్‌స్ట్రేటీవ్ ఆఫీసర్ డా. శ్రీనివాస్, ఆసుపత్రి ఓఎస్‌డీ సైదిరెడి తదితరులు పాల్గొన్నారు.



బుధవారం గాయాలకు గురైన ఉద్యోగులను ఆర్టీసీ ఆసుపత్రిలో పరామర్శించిన ఎండీ సజ్జనార్


# షర్మిలపై జరుగుతున్న విషప్రచారంలో జగన్ హస్తం

## రాజశేఖర్‌రెడ్డి, కెవిపికి బహిరంగ క్షమాపణలు చెప్పాలి

## మేలు చేసిన వారిని మరిచిపోవడం జగన్ నైజం

## టిడిపి, జనసేన, బిజెపి కలిస్తే జగన్‌కు ప్రతిపక్షం కూడా దక్కదు

## మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాశరావు జగన్‌కు బహిరంగ లేఖ



**హైదరాబాద్ (సైఫాబాద్), ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** దివంగత నేత వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి ముద్దుబిడ్డ, ఎపిసిసి అధ్యక్షురాలు షర్మిలపై జరుగుతున్న విషప్రచారంలో ఎపి సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి హస్తం ఉందని ఇందుకు జగన్ సొంత మీడియాలో తాటికాయలంత అక్షరాలతో వస్తున్న వార్తలే అందుకు నిదర్శనమని మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాశరావు ఆరోపించారు. సొంత చెల్లెలైన షర్మిలపైన వస్తున్న సోషల్ మీడియాలో చేస్తున్న దుష్ప్రచారాన్ని తక్షణమే నిలిపివేయాలని లేకపోతే స్వర్గంలో ఉన్న రాజశేఖర్‌రెడ్డి ఆత్మక్షోభిస్తుందని ఆయన చెప్పారు. బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన జగన్‌కు బహిరంగ లేఖను విడుదల చేస్తూ మాట్లాడారు. రాజశేఖర్‌రెడ్డి పేరు చెప్పుకొని అధికారం, ఐశ్వర్యాన్ని అనుభవిస్తూ ఆయన ఆత్మ క్షోభించే విధంగా ప్రవర్తించరాదని జగన్‌కు ఆయన సూచించారు.జగన్ కష్టాల్లో, జైలులో ఉన్నప్పుడు తల్లి విజయమ్మ, సోదరి షర్మిల నిద్రాహారాలు మాని 24 గంటలు కష్టపడి పార్టీని, జగన్‌ను రక్షించారని ఈ విషయాన్ని రాష్ట్ర ప్రజలు, అభిమానులు మాత్రం మరిచిపోరన్నారు. మేలు చేసిన వారిని మరిచిపోవడం పదవి, ధనం, స్వార్థ ప్రయోజనాల కోసం తల్లిని, చెల్లిని, ఆప్తులను, వైఎస్ అభిమానులను దూరం చేసుకోవడమేనని ఇందుకు ఆనేక ఉదంతాలు ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. జగన్‌కు సంబంధించిన ఆనేక విషయాలను చక్కపెట్టిన సునీల్‌రెడ్డిని, ఆర్థికంగా ఎదగటానికి కారణమయిన గాలి జనార్థన్‌రెడ్డిని తనకు తెలియదని మీడియా సాక్షిగా ప్రకటించడం ఆయన పిరికి తనానికి నిదర్శమని గోనె చెప్పారు. ఇప్పటికైనా రాజశేఖర్‌రెడ్డికి, ఆయన ఆత్మ అయిన కెవిపి రామచంద్రరావుకు బహిరంగ క్షమాపణలు చెప్పి పాపపరిహారం చేసుకోవాలని జగన్‌కు ప్రకాశరావు సూచించారు. టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు, షర్మిల తదితరులు స్థానికులు కాదని పదే, పదే విమర్శలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, రాష్ట్ర మంత్రి రోజాకు చట్టాల గురించి ఏమి తెలియదని, రాజ్యసభ సభ్యులుగా ఎంపిక చేసిన ఆర్.కృష్ణయ్య, నిరంజన్‌రెడ్డి, పరిమళ్ తదితరులు, జగన్‌కు అనేక పట్టణాలు, నగరాల్లో నివాసాలు ఉన్నాయని ఆయన స్థానికుడా? అని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి, జనసేన, బిజెపి పొత్తు పెట్టుకుంటే వారిదే అధికారమని, జగన్‌కు ప్రతిపక్ష హోదా కూడా లభించదని ప్రకాశరావు హెచ్చరించారు.

# పరిశ్రమల స్థాపనకు హైదరాబాద్ బెస్ట్

## ఫార్మెన్స్ ఇంప్రెసివ్ ఎక్స్‌పీరియన్స్ సమ్మిట్‌లో మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు హైదరాబాద్ అనువైన ప్రాంతమని, పెట్టుబడులకు తమ ప్రభుత్వం సరళీకృత విధానాలను అమలు చేస్తోందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. బుధవారం టెలిపర్ ఫార్మెన్స్ ఇంప్రెసివ్ ఎక్స్‌పీరియన్స్ సమ్మిట్‌లో మంత్రి పాల్గొని ప్రసంగించారు. 1990 దశకంలో స్వర్గీయ పీవి ప్రధానిగా ఉన్నప్పుడు హైదరాబాద్‌లో ఐటీ ఇండస్ట్రీకి అంకురార్పణ చేశారని, ఆ ఆర్వాత 2014లో మరో పార్టీ ప్రభుత్వం, ఇప్పుడు తమ ప్రభుత్వం అధికారంలో ఉందని, అయినా ఐటీ, ఇండస్ట్రీ వృద్ధిరేటును కొనసాగిస్తామని తెలిపారు. ఈ సంస్కథకు చెందిన వ్యవస్థాపకులు, సీఈవో అనీస్‌ముక్కర్ తెలంగాణకు వచ్చి హైదరాబాద్‌లో పరిశ్రమలు పెట్టాలని కోరారు. ఇక్కడి అనుకూల వాతావరణం, మానవ వనరులు, మౌలిక వసతులు పుష్కలంగా ఉన్నాయన్నారు. రాష్ట్రంలో 165 ఇంజనీరింగ్ కాలేజీలు, స్కిల్ యూనివర్సిటీలు ఉన్నాయన్నారు. టాటా, మహీంద్రా కంపెనీలు స్కిల్ వర్సిటీ ఏర్పాటుకు ముందుకు వచ్చారని వెల్లడించారు. తెలంగాణలో గ్రామాల్లో కూడా ఇంటికో ఐటీ నిపుణుడు ఉన్నారని తెలిపారు. హైదరాబాద్ భౌగోళికంగా దేశానికి మధ్యలో ఉందన్నారు. ఏ మెట్రోపాలిటన్ నగరానికైనా రెండు గంటల్లో వెళ్లొచ్చని చెప్పారు. ఈ బడ్జెట్ సమావేశాల్లో ఐటీ, ఇండస్ట్రీ, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పాలసీలను రూపొందించన్నుట్లు తెలిపారు. జూన్‌లో హైదరాబాద్ వేదికగా ఇంటలిజెన్స్ గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తుఆన్నమని, ఈ సదస్సుకు ప్రపంచంలోని అన్ని ఏఐ కంపెనీలను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌ను ఏఐ టెక్నాలజీ హెడ్‌గా రూపొందించాలనేదే తమ లక్ష్యమని తెలిపారు.

## రమణాచారి సేవలను వినియోగించుకుంటాం:మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** పాలనాపరంగా విశ్రాంత సీనియర్ ఐఏఎస్ అధికారి డాక్టర్ కె.వి.రమణాచారి సేవలను రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వినియోగించుకుంటామని రాష్ట్ర ఐటి,పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు అన్నారు.ఇదే విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చర్చిస్తానని సభికుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. బుధవారం రాత్రి నల్లకుంటలోని శృంగేరి శంకర మఠంలో కిన్నెర ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో విశ్రాంత ఐఏఎస్ అధికారి, తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి 72వ జన్మదినోత్సవాలను పురస్కరించుకుని జరుగుతున్న హరికథా మహోత్సవాల ముగింపు సందర్భంగా డాక్టర్ కె.వి.రమణాచారి దంపతులను మంత్రి శ్రీధర్‌బాబు ఘనంగా సత్కరించి సత్కరించారు. నిర్వాహక సంస్థ అధినేత మద్దాళి రఘురామ్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో ప్రముఖ పారిశ్రామికవేత్త, అశ్వినిగ్రూప్ అధినేత అశ్విని సుబ్బారావు, సీనియర్ పాత్రికేయుడు వల్లీశ్వర్, ,శంకరమఠం శాఖాధిపతి కె.కృష్ణారావు, మహతి ఇన్‌ఫ్రా సర్వీసెస్ సంస్థ ఎండి వై.రవిశంకర్, శ్రీ డెవలప్పర్స్ ఎండి భోగరాజు మూర్తి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మదనపల్లికి చెందిన భాగవతారిణి గరిమెళ్ళ సత్యవతిచే 'సీతారామకల్యాణం' హరికథ గాన కార్యక్రమం జరిగింది. వయోలిన్‌పై ఎం.శశిభూషన్‌రావు, మృదంగంపై సుధాకర్ వాద్యసహకారాన్ని అందించారు.



విశ్రాంత సీనియర్ ఐఏఎస్ అధికారి డాక్టర్ కె.వి.రమణాచారి దంపతులను సత్కరిస్తున్న రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు

# సాంస్కృతిక వికాసానికి నృత్యోత్సవాలు

## రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటకశాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు

## కన్నులపండువగా యాదాద్రి నృత్యోత్సవం




సభలో ప్రసంగిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు, మామిడిహరికృష్ణ, కళాకృష్ణ, భారతి తదితర అతిథులు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** సనాతన భారతీయ సాంస్కృతిక వికాసానికి నృత్యోత్సవాలు ఎంతగానో తోడ్పడుతాయని తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటకశాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. జాతీయ స్థాయిలో యాదాద్రి నృత్యోత్సవాలకు ప్రభుత్వం తరఫున పూర్తి సహాయసహకారాలు అందిస్తామని ఆయన హామీనిచ్చారు. రవీంద్రభారతి ప్రధాన మందిరంలో రెండురోజులపాటు కన్నులపండువగా జరుగుతున్న యాదాద్రి నృత్యోత్సవాల రెండవరోజు మోహినీయట్టం, భరతనాట్యం, కూచిపూడి, ఒడిస్సీ శాస్త్రీయ నృత్యప్రదర్శనలు సంప్రదాయరీతిలో వైభవంగా సాగాయి. ప్రముఖ సాంస్కృతిక సంస్థ కళాకృతి నృత్యాలయ ఆధ్వర్యంలో సంస్థ వ్యవస్థాపకురాలు ఎం.భారతి నేతృత్వంలో ఈ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈనాటి ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావు శిఖరాయమానంగా ప్రదర్శింపబడిన మోహినీయట్టం కళాకారిణి భారతీ శివాజీని ఘనంగా సత్కరించి యాదాద్రి జీవన సాఫల్య పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఉత్సవాల సంచాలకుడు ఎం.భారతి మంత్రిని ఘనంగా సన్మానించారు. ఈనాటి నృత్యోత్సవంలో మాదవపెడ్డి మూర్తి బృందంచే కూచిపూడి, ఒడిస్సాకు చెందిన శ్వేతామహాపాత్రో బృందంచే ఒడిస్సీ, డా. పి.రమాదేవి బృందంచే అన్నమాచార్యకృతితో కూచిపూడి, కళాకృతి నృత్యాలయం బృందంచే కావడి చిందు, పేరిణి శివతాండవం నృత్యాలు అద్భుతం ప్రదర్శింపబడి ఆహుతులను మంత్రముగ్ధులను చేశాయి. ఈ మంత్రి జూపల్లి విశిష్ట అతిథులు కళాకృష్ణ, డా. ఎస్పీ భారతి, డా. వనజ ఉదయ్, కె.రాంబాబు, మామిడి హరికృష్ణ తదితరులతో కలిసి కళాకారులను ఘనంగా సత్కరించారు.

# షబ్ ఎ మెరాజ్‌కు ఐచ్ఛిక సెలవే

## రెండు రోజుల క్రితం సాధారణ సెలవుగా ప్రకటన: చివరి క్షణంలో మారుస్తూ ఉత్తర్వులు జారీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** షబ్ ఎ మెరాజ్ పర్వదినం నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం గురు వారం ఐచ్ఛిక సెలవునే కంటిన్యూ చేసింది. రెండు రోజుల క్రితం సాధారణ సెలవుగా మారుస్తూ సర్క్యులర్ ఇచ్చిన జీఏడి చివరి క్షణంలో ఆప్షనల్ హాలిడేగా మారుస్తూ నిర్ణయించింది.ప్రతి ఏటా ప్రభుత్వం ఇచ్చే వార్షిక సెలవుల జాబితాలో షబ్ ఎ మెరాజ్ పండుగ ఆప్షనల్ హాలిడేను రెండు రోజుల క్రితం సాధారణ సెలవుగా ప్రకటించింది.దీనిని సమీక్షించిన జీఏడి చివరిక్షణంలో ఆప్షనల్ హాలిడేగా నిర్ణయిస్తూ ఆదేశాలు వెల్లడించింది.

# తెలంగాణలో భూ ప్రకంపనలు

## రోడ్ల మీదకు పరుగులు పెట్టిన ప్రజలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో భూ ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. సంగారెడ్డి జిల్లాల న్యాల్‌కల్ మండల కేంద్రంలో మరోసారి భూకంపం సంభవించింది. 4 నుండి 5 సెకన్ల పాటు, భూ ప్రకంపనలు రావడంతో స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. మంగళవారం రాత్రి భారీ శబ్దంతో పాటు, విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఇళ్లలోని సామన్లు, కిటికీలు ఊగడంతో ప్రజలు ప్రాణ భయంతో రోడ్లు, వీధుల్లోకి పరుగులు తీశారు. ఈ సమయంలో వింత వింత శబ్దాలు వచ్చినట్లు ప్రజలు తెలిపారు. ఈ భూకంపం కారణంగా ఎలాంటి ప్రాణ, ఆస్థి నష్టం జరగ లేదని విపత్తు నిర్వహణ శాఖ వెల్లడించింది. కాగా కేవలం పది రోజుల వ్యవధిలో ఇదే ప్రాంతంలో భూ ప్రకంపనాలు చోటు చేసుకోవడం విశేషం. గత నెల 27వ తేదీన న్యాల్‌కల్, ముంగి గ్రామాల్లో భూ ప్రకంపనలు చోటు చేసుకన్నాయి. మళ్లీ ఇప్పుడు మరోసారి ప్రకంపనలు రావడంతో వల్ల ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.

# దరఖాస్తు చేసుకున్న 15 రోజుల్లో కిసాన్ క్రెడిట్ కార్డు

**హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** రైతులు దరఖాస్తు చేసుకున్న రెండు వారాలు లేక 15 రోజుల్లో వారికి కిసాన్ క్రెడిట్ కార్డును అందించాలని బ్యాంకులకు కేంద్రం స్పష్టం చేసింది. ఈ మేరకు దీనికి సంబంధించి బ్యాంకులకు కచ్చితమైన ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుత రబీ (యాసంగి) సీజనులో విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, పరికరాలు కొనుగోలు చేసేందుకు డబ్బు అవసరం అవుతుంది. అయితే సన్న, చిన్నకారు రైతులతో పాటు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన రైతులు ఈ వ్యవసాయ పెట్టుబడులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కేంద్రం, తెలంగాణ రాష్ట్రాలు ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన, రైతు బంధు పథకాల పేరుతో ఏడాదికి ఎకరానికి 8 వేల నుండి 10 వేల రూపాయల వరకూ అందిస్తున్న ఆర్థిక సాయం పంటల సాగుకు అవసరమైన పెట్టుబడిలో ఏ మూలకూ సరిపోవడం లేదు. దీంతో సన్న, చిన్న, పేద రైతులు వ్యవసాయం చేసేందుకు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. ఇటువంటి సమస్యల నుండి రైతులను గట్టెక్కించేందుకు బ్యాంకుల నుండి కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా రుణాలు మంజూరు చేసేలా చర్యలు చేపట్టింది. బ్యాంకులు కిసాన్ క్రెడిట్ కార్డులను మంజూరు చేయడంలో తీవ్ర ఉదాశీన వైఖరి అవలంబిస్తున్నాయి. ఫలితంగా రుణం సకాలంలో లభించక రైతులకు జాప్యం జరుగుతోంది. బ్యాంకులపై వచ్చిన ఫిర్యాదుల మేరకు కేంద్రం స్పందించి కిసాన్ క్రెడిట్ కార్డు మంజూరు విషయంలో కచ్చితమైన ఆదేశాలు జారీ చేసింది.

# బిసిలందరూ ఏకమై హక్కులు సాధించుకోవాలి

## ప్రతియేటా రూ.20వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలి: ఎమ్మెల్సీ కవిత



బుధవారం వికారాబాద్‌లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**వికారాబాద్,ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ప్రాంగణంలో జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఈనెల 11న పూలే 197 జయంతి సందర్భంగా ఆవిష్కరించాలని, బీసీల జనగణన చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వ హించాలని ప్రభుత్వాన్ని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. బుధవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని గౌలికర్ ఫంక్షన్ హాల్లో యునైటెడ్ పూలే ఫ్రెండ్ ఆధ్వర్యంలో బీసీల హక్కుల సాధనకై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు బీసీ డిక్లరేషన్ లో భాగంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, ఆ హామీలలో ప్రతి సంవత్సరం బీసీలకు రూ.20వేల కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని రేవంత్‌రెడ్డి అన్నారని గుర్తు చేశారు. రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీని బడ్జెట్ సమావేశాల్లో ఇంప్లిమెంట్ చేయాలని డిమాండ్ చేశారు. జనగణన చేపట్టి బీసీలకు రావాల్సిన 42 శాతం రిజర్వేషన్లను వెంటనే అమలుపరిచి, బీసీలను రాజకీయంగా ఆర్థికంగా ఉద్యోగ కల్పనలో ముందు ఉంచాలని తెలిపారు. తక్షణమే బీసీ కులగణన చేపట్టి లోకల్ బాడీ ఎన్నికలకు వెళితే బీసీలకు అనేక ప్రజాప్రతినిధుల స్థానాలు కైవసం చేసుకునే అవకాశం మెండుగా ఉంటుందన్నారు. పూలే విగ్రహాన్ని అసెంబ్లీలో ఏప్రిల్ 11న 197 జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని ఆలోపు ప్రతిష్ఠించాలని, లేని పక్షంలో 12న ఇందిరా పార్కులో మహాధర్నా చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్య క్రమంలో టీఎస్‌ఈడబ్ల్యూఐడీసీ మాజీ చైర్మన్ నాగేందర్‌గౌడ్, ఆయా సంఘాల నాయకులు గట్టు రాంచంద్రరావు, రాజేం దర్‌గౌడ్, కె.శ్రీనివాస్, లాలయ్య, దేవదాస్, పెద్ది అంజయ్య, జడ్పీ వైస్ చైర్మన్ విజయ్‌కుమార్ తదితరలు పాల్గొన్నారు.

# బడ్జెట్‌లో విద్యకు 15శాతం నిధులను కేటాయించాలి

## బాలల హక్కుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఘునందన్ డిమాండ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీనిచ్చినట్లుగా బడ్జెట్‌లో విద్యకు 15శాతం నిధులను కేటాయించాలని బాలల హక్కుల సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. బడుగు, బలహీనవర్గాల పిల్లల విద్యా ప్రగతికి ఈ నిధులను ఖర్చు చేసేలా కేటాయింపులు చేయాలని కోరింది. బాలల హక్కుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇ రఘునందన్ సీఎం రేవంత్‌రెడ్డికి ఈ మేరకు పలు డిమాండ్లు చేశారు. పాఠశాలలకు కనీస మౌలిక వసతులు కల్పించాలని, పారిశుధ్య కార్మికులను నియమించాలన్నారు. నాణ్యమైన యూనిఫారాలను సరఫరా చేయాలని కోరారు.

# ముగిసిన శివబాలకృష్ణ ఎసిబి కస్టడీ...జైలుకు తరలింపు

## భారీగా బినామీ ఆస్తుల గుర్తింపు...సోదరుడు శివ నవీన్ అరెస్టు

హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త: ఆదాయానికి మించి ఆస్తులు కలిగిన కేసులో అరెస్టయిన హెచ్ఎండిఎ మాజీ అధికారి శివబాలకృష్ణ ఎనిమిది రోజుల ఎసిబి కస్ట డీ బుధవారం నాడు ముగిసింది. దీంతో అతన్ని ఎసిబి అధికారులు వైద్య పరీక్షలు నిర్వహించిన తరువాత చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఇదే సమయంలో శివబా లక్రృష్ణ వద్ద భారీగా బినామీ ఆస్తులను ఎసిబి గుర్తించి ఇందులో భాగంగా అతని సోదరుడు శివ నవీన్‌ను అరెస్టు చేసింది.

రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపిన హెచ్ఎండిఎ మాజీ అధికారి శివబాలకృష్ణ అక్రమాస్తుల వ్యవహారంలో అసలు విషయాలను నిగ్గు తేల్చేందుకు ఎసిబి అధికారులు సిద్ధమవుతున్నారు. గత నెల 24వ తేదీన శివబాలకృష్ణను అక్రమాస్తుల కేసులో ఎసిబి అరెస్టు చేయడం తెలిసిందే. 22 గంటల పాటు ఏకధాటిగా అతన్ని విచారించిన తరువాత అరెస్టు చేయడం విదితమే.

దీని తరువాత ఎసిబి కోర్టు అనుమతితో గత బుధవారం నుంచి శివబాలకృష్ణను నిత్యం చంచల్‌గూడ జైలు నుంచి బంజారాహిల్స్ ప్రధాన కార్యాలయానికి తరలించి ఆరు నుంచి ఏడు గంటల పాటు విచారించిన మీదట తిరిగి వైద్య పరీక్షలు చేయించి జైలుకు తరలిస్తున్నారు. ఇతని ఎనిమిదవ రోజు, చివరి రోజు కస్టడీ విచారణ బుధవారం సాయంత్రంతో ముగిసింది. చివరి రోజు విచారణ తరువాత శివబాలకృష్ణను ఎసిబి అధికారులు నిబంధనల మేరకు వైద్య పరీక్ష లు నిర్వహించి చంచల్‌గూడ జైలుకు తరలించారు. కాగా చివరి రోజు విచారణలో శివబాలకృష్ణ నుంచి ఎసిబి అధికారులు కీలక సమాచారం సేకరించారని తెలిసింది. ఇ తని వద్ద బినామీ ఆస్తులు భారీగా లభ్యమవడంతో ఇవన్నీ ఎవరు సమకూర్చారు...? ఎందుకు సమకూ ర్చారు...? ఏం ప్రయోజనం ఆశించి సమకూర్చారు...? దీని వె నుక వున్న వారు బ్యూరోక్రాట్లా...? రాజకీయ నేతలా...? అనే అంశాలపై ఎసిబి అధికారులు శివబాలకృష్ణను గుచ్చి గుచ్చి ప్రశ్నించినట్లు తెలిసింది. ఈ క్రమంలోనే శివ బాలకృష్ణ బినామీ ఆస్తుల్లో కీలకంగా వున్న అతని సోదరుడు శివ నవీన్‌ను ఎసిబి అధికారులు అరెస్టు చేశారు. శివబాలకృష్ణ బినామీ ఆస్తుల్లో ఎక్కువ భాగం అతని సో దరుడు శివ నవీన్ పేరిట వున్నట్లు ఎసిబి అధికారులు గుర్తించారు. ఇక శివబాలకృష్ణకు సహకరించిన హెచ్ఎండిఎ, రెరాకు చెందిన ఉద్యోగులను అతని ఎదుటే వుంచి ఎసిబి అధికారులు విచారించి వారి నుంచి వాంగ్మూలం తీసుకున్నారు.

**శివబాలకృష్ణ మరో ఐదు రోజుల కస్టడీ కోరనున్న ఎసిబి**

ఇదిలావుండగా శివబాలకృష్ణను మరో ఐదు రోజుల కస్టడీ కోరేందుకు ఎసిబి అధికారులు నిర్ణయించారు. ఎనిమిది రోజుల కస్టడీలో అతని అక్రమాస్తులకు సంబంధించి పూర్తిస్థాయిలో వివరాలు వెలుగులోకి రానందున మరోదఫాగా ఐదు రోజుల పాటు కస్టడీకి ఇస్తే అన్ని విషయాలు వెలికితీస్తామని ఎసిబి అధికారులు ఎసిబి కోర్టుకు చెప్ప నున్నారు. ఈ మేరకు గురువారం నాడు ఎసిబి అధికారులు కోర్టులో పిటిషన్ దాఖలు చేసే వీలుంది.

కాగా ఇదే కేసులో శివబాలకృష్ణ సోదరుడు శివ నవీన్‌ను కూడా మరింతగా విచారించాలని ఎసిబి అధికారులు నిర్ణయించారు.

# సిఎం రేవంత్‌తో నెదర్లాండ్స్ రాయబారి మెరిసా గెరార్డ్స్ సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి7:** భారత్‌లో నెదర్లాండ్స్ కింగ్‌డమ్ రాయబారి మెరిసా గెరార్డ్స్ బుధవారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో భేటీ అయ్యారు. రెండు దేశాల మధ్య ఉన్న సన్నిహిత సంబంధాలపై ఈ సందర్భంగా మాట్లాడుకున్నారు. తెలంగాణలో వ్యవసాయ రంగం అభివృద్ధికి అపారమైన అవకాశాలు ఉన్నాయని,అగ్రికల్చర్ సెంటర్ ఫర్ ఎక్స్‌లెన్స్ ఏర్పాటు, మూసీ రివర్ డెవలప్మెంట్ ప్రాజెక్టులో భాగస్వామ్యం అంశాలు ఈ భేటీలో ప్రధానంగా ప్రస్తావనకు వచ్చాయి. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి,ఫైనాన్స్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# కొండెక్కిన వెల్లుల్లి ధరలు... కిలో రూ.500

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి7:** సామాన్యులకు కూరగాయల ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. రోజురోజుకు ధరలు భారీగా పెరుగుతున్నాయి. మొన్నటి వరకు ఉల్లిపాయ ధరలు ఘాటెక్కించాయి. ఇప్పులు వెల్లుల్లి ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. టమోటా ధరలు ఫరవాలేదనుకున్నా అయితే ప్రస్తుతం అల్లం,వెల్లుల్లి రేట్లు మాత్రం సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి. ఈ రోజుల్లో మార్కెట్‌లో ధరలు భారీగా పెరిగాయి. ఇప్పుడు కిలో రూ. 500పైనే పలుకుతోంది. దీంతో వంటి గది నుంచి వెల్లుల్లి మాయమయ్యే పరిస్థితి నెలకొంది. కొద్ది రోజుల క్రితం రూ.300వరకు ఉన్న వెల్లుల్లి ధర... రెండు వారాల్లోనే భారీగా పెరిగింది. గత ఏడాది డిసెంబర్‌లో ధరలు దాదాపు రూ. 400లకు చేరింది. ఇప్పుడు ఇంకాస్త ధర అధికంగా పలుకు తుంది. ఏకంగా కిలో రూ.500కి ఎగబాకింది. అల్లంధర కూడా వెల్లుల్లితో పాటే పరుగులు పెడుతోంది. ఇప్పటికే కిలో అల్లంధర రూ.300 దాటుతున్నది. స్థానికంగా సాగు లేకపోవడం వల్ల ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి చేస్తున్నారు. దీంతో ధరలకు రెక్కలు వచ్చాయి. పట్టణాలు,గ్రామాల్లో వీధుల్లో తిరిగే వ్యాపారులు ప్రస్తుతం ధరల పెరుగుదల కారణంగా ఎక్కడా కనిపించడం లేదు. వాహనాలకు మైకులు ఏర్పాటు చేసుకొని రూ.100 కిలో అల్లం, కిలో ఎల్లిగడ్డ అంటూ ప్రచారం చేసుకుంటూ విక్రయాలు సాగించే వారు.కానీ ధరల మంట కారణంగా వ్యాపారులు కూడా ముందుకు రావడం లేదు. ఈ ఏడాదిపంట కూడా సరిగ్గా లేక పోవడంతో ధరలు భారీగా పెరిగినట్లు వ్యాపారులు చెబుతున్నారు. ఇంకా ధరలు భారీగా పెరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం టమోటా ధరలు కిలో రూ.25 నుంచి రూ.30 వరకు ఉన్నాయి. ఆలుగడ్డ కిలో.రూ.25,వంకాయలు కిలో రూ.25 నుంచి రూ.30 వరకు ధరలు ఉన్నాయి. చిక్కుడుకాయ కిలో రూ.35 నుంచిరూ.40 వరకు ధరలు ఉన్నాయి. పచ్చిమిర్చి కిలో రూ.45 నుంచి రూ.30 వరకు ధరలు పలుకుతున్నాయి.

# రూ.715 కోట్లతో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ

## 2025లో ప్రధానీ నరేంద్ర మోడీ జాతికి అంకితం చేస్తారు: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో కొనసాగుతున్న అభివృద్ధి పనునులను పర్యవేక్షిస్తున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి,రైల్వే జిఎం అరుణ్ జైన్,కార్పోరేటర్ కొంతం దీపిక తదితరులు

**హైదరాబాద్ (కంటోన్మెంట్), ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను అన్నిహంగులతో అభివృద్ధి పనులు పూర్తి చేసి 2025లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జాతికి అంకితం చేస్తారని, కేంద్ర ప్రభుత్వం రూ.715 కోట్లతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ను అబివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు వేగవంతం చేయాలని కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి రైల్వే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బుధవారం దక్షిణ మధ్య రైల్వే జిఎం అరుణ్‌కుమార్ జైన్,మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపికలతో కలిసి రైల్వే స్టేషన్‌లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను 2 గంటల పాటు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ భారత ప్రధానీ నరేంద్ర మోడీ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఎంతో అభివృద్ధి చెందుటకు అభివృద్ధి పనులను ప్రారంభించి సంవత్సర కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. మూడు దశల్లో పనులు జరుగుతుండగా మొదటి దశ పనులు క్షర వేగంగా జరుగుతున్నాయన్నారు. ఫ్లాట్ ఫారం నెం 1,10 లలో మల్టీలెవల్ కారు పార్కింగ్ కోసం నిర్మిస్తున్న భవన నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. అదే విధంగా ప్రయాణికులు వచ్చేది,బటయకు వెళ్లే లాంజ్ భవనాల నిర్మాణ పనులను అడిగి తెలుసు కున్నారు. సుమారు రూ.700 కోట్ల విలువైన పనుల్లో అన్ని రకాల సౌకర్యాలతో అద్భుతంగా ఎయిర్‌పోర్ట్ తరహాలో నిర్మాణం పనులు జరుగుతున్నాయన్నారు.

కొమురవెల్లి మల్లన్న స్వామి దర్శనానికి వెళ్లే భక్తుల కోసం కొమురవెల్లిలో కొత్తగా రైల్వే స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే ఛీఫ్ ఇంజనీర్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఓయూ డిస్టెన్స్ ఎడ్యుకేషన్‌లో ఎంబీఏ, ఎంసీఏ కోర్సులకు దరఖాస్తులు ప్రవేశ పరీక్ష 25న

**హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** ఓయూ పరిధిలోని జి రామిరెడ్డి దూరవిద్య కేంద్రంలో డిస్టెన్ విధానంలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సులలో ప్రవేశాలకు ఎంట్రన్స్ పరీక్ష దరఖాస్తులను కోరుతూ షెడ్యూల్ విడుదల చేసింది. ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తులను ఈ నెల 10నుంచి 20లోగా అందజేయాలని కోరింది. రూ. 500 అపరాధ రుసుముతో 24వరకు దరఖాస్తు చేయవచ్చని తెలిపింది. ఎంట్రన్స్ పరీక్ష ఈనెల 25న నిర్వహించనున్నారు. కాగా టీఎస్, ఏపీలలో ఐసెట్‌లో అర్హత సాధిం చిన విద్యార్థులు నేరుగా ప్రవేశాలు పొందొచ్చని పేర్కొంది. వివరాలకు యూనివర్సిటీ వెబ్‌సైట్‌ను సందర్శించాలని వెల్లడించారు.

# రిగ్గింగు సంస్కృతి చంద్రబాబుది: ఏపి డిప్యూటీ సిఎం నారాయణ స్వామి

**విజయవాడ.ఫిబ్రవరి7,ప్రభాతవార్తప్రతినిధి:** ఎస్సీల ఓట్లను హరించి రిగ్గింగులు చేసే సంస్కృతి చంద్రబాబుదని డిప్యూటీ సీఎం నారాయణస్వామి వ్యాఖ్యానించారు. ఆయన బుధవారం అసెంబ్లీ ప్రాంగణంలో నారాయణస్వామి మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు ఏనాడైనా బలహీనవర్గాలని ఇంటికి పిలిపించి గుక్కెడు నీళ్ళయినా చంద్రబాబు ఇచ్చాడా ?,ఓట్ల మీద ఉన్న ప్రేమ పేదల మీద బాబుకు లేదన్నారు.బడుగు,బలహీన వర్గాలను రాజ్యాధికారం వైపు సీఎం జగన్ నడిపిస్తున్నా రన్నారు. అహంకారంతో,అక్కసుతో ప్రభుత్వం పై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు.

# హైదరాబాద్‌లో కొత్తగా డ్రోన్ పోర్ట్

>>అనాలసిస్‌పై ట్రైనింగ్ నిర్వహిస్తారు. ఎన్.ఆర్.ఎస్సీ శాస్త్రవేత్తలకు, అకాడమీలో శిక్షణ పొందుతున్న డ్రోన్ పైలెట్లకు డేటా అనాలసిస్,డేటా ప్రాసెసింగ్,మ్యాపింగ్‌పై 15 రోజుల శిక్షణ కోర్సులు నిర్వహిస్తారు. అన్ని రంగాల్లో డ్రోన్ల వినియోగం పెరిగిపోయిందని,పొలాల్లో ఎరువులు,పురుగు మందులను చల్లేందుకు రైతులు డ్రోన్లను వినియోగిస్తున్నారని,కొన్ని చోట్ల స్వయం సహాయక సంఘాలు డ్రోన్లను ఉపాధి మార్గంగా ఎంచుకున్నారని అధికారులు వివరించారు. ఉన్నత స్థాయి నుంచి తహసీల్దార్ల స్థాయి వరకు ప్రభుత్వ అధికారులకు కూడా డ్రోన్లపై అవగాహన కల్పించేందుకు శిక్షణను ఇవ్వాలని సిఎం సూచించారు. దేశంలోనే వినూత్నంగా తెలంగాణ ఈ శిక్షణ కోర్సు నిర్వహిస్తోందని ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ తెలిపారు. అవసరమైన సహాయ సహకారాలు అందించినందుకు సిఎంను అభినందించారు. శాటిలైట్, రిమోట్ సెన్సింగ్,అంతరిక్ష వ్యవహారాల్లో కీలక పాత్ర పోషిస్తున్న ఎన్.ఆర్.ఎస్సీ డ్రోన్ టెక్నాలజీని మరింత సాంకేతికంగా వినియోగించుకునేందుకు ఈ శిక్షణలో భాగస్వామ్యం పంచుకుంటుందని అన్నారు. దేశంలో 12 సార్లు బెస్ట్ ఏవియేషన్ అవార్డును అందుకున్న తెలంగాణ ఏవియేషన్ అకాడమీ సేవలను ఆయన ప్రశంసించారు. ప్రస్తుతం ఎయిర్‌పోర్ట్‌లోనే డ్రోన్ పైలెట్లకు శిక్షణ ఇస్తున్నామని,అక్కడున్న రద్దీ దృష్ట్యా హైదరాబాద్ పరిసరాల్లో ప్రత్యేకంగా డ్రోన్ పైలెట్ల శిక్షణకు స్థలం కేటాయించాలని ఏవియేషన్ అకాడమీ అధికారులు సిఎంకు విజ్ఞప్తి చేశారు. స్పందించిన ముఖ్యమంత్రి డ్రోన్ పోర్టు ఏర్పాటుకు ఎంత స్థలం అవసరం, ఏమేం నిర్మాణాలు చేపడుతారని ఆరా తీశారు. పైలెట్ల శిక్షణతో పాటు డ్రోన్ల తయారీ కంపెనీలు తమ ట్రయల్స్ నిర్వహించుకునేందుకు డ్రోన్ పోర్టు ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. డ్రోన్ పోర్టుకు అవసరమైన 20 ఎకరాల స్థలాన్ని ఫార్మా సిటీ వైపున ఉన్న స్థలాలను అన్వేషించాలని అధికారులను ఆదేశించారు. ఏవియేషన్ నిబంధనల ప్రకారం అభ్యంతరం లేని జోన్‌లో ఈ స్థలం కేటాయించాలని సూచించారు. హైదరాబాద్ పరిసరాల్లో డ్రోన్ పోర్ట్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రెడ్డి అధికారులకు సూచించారు. వరంగల్ ఎయిర్‌పోర్ట్ పునరుద్ధరణకు తగిన చర్యలు చేపట్టాలని సిఎం ఆదేశించారు. పాడైన పాత రన్-వేలను కొత్తగా నిర్మించటంతో పాటు అక్కడ నుంచి కమర్షియల్ అపరేషన్స్ నిర్వహించేందకు సాధ్యాసాధ్యాలు పరిశీలించాలని సూచించారు. అడ్డంకులేమైనా ఉంటే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కొత్తగూడెం,భద్రాచలం పరిసర ప్రాంతాలోనూ ఎయిర్‌పోర్టు ఏర్పాటుకు అనువుగా ఉంటుందని, అక్కడున్న అవకాశాలను పరిశీలించి ఎయిర్‌పోర్టు అథారిటీతో సంప్రదింపులు జరపాలని అధికారులకు సూచించారు.

# వైభవంగా ఆలయాల శుద్ధి పండుగ!

మేడారంలో సమ్మక్క గుడి, కన్నెపెల్లిలో సారలమ్మ ఆలయం శుద్ధి

గుడిలో ఎర్రమట్టితో దేవత ప్రతిమను అలంకరించిన మహిళలు

మంగళహారతులతో దేవతకు దీప, ధూప నైవేద్యాలు

పూజార్ల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహణ





**మేడారం, ప్రభాతవార్త:** ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్న దేవతల పండుగలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఇందులో భాగంగా ఆలయాల పండుగ అత్యంత వైభవంగా బుదవారం నిర్వహించారు. మేడారంలోని సమ్మక్క గుడిలో పూజారులు మంచినీటితో శుద్ధి చేశారు. పూజార్ల ఇండ్లలోని మహిళలు గుడిలోని దేవత ప్రతిమను ఎర్రముగ్గుతో అలికి ముగ్గులు పెట్టి అలంకరించారు. సమ్మక్క పూజారి సిద్దబోయిన మునేందర్ ఇంట్లో నుండి ప్రత్యేక పూజలను నిర్వహించారు. పూజారులు అయిన ఆడబిడ్డలు మంగళహారతులతో బయలుదేరి డోలు వాయిద్యాలతో ధూప, దీప నైవేద్యాలను తీసుకుని గుడికి చేరారు. గుడి చుట్టూ ప్రదక్షణలు చేసి గ్రామపెద్దలు, పూజారులు, గుడిలోకి వెళ్ళారు. గ్రామస్తులు, పూజారులు బుధవారం ఉదయాన్నే అడవిలోని గుట్ట నుండి కొత్తగా మొలిచిన గుట్ట గడ్డిని తీసుకుని వచ్చి ఊరిలో ఉంచారు. ఎవ్వరూ చూడని సమయంలో ఆ గడ్డిని తీసుకుని వచ్చి గుడిపై కప్పారు. ఆ తరువాత గుడిలోని పైభాగాన జనపనారను కట్టారు. శాస్త్రం ప్రకారంగా పూర్వకాలం నుండి ఆనవాయితీగా వస్తుందని తెలిపారు.

**మళ్లీ బుధవారం మండెమెలిగే పండుగ:** పండుగల్లో భాగంగా రెండవ ఘట్టమైన మండెమెలిగె పండుగను మళ్ళీ బుధవారం నిర్వహిస్తామని పూజార్లు తెలిపారు. ఈ దేవత పండుగల్లో చివరి ఘట్టమన్నారు. ఈ పండుగల్లో మూడు భాగాలుగా చేస్తామని, మొదటి భాగం దేవత గద్దెలను శుద్ధి చేస్తామని, మూడవ ఘట్టమైన ఊరి పొలిమేరల్లో ధ్వజస్థంభాలను ప్రతిష్ట చేయడం, ఇందులోనే గ్రామదేవతల పండుగను నిర్వహిస్తామని, చీర సారెలను పెట్టి మొక్కులు ఇస్తామని, దీంతో దేవతల పండుగలు ముగుస్తాయని తెలిపారు.

**21న మహాజాతర ఘట్టం ప్రారంభం:** ఈ నెల 21న కుంభమేళాగా పేరుపొందిన మహాజాతర ఘట్టం ప్రారంభం అవుతుంది. కోట్లాదిమంది భక్తులు వెయ్యి కండ్లతో ఎదురుచూసే సమ్మక్క, సారలమ్మ దేవతలు గుట్టల నుండి పయనమై భక్తుల మధ్యకు వస్తారు. గద్దెలను చేరుకుని భక్తుల మొక్కులను తీసుకుని దీవెనలు అందిస్తారు. బుధవారం ప్రారంభమైన ఈ పండుగ గురువారం, శుక్రవారం మూడు రోజుల పాటు పున్నమి వెన్నెలలో మాఘశుద్ధ పౌర్ణమి రోజున, కన్నెపెల్లి నుండి సారలమ్మ (సమ్మక్క బిడ్డ), కొండాయి నుండి గోవిందరాజులు (సమ్మక్క అల్లుడు), పూనుగొండ నుండి పగిడిద్దరాజు (సమ్మక్క భర్త) బుధవారం రోజు గద్దెలకు సాయంత్రం చేరుకుంటారు. గురువారం రోజున ప్రభుత్వ లాంఛనాలతో హైమస్ లైట్ల వెలుతూరులో చిలకలగుట్ట నుండి డోలు వాయిద్యాలతో తుపాకీ శబ్దాలతో గుట్ట దిగి భక్తులు మొక్కుతున్న మొక్కుల నడుమ గద్దెలపై సమ్మక్కను ప్రతిష్ట చేస్తారు. దీంతో భక్తుల మొక్కులు చెల్లించుతారు. శనివారం రోజున తిరిగి వన ప్రవేశం చేస్తారు. ఈ కార్యక్రమంలో పూజారులు, ఆలయ అధ్యక్షులు సిద్దబోయిన అరుణ్‌కుమార్, సమ్మక్క ప్రధాన పూజారి కొక్కెర కృష్ణయ్య, సిద్దబోయిన బొక్కెన్న, సిద్దబోయిన స్వామి, సిద్దెబోయిన పాపారావు, సిద్దబోయిన వెంకటేశ్వర్లు, సిద్దబోయిన బోజారావు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ మెట్రోలో రాష్ట్రపతి ముర్ము

## విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్న రాష్ట్రపతి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:** నిత్యం రద్దీగా ఉండే దేశ రాజధాని ఢిల్లీలోని మెట్రో రైల్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రయాణించారు. ఆమెను చూసిన ప్రయాణికులు సంభ్రమాశ్చర్యాల్లో మునిగి తేలారు. భారీభద్రతతో కూడిన కాన్వాయ్‌ను వదిలి సామాన్యురాలిలా కొంతసేపు మెట్రో రైలులో ప్రయాణించారు. అక్కడి విద్యార్థులతో ముచ్చటించారు. రైల్లో సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ ఎండి వికాస్ కుమార్ ఉన్నారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. రాష్ట్రపతి భవన్‌కు సమీపంలో ఉన్న సెంట్రల్ సెక్రటేరియట్ మెట్రో స్టేషన్‌ను ప్రథమ పౌరురాలు ద్రౌపది ముర్ము బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా మెట్రో పని తీరు, ఇతర వివరాలను డిఎంఆర్‌సి ఎండి వికాస్ కుమార్ రాష్ట్రపతికి వివరించారు. అనంతరం కొంతదూరం మెట్రో రైలులో ప్రయాణించారు. అమృత్ ఉద్యాన్‌గా పేరు మార్చిన మొఘల్ గార్డెన్స్‌తో పాటు రాష్ట్రపతి భవన్‌లోని ఇతర ఉద్యానవనాలను ప్రజలు సందర్శించేందుకు వీలుగా అమృత్ ఉద్యాన్ 2024నుఇటీవల ప్రారంభించారు. మార్చి 31 వరకు ఇది ప్రజలకు అందుబాటులో ఉండనుంది. దీని సందర్శనకు వెళ్లే పర్యాటకుల కోసం ఢిల్లీ మెట్రో ఉచిత సేవలు ప్రారంభించింది. సెంట్రల్ సెక్రటేరియట్ నాలుగో గేటు నుంచి ప్రయాణికులు ఉచితంగా రాష్ట్రపతి భవన్‌కు వెళ్లవచ్చని తెలిపింది.

# కేంద్ర నిధులు మళ్లిస్తే చర్యలు తప్పవ్

## ఏ స్కీం నిధులు వాటికే ఖర్చు చేయాలి: రాష్ట్రాలకు స్పష్టం చేసిన కేంద్రం

**హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** రాష్ట్రాల్లో ప్రజల సంక్షేమం, అభివృద్ధి, ఆర్థిక పరిస్థితుల మెరుగుదల వంటి వాటికి కేంద్రం ఇస్తున్న నిధులను ఇతర పథకాలకు మళ్లిస్తే చర్యలు తప్పవని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ హెచ్చరించింది. ఏ పథకానికి నిధులు విడుదల చేస్తే ఆ పథకం అమలుకే ఖర్చు చేయాలని స్పష్టం చేసింది. వివిధ రాష్ట్రాల్లో కేంద్ర ప్రాయోజిత పథకాలు తదితర వాటికి ఇస్తున్న నిధులను కొన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు ఇతర పనులకు వినియోగిండటంతో కేంద్రం వాటిపై దృష్టి సారించింది. కేంద్ర మార్గదర్శకాలకు విరుద్ధంగా వ్యవహరిస్తే నిధుల విడుదలను నిలిపివేస్తామని స్పష్టం చేసింది. ఈ మేరకు తాజాగా కేంద్రం రాష్ట్రాలకు కేంద్ర నిధులపై స్పష్టత ఇచ్చింది. కేంద్ర వాటా విడుదలయిన తదుపరి రాష్ట్రాలు కూడా వాటికి సంబంధించిన వాటా నిధులను మంజూరు చేయాలని తేల్చిచెప్పింది. అంతేకాకుండా కేంద్రం ఇచ్చే నిధులను సక్రమంగా వినియోగిస్తున్నాయా లేదా అనే విషయమై ఖజానాల్లో సైతం పరిశీలించేలా చర్యలు చేపట్టింది. దీని ప్రకారం వివిధ పథకాల నిమిత్తం విడుదల చేసిన నిధులు, వాటికి రాష్ట్రాల వాటా విడుదలతో పాటు, నిధుల ఖర్చు తీరును పర్యవేక్షించేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపింది. కాగా తెలంగాణలో అమలు చేస్తున్న జాతీయ ఉపాధి హామీ పథకంలో అవకతవకలు జరిగాయనే ఆరోపణల నేపథ్యంలో 2022 జూన్ నెలలో కేంద్ర బృందం రాష్ట్రంలో పర్యటించింది. ఈజీఎస్ మెటీరియల్ కాంపోనెంట్ పనులకు వినియోగించాల్సిన సొమ్మును ఇతర వాటికి వాడారు. మరికొన్ని పనులు అమలు, కేటాయింపులో పలు అవకతవకలు జరిగినట్లు అప్పట్లో నిర్ధారణకు వచ్చింది.

# అమిత్‌షాతో చంద్రబాబు భేటీ

## నేడు కూడా ఢిల్లీలోనే..

అమరావతి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాజకీయ సమీకరణలు ఎప్పటికప్పుడు వేంగా మారుతున్నాయి..ఈ నేపథ్యంలో తాజా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాతో భేటీ అయ్యేందుకు టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు బుధవారం సాయంత్రం ఢిల్లీకి చేరుకున్నారు..రాత్రికి అమిత్‌షా నివాసంలో భాజపా ప్రముఖ పెద్దలతో కలిసి చంద్రబాబు భేటీ అయ్యారు. అంతేకాకుండా రాత్రికి ఢిల్లీలోనే చంద్రబాబు బస చేశారు. ఇదిలా ఉండగా ఢిల్లీకి బయలు దేరే ముందు చంద్రబాబు ముఖ్యనేతలతో భేటీ అయ్యారు. తాజా రాజకీయ సమీకరణాలు, క్షేత్రస్థాయి పరిస్థితులపై చర్చించారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు, కళా వెంకట్రావు, రామానాయుడు, డోలా బాల వీరాంజనేయ స్వామి తదితరులు పాల్గొన్నారు. . ఢిల్లీ నుంచి వచ్చిన పిలుపు వచ్చిందని నేతలతో పేర్కొన్న చంద్రబాబు అక్కడకు వెళ్లాక ఎందుకు పిలిచారు ఏంటనే విషయం తెలుస్తుందని అన్నట్టు సమాచారం.

**ప్రభుత్వ లేఖపై బాబు అభ్యంతరం:** ఇదిలా ఉండగా, రాష్ట్ర సమాచార కమిషన్ల నియామకంపై సిఎం జగన్ అధ్యక్షతన గురువారం నిర్వహించనున్న సమావేశానికి రావాలని కమిటీలోనిసభ్యుడైన ప్రతిపక్ష నేత చంద్రబాబుకు రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసింది. ఖాళీ అయిన 3 సమాచార కమిషనర్ల భర్తీకి నిర్వహించేకమిటీ సమావేశానికి హాజరు కావాలని ప్రభుత్వం ఆ లేఖలో పేర్కొందఇ. కాగా 8న సెలక్షన్ కమిటీ సమావేశం ఉందని మూడు రోజులకుముందుగానే సమాచారం ఇవ్వడంపై చంద్రబాబు అభ్యతరం తెలిపారు.

కనీసం రెండువారాల ముందుగా సమాచారం ఇవ్వాలని లేఖ ద్వారా చంద్రబాబు బదులిచ్చారు. అంతేకా కుండా కమిషనర్ల పోస్టులకు దరఖాస్తులు చేసుకున్న వారి వివరాలు కూడ ఇవ్వాలని కోరారు..కాగా ఉప లోకాయుక్త నియామకం విషయంలో ముందస్తు సమాచారం ఇవ్వకపోవటంపై బాబు అభ్యంతరం తెలిపారు.

# వ్యవసాయ మార్కెట్ కమిటీల రద్దు: మూడున్నర వేల మంది కొత్త వారికి అవకాశం

**హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** తెలంగాణలోని వ్యవసాయ మార్కెట్ యార్డుల కమిటీలపై రేవంత్‌రెడ్డి సర్కార్ దృష్టిసారించింది. బిఆర్ఎస్ నేతృత్వంలో ప్రస్తుతం కొనసాగుతున్న పాలకవర్గాలను రద్దు చేసే దిశగా కసరత్తు జరుగుతోంది. వీరి స్థానంలో కొత్త నియామకాలు చేపడ్డాలని నిర్ణయించినట్లు తెలియవచ్చింది. మరోవైపు దీనికి సంబంధించి కోర్టు చిక్కులు, వివాదాలు తలెత్తకుండా ఉండేందు ముందు జగ్రత్త చర్యలు సైతం తీసుకుంటోంది. ఇందుకు గాను వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ రద్దు విషయమై న్యాయపరమైన సలహాలను తీసుకుంటోంది. రెండేళ్ల పదవీ కాలం ముగియడానికి ముందు ఈ పాలకవర్గాలను తొలగించేందుకు చేపట్టాల్సిన పద్ధతులు, ఇందుకు అనుగుణంగా చట్టం ద్వారా సంక్రమించిన అధికారాలు తదితర వాటిపై న్యాయపరమైన అంశాలపై క్షుణ్ణంగా పరిశీలిస్తోంది. వీటిపై అడ్వకేట్ జనరల్ నుండి వచ్చే నివేదికను ఆధారంగా చేసుకుని తెలంగాణ సర్కార్ త్వరలో స్పష్టమైన విధివిధానాలను అమలు చేయనున్నట్లు అధికారవర్గాల ద్వారా తెలివచ్చింది. కేసీఆర్ ప్రభుత్వ హయం లో ఏర్పడిన పాలకవర్గాలను రద్దు చేసి కొత్త కమిటీలను ఏర్పాటు చేయడం ద్వారా పార్టీ నేతలు, కార్యకర్తలకు పదవులు కట్టబెట్టే అవకాశం లభిస్తుంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో దాదాపు మూడున్నర వేల మందికి గ్రామ స్థాయి నుండి పదవుల అవకాశాలు లభించ నున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 193 వ్యవసాయ మార్కెట్ యార్డులు ఉండగా, వీటి పాలకవర్గాల పదవీ కాలం రెండేళ్ల పాటు ఉంటుంది. ప్రతీ మార్కెట్ యార్డు పాలకవర్గాల్లో ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌తో సహా మొత్తం 18 మంది సభ్యులు ఉంటారు.

# మేడారంలో అపశ్రుతి!

## జంపన్నవాగులో ఈతకు వెళ్లి భక్తుడు దుర్మరణం

**మేడారం, ప్రభాతవార్త:** మేడారంలోని దైవదర్శనానికి వచ్చిన భక్తుల్లో కొంతమంది జంపన్నవాగు సమీపంలో చెట్ల కిందే విడిది చేశారు. మహిళలు వంటవార్పు చేస్తున్న క్రమంలో మగవాళ్లు కొత్తూరు కాజ్వే వద్దకు వెళ్ళి జంపన్నవాగులో ఈతకు వెళ్ళారు. వరద ప్రవాహం పెరగడంతో ఇసుక తవ్వకాల్లో భాగంగా కాజ్వే వద్ద పెద్ద గొయ్యి పడింది. ఈతరాని ఆ భక్తుడు నీళ్ళల్లో మునిగాడు. ఈ విషయం ఎవరి కంట పడలేదు. స్నానం చేయడం కోసం వాగు వద్దకు వచ్చిన కుటుంబసభ్యుడు రాకపోవడంతో ఆ కుటుంబ సభ్యులందరూ కూపీ లాగారు. సాయంత్రం వరకు కూడా జాడ తెలియలేదు. ఈ క్రమంలో తాడ్వాయి పోలీసు స్టేషన్‌లో ఈ సంఘటనపై ఫిర్యాదు చేశారు. అప్పటికే 24 గంటలు గడిచి పోయింది. ములుగు డీఎస్పీ ఆధ్వర్యంలో తాడ్వాయి ఎస్సై, పస్ర సీఐ సహాయ చర్యలు చేపట్టారు. గోవిందరావుపేట మండలంలోని లక్నవరం మత్స్యశాఖ సహకార సంఘం అధ్యక్షుడు పులిగుజ్జు వెంకన్న ఆధ్వర్యంలో గజ ఈతగాండ్లు కొత్తూరు కాజ్వే వద్ద బుధవారం ఉదయం నీళ్ళల్లో దిగి గాలింపు చర్యలు చేపట్టారు. సాయంత్రం 4 గంటల వరకు మృతదేహాన్ని వెలికి తీశారు. కుటుంబసభ్యులను పిలిచి అప్పగించారు.

వాగులో దిగి మృతదేహాన్ని తీసిన గజ ఈతగాళ్ళ సహాయం మరువలేనిదని ములుగు డీఎస్పీ రవీందర్ అన్నారు. మత్స్యశాఖ సంఘం సభ్యులు యట రఘు, కుక్క సుమన్, కొక్కెల పోశాలు, గంగనేని మహేష్, రెడ్డబోయిన వెంకటేష్, తిమ్మనబోయిన నర్సయ్య, మట్టపెల్లి సతీష్, వీళ్లను తాడ్వాయి తహసిల్దార్ రవీందర్, ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి, పస్ర సీఐ శంకర్ అభినందించారు. కుటుంబసభ్యులు మృతదేహంపై పడి రోధించసాగారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ములుగు సామాజిక ఆసుపత్రికి తరలించారు.


తెలంగాణ ప్రభుత్వం
మునిసిపల్ కౌన్సిల్ కార్యాలయం, పెద్దపల్లి
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన

1) E1/2777/2023, తేది: 07.02.2024. (2) పనుల సంఖ్య: 05 పనులు, అంచనా ధర: రూ.18.00 లక్షలు. (3) బిడ్ డాక్యుమెంట్ల లభ్యత : 08.02.2024 ఉ.11.00గం. నుండి. 4) బిడ్స్ దాఖలుకు చివరి తేదీ : 14.02.2024, సా.4.00గం. వరకు. 5) టెక్నికల్ బిడ్ తెరచు తేది మరియు సమయం: 14.02.2024 సా.04.01గం. వద్ద. 6) ప్రైస్ బిడ్ తెరచు తేది మరియు సమయం : 14.02.2024 సా.4.30గం.వద్ద. (7) సంబంధిత అధికారి పేరు, చిరునామా: ఆకుల వెంకటేష్, కమిషనర్, పెద్దపల్లి మునిసిపాలిటీ, పెద్దపల్లి జిల్లా. వివరాలకు ఆకుల వెంకటేష్, కమిషనర్ సెల్ నం: 9100902361 మరియు కె.నరేష్‌కుమార్ MAE సెల్ నెం. 9490862431ను సంప్రదించండి.

DIPR.No.10169-PP/CL/Advt/1/2023-24 తేదీ: 07.02.2024 సం/-. కమిషనర్, పెద్దపల్లి మునిసిపాలిటీ.

# పల్లెటూరు వాతావరణం.. ప్లస్ సందేశం

సంక్రాంతికి విక్టరీ వెంకటేష్ 'సైంధవ్'తో ప్రేక్షకుల ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే.. వచ్చే ఏడాది కూడా సంక్రాంతికి ప్రేక్షకులను పలకరించనున్నారు. ఇప్పటికే అనిల్ రావిపూడి దర్శకత్వంలో సినిమాకు ఆయన ఓకే చెపఅ్పరు. దిల్‌రాజు బ్యానర్‌లో నిర్మాణం జరగనున్నన ఈ సినిమా 2025 సంక్రాంతికి విడుదల కానుందని అధికారిక ప్రకటన వచ్చింది. కాగా వెంకీ, రావిపూడి కాంబినేషన్ లో ఈ మూవీ పల్లెటూరు వాతావ రణం నేపథ్యంలో సాగే అందమైన కథా చిత్రం అంటూ టాక్ వచ్చింది.. ఈ సిని మాపై మరో




ఆసక్తికర సమాచారం తెలిసిం ది.. చక్కటి మెసేజ్‌ను కమర్షియల్ ఎలిమెంట్స్‌తో ఇవ్వబోతున్నారని తెలిసింది. పల్లెటూరు ను వదిలి, తల్లిదండ్రు లను వదిలి టౌన్‌కు వచ్చి , పుట్టి పెరిగిన నగ్రామాన్ని మరిచి పోవద్దు అనే మంచి మెసేజ్ తో రూపొందించనున్నారని సమాచారం.. త్వరలో షూటింగ్ ప్రారంభానికి సన్నాహాలు జరుగుతున్నాయి.

# 'ఆర్‌ఆర్‌ఆర్'పై జేమ్స్‌కామెరూన్ ప్రశంస

ప్రముఖ దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి తెరకెక్కించిన ఆర్‌ఆర్‌ఆర్ ఆస్కార్, గోల్డెన్ గ్లోబ్స్ వంటి ప్రతిష్టాత్మక పురస్కారాలు అందుకున్న విషయం విదితమే.. ఇది ప్రపంచ వ్యాప్తంగా గొప్ప ప్రజాదరణ పొందిన భారతీయతెలుగు చిత్రంగా నిలిచింది.. ఈసినిమాపై పలువురు హాలీవుడ్ ప్రముఖులు ప్రశంసలు కురిపించారు. గత ఏడాది గ్లోబ్ అవార్డ్సు ఈవెంట్ లో హాలీవుడ్ దర్శకుడు అవతార్ ఫేం జేమ్స్ కామెరూన్.. ఎస్ఎస్ రాజమౌళి ..వీరిద్దరికీ





గొప్ప గౌరవం దక్కింది.. వారి సినిమాలు ప్రతిష్టాత్మక అవార్డులను కొల్లగొట్లాయి.. ఆ సమయంలో కామెరూన్ ఆర్‌ఆర్‌ఆర్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. ఇపుడు మరోసారి అలాంటి సందర్భమిది. గత రాత్రి జరిగిన 51వ పాటర్న్ అవార్డుల వేడుకల్లో కామెరూన్ రాజమౌళిపై ప్రశంసల వర్షం కురిపించారు. ఆర్‌ఆర్‌ఆర్ గురించి యాంకర్ ప్రశ్నించగా, దిగ్గజ దర్శకుడు కామెరూన్ స్పందన ఇలా ఉంద.. 'ఆర్‌ఆర్‌ఆర్‌ను కళ్లు చెదిరేలా తీవారు. నేను ఆ సమయంలో రాజమౌళితో ఎంతో నిజాయితీగా మాట్లాడాను.. ఈచిత్రం అద్భుతమైనదని నేను అనుకున్నాను. భారతీయ సినిమా ప్రపంచ వేదికపైకి రావటం చాలా గొప్పగా ఉంది' అంటూ వ్యాఖ్యానించారు.

# ఫుల్ రొమాంటిక్ మోడ్‌లో.. సాంగ్

మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్, మాజీ మిస్ వరల్డ్ మానుషిచిల్లర్ జోడీగా నటించిన తాజా చిత్రం 'ఆపరేషన్ వాలెంటైన్'. ఎయిర్‌ఫోర్స్ ఆపరేషన్స్‌నేపథ్యంలో ఈమూవీని డైరెక్టర్ శక్తిప్రతాప్‌సింగ్ తెరకెక్కిస్తున్నారు. వైమానిక దాడులు, దేశభక్తి కలబోతగా ఒకేసారి తెలుగు, హిందీ భాషల్లో సినిమాను నిర్మిస్తున్నారు. ఈ చిత్రంతో మాజీ మిస్ వరల్డ్ మానుషి చిల్లర్ బాలివుడ్‌కు హీరోయిన్‌గా పరిచయంకాబోతోంది. ఇప్పటికే ఈచిత్రం నుంచి వచ్చిన పోస్టర్లు, టీజర్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.. రీసెంట్‌గా రిలీజ్ చేసిన 'వందేమాతరం..' అనే పాట ఆడియెన్స్ నుంచి స్పందన రాబట్టుకుంది.. అంతేకాకుండా సినిమాపై ఆసక్తి పెంచేసింది..



తాజాగా యూనిట్ ఈచిత్రంనుంచి సెకండ్ సింగిల్ గురించి చెప్పే ప్రయత్నం చేశారు. ఆపరేషన్ వాలెంటైన్ మవీ నుంచి సెకండ్ సింగిల్‌ను విడుదల చేశారు. గగనాల తేలాను.. నీ ప్రేమలోనా.. అంటూ సాగే ఈ పాట ఫుల్ రొమాంటిక్ మోడ్‌లో సాగింది.. మిక్కీ జె.మేయర్ సంగీతం అందించారు.. రామజోగయ్యశాస్త్రి రచించారు. ఆర్మాన్ మాలిక్ ఆలపించారు.. హీరో,హీరోయిన్లు వరుణ్‌తేజ్, మానుషి చిల్లర్ మధ్య రొమాంటిక్‌గా చిత్రీకరించిన ఈ పాట ఆడియెన్స్‌ను ఆద్యంతం ఆకట్టుకుంటోంది. ఈచిత్రాన్ని మార్చి 1న రిలీజ్‌కు సన్నాహాలు చేస్తున్నారు. వరుణ్‌తేజ్ అభిమానులు ఎంతగానో ఈచిత్రం రిలీజ్ కోసం వెయిట్ చేస్తున్నారు.

# సోలో క్యారెక్టర్‌తో తొలి హ్యాకింగ్ మూవీ

ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌లో 'హలో బేబీ' ఉత్తమ చిత్రంగా అవార్డు దక్కించుకుంది. నిర్మాత కాండ్రేగుల ఆదినారాయణ, ఏడు పూర్వచిత్రాలతో, ఇటీవల ఈ అవార్డు గెలుచుకున్నచిత్రాన్ని రూపొందించారు. ప్రముఖ నటి నందిత శ్వేత సమర్పించారు. హలో బేబీ పేరుతో రూపొందిన ఈ చిత్రానికి ఎస్‌కెఎంఎల్ మోషన్ పిక్చర్స్ కథాంశం అందించింది.. రామ్‌గోపాల్ రత్నం దర్శకత్వం వహించారు.. కావ్య కీర్తి పోషించిన సోలో క్యారెక్టర్‌తో మొదటి హ్యాకింగ్ చిత్రంగా నిలిచింది.. తెలుగు రాష్ట్రాల్లో 200కిపైగా థియేటర్లలో విడుదల చేసేందుకు ప్లాన్ చేసిన మేకర్స్ హిందీలో రీమేక్ చేయాలని భావిస్తున్నారు. ఈసినిమా విజయవంతంగా షూటింగ్‌పూర్తిచేసుకుని సెన్సార్ నుంచి యుబిఎ సర్టిఫికెట్ అందుకుంది.. ఇకాగా ఇండస్ట్రీలో తొలి హ్యాకింగ్ చిత్రంగా సెన్సార్ ప్రశంసలు అందుకుంది.





# రిలీజ్‌లో తేడా లేదు...

పాన్‌ఇండియా స్టార్ ప్రభాస్ స్టామినా గురించి తెలిసిందే.. ప్రపంచ వ్యాప్తంగా ఆయనకు లక్షలాది మంది అభిమానులున్నారు. ఇటీవలే సలార్ సినిమాతో ఆయన ప్రేక్షకులను పలకరించారు.. ఈచిత్రం బ్లాక్‌బస్టర్ హిట్ సాధిం చింది..బాక్సాఫీసు వద్ద మంచి వసూళ్లు రాబట్టుకుంది.. ఇప్పటి వరకు ప్రభాస్ నుంచి వచ్చిన చిత్రాలు ఒకెత్తైతే... త్వరలో రాబోతున్నన కల్కి 2898 ఏడీ మరో ఎత్తు అని అంటున్నారు. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో కంప్లీట్ ఫ్యూచరిస్టిక్ సైన్స్‌ఫిక్షన్ కథతో రాబోతున్నారు. అందుకే ఈసినిమాపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. వైజయంతీ మూవీస్ బ్యానర్‌పై అశ్వనీదత్ గ్రాండ్ లెవల్‌లో నిర్మిస్తున్న ఈమూవీలో దీపికా పదుకొనే, దిశాపటానీ, అమితాబ్ బచ్చన్,కమల్‌హాసన్ తదితరులు నటిస్తున్నారు. ప్రస్తుతం ఈసినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.. ఈమూవీ మే 9న గ్రాండ్‌గా ప్రపంచ వ్యాప్తగా రిలీజ్ చేయనున్నట్టు ఇటీవల కల్కి మేకర్స్ తెలిపారు.ఇదిలా ఉండగా, ఆ డేట్‌కు కల్కి రిలీజ్ అయ్యే అవకాశం లేదన్న టాక్ విన్పిస్తోంది. విజువల్ ఎఫెక్ట్స్ పనులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని, విడుదల వాయిదా పడుతుందని టాక్ నడుస్తోంది. అయితే ఈమూవీ పక్కాగా మే 9న రిలీజ్ అవుతున్నట్టు మేకర్స్ చెబుతున్నారు. రిలీజ్‌డేట్ లో ఎలాంటి మార్పులేదని స్పష్టంచేసింది. కాగా కల్కి పస్ట్ గ్లింప్స్ రిలీజ్ తర్వాత ఒక్కసారిగా ప్రపంచం మొత్తం దృష్టి ఈసినిమాపై పడిందనే చెప్పాలి. ఈమూవీ గురించి ఇప్పటి నుంచే చర్చలు సినీ ప్రియుల్లో మొదలయ్యాయి.. అభిమానులు ఈచిత్రంకోసం ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్నారు.

# హిట్ కాంబోలో 'బస్తర్'



ప్రముఖ హీరోయిన్ ఆదాశర్మ కీలకపాత్రలో నటించిన చిత్రం కేరళ స్టోరీ ఎంతటి ఘనవిజయం సొంతం చేసుకుందోతెలిసిందే.. గత ఏడాది విడుదలైన ఈచిత్రం ఒక మతానికి వ్యతిరేకంగా ఉందనే విమర్శలు వచ్చిన విషయం



విదితమే. కాగా ఈచిత్రానికి ఎంతటి వివాదం చెలరేగిందో, ఎంతగా విమర్శలు వచ్చాయో అంతకు పదిరెట్లు వసూళ్లు సినిమాకు లభించాయనే సంగతి తెలిసిందే.. ది కేరళ స్టోరీ సినిమా ఘన విజయం నేపథ్యంలో మరోసారి ఆదాశర్మ, సుదీప్తో సోన్ కాంబి నేషన్‌లో మరో మూవీ రాబోతోందఇ.. ఈ హిట్ కాంబోలో రూపొందుతున్న బస్తర్. ది నక్సల్ స్టోరీ' టీజర్‌ను తాజాగా విడుదల చేశారు. నక్సలైట్లతో జరిగినపోరాటంలో కన్నుమూసిన జవాన్‌ల గురించి ఆదాశర్మ చెప్పే డైలాగులతో బస్తర్ టీజర్ స్టార్ట్ అయ్యిది. టీజర్‌నుచూస్తూ ఉంటే కచ్చితంగా మరో సంచలనం రాబోతోందని తెలుస్తోంది. కాగా ఈచిత్రంలో కొన్ని సున్నితమైన అంశాలను కూడ టచ్‌చేస్తున్నట్టు ఇప్పటికే మేకర్స్ తెలిపారు. పాన్‌ఇండియా రేంజ్‌లో అన్ని భాషల్లో కూడ ఈసినిమాను విడుదల చేయబోతున్నారు. మార్చి 15న రిలీజ్‌కు సన్నాహాలు ప్రారంభించారు.



# 'జాక్' టైటిల్ ఫిక్స్

ప్రముఖ దర్శకుడు బొమ్మరిల్లు భాస్కర్ మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ చిత్రం తర్వాత గ్యాస్ తీసుకుని తన తదుపరి చిత్రాన్ని స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డతో చేయబోతున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర సినీ చిత్రం ఎల్ఎల్‌పి ఈచిత్రాన్ని నిర్మిస్తోంది. ఈచిత్రం టైటిల్‌ను బుధవారం ప్రకటించారు. 'జాక్' అనే టైటిల్‌ను ఫిక్స్‌చేశార. కొంచెం క్రాక్ అనేది ఉపశీర్షికగా పెట్టారు. సిద్ధు జొన్నలగడ్డ పుట్టినరోజు సందర్భంగా రిలీజ్ చేసిన ఈ అప్‌డేట్ ఆడియెన్స్‌ను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఈచిత్రంలో సిద్ధు సరసన హీరోయిన్‌గా బేబీ మూవీ ఫేం వైష్ణవి చైతన్య హీరోయిన్‌గా నటిస్తోంది.. బివిఎస్ఎన్ ప్రసాద్ నిర్మిస్తున్నారు. ఈచిత్రం ఎలా ఉండబోతోంది అనే దానిపై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది.. ఈసినిమాకు సంబంధించి మరిన్ని వివరాలనుమేకర్స్ త్వరలో వెల్లడించనున్నారు.

# తెలుగు సినిమా పుట్టిన రోజు వేడుక

నేస్తం ఫౌండేషన్, తెలుగు సినిమా వేదిక ఆధ్వర్యం లో తెలుగు సినిమా పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రసాద్ ల్యాబ్స్‌లో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ మాజీ మంత్రి, సినీనటుడు బాబూమోహన్, సీనియర్ నిర్మాత, ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడు ఏఎం రత్నం, తెలుగు చలనచిత్ర నిర్మాతల మండలి అధ్యక్షుడు కెఎల్ దామోదర ప్రసాద్, డిజిక్వెస్ట్ అధినేత బసిరెడ్డి, తెలం గాణ ఛాంబర్ కార్యదర్శి అనుపమ్ రెడ్డి, తెలుగు ఫిల్మ్




ఛాంబర్ ఇసి మెంబర్ నాగులపల్లి పద్మిని తదితరులు పాల్గొన్నారు. ఇలాంటి వేడుక జరగటం తెలుగు చిత్ర పరిశ్రమకే గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమం నిర్వహించిన జెవి మోహన్‌గౌడ్, విజయవర్మలకు అభినందనలు తెలుపుతున్నామని చెప్పారు. కార్యక్రమంలో సీనియర్ నటి కవిత, క్యారెక్టర్ ఆర్టిస్టు శివపార్వతి, హాస్యనటుడు చిట్టిబాబు, నిర్మాత కైకాల నాగేశ్వరరావు,దర్శకులు లక్ష్మ మరేఖ గోపాలకృష్ణ, సీనియర్ పాత్రికేయుడు జగన్, నటుడు రవీంద్ర, గోపాల, డిస్ట్రిబ్యూటర్ పేపర్‌సత్యనారాయణ, 24 క్రాఫ్ట్సు సీనియర్ టెక్నీషియన్లను అతిథులు సత్కరించారు.




# మిస్టర్ ఎక్స్.. వర్కౌట్ వీడియో వైరల్

తమిళ హీరో ఆర్య తన సిసినిమాలతో బాక్సాఫీసు వద్ద చాలా సందడి చేస్తున్నారు.. గత ఏడాది రెండు చిత్రాలతో ప్రేక్షకుల ముందకు వచ్చారు.. ఈ ఏడాది ఆరంభంలోనే సంక్రాంతి కానుకగా వచ్చిన హీరో వెంకటేష్ 'సైంధవ్'లో కూడా ఆయన నటించారు. తాజాగా మిస్టర్ ఎక్స్ అనే సినిమాకు రెడీ అవుతున్నారు. మను ఆనంద్ దర్శకత్వంలో రూపొందుతోంది.. ఈసినిమా కోసం ఆర్య సిక్స్ ప్యాక్ బాడీతో రెడీ అయ్యారు. తాజాగా వీడియోను షేర్ చేసి, అందరినీ సర్ప్రైజ్ చేశారు.. షాకింగ్‌ఫిజిక్ ట్రాన్స్‌పర్మేషన్‌తో



ఆయన కన్పించారు.. సిక్స్ ప్యాక్ బాడీతో పాటు కండలు పెంచి అబ్బురపరిచారు.. మిస్టర్ ఎక్స్ సినిమాకోసం ఆర్య ఈ రకమైన లుక్‌తో రెడీ అవుతున్నారు. సోషల్‌మీడియాతో ఈ వీడియో వైరల్ అవుతోంది.. కాగా మిస్టర్ ఎక్స్‌మూవీలో సీనియర్ హీరో శరత్ కుమార్‌తోపాటు మంజువారియర్ కీలకపాత్రల్లో కన్పించను న్నారు.. ఇక హీరోయిన్‌గా అనఘ నటిస్తోంది.

# ఓటిటిలోకి రాబోతున్న హిట్‌మూవీ..

'ది కేరళ స్టోరీ' గత ఏడాది వెండితెరపై ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్‌హిట్ అందుకోవటమే కాకుండా ఒకింత వివాదాస్పదమైన సంగతి తెలిసిందే.. ఇపుడు ఈచిత్రం ఓటిటి రిలీజ్ కోసం ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు.. కొన్ని కారణాల వల్ల ఇప్పటివరకు ఓటిటి స్ట్రీమింగ్ అవ్వని ది కేరళ స్టరీ ఎట్టకేలకు జీ5 ద్వారా ప్రేక్షకుల



ముందుకు రాబోతోంది. థియేట్రికల్ రిలీజ్ తర్వాత ఈమధ్య కాలంలో మూడు నాలుగు వారాల్లోనే ఓటిటిల్లో పెద్ద హీరోల సినిమాలు వస్తున్నాయి..కానీ కేరళ స్టోరీ మాత్రం ఓటిటి స్ట్రీమింగ్ అవ్వకపోవటం వెనుక కారణం ఏంటోఅనే చర్చ సాగింది. ఇదిలా ఉంటే,, జీ5లో వచ్చే వారంలోనే ఈసినిమా స్ట్రీమిక్ కానుంది. ఈ చిత్రం ఆదాశర్మ ముఖ్యపాత్రలో నటించింది..

# ఫైర్ అండ్ రెస్క్యూ సర్వీసెస్‌లో తొలి మహిళ..



ఎటువైపు చూసినా మంటలే! అగ్నికీలలు నాలుకలు చాచి బెదిరిస్తున్నట్టుగా ఉంది. తన ముఖం సగం కాలిపోతున్న ప్పుడు అవే చివరి క్షణాలు అనుకుంది. ఆ తర్వాత ఏం జరిగిందో తనకి తెలియదు! 'అమ్మాయిని నీకెందుకీ రంగం' అని అందరూ వద్దంటున్నా.. ఫైర్ ఫైటర్‌గా కెరియర్‌ని ప్రారంభించి.. తాజాగా ఐఎఎస్ హోదాకి ఎదిగిన ఈ ఫైర్ బ్రాండ్ ప్రియా రవిచంద్రన్ గూర్చి తెలుసుకుందాం.

అమ్మాయిలైతే సాహసాలు చేయకూడదా? నన్ను నేను నిరూపించుకోవడానికి ఏదైనా చేయాలి! ఇలా ఉండేవి కాలేజీ రోజుల్లో నా ఆలోచనలు. దానికితోడు నాన్న నేనేం చేస్తానన్నా నీకు నమ్మకముందా సరే అనే వారు. ఆయనిచ్చిన భరోసాతో ఎన్‌సిసి, క్రీడల్లో దూసుకెళ్లా. చెన్నైలోని ఎతిరాజ్ మహిళా కళాశాలలో కార్పొరేట్ సెక్రటేరియట్‌షిప్‌లో డిగ్రీ చేశా. ఆ తర్వాత ఢిల్లీ జేఎన్‌యూ నుంచి పిజి, సోషియాలజీలో ఎంఫిల్ చేశా. మరోపక్క సివిల్స్‌కూ సిద్ధమవిడుతుండేదాన్ని. అప్పుడే తమిళనాడులో టిఎన్‌పిఎస్‌సి గ్రూప్-1 పరీక్షలు రాసి, ఫైర్ అండ్ రెస్క్యూ సర్వీసెస్‌కు ఎంపికయ్యా. ఈ ఉద్యోగానికి ఎంపికైన తొలి మహిళను నేనే అని తెలిసినప్పుడు నా సంబరం చూడాలి. కానీ అసలు పరీక్ష అప్పట్నుంచే మొదలైంది. ఉద్యోగం వచ్చేనాటికి ఐఆర్‌ఎస్ అధికారి రవిచంద్రన్‌తో వివాహమై రెండునెలల పసిపాప ఉంది. పసిబిడ్డతో పరీక్షలకు.. ఫైర్ అండ్ రెస్క్యూ సర్వీసెస్ డిపార్ట్‌మెట్లో ఉద్యోగం రావాలంటే.. ఫిజికల్ ట్రెనింగ్ పాసవ్వాలి. మనుషుల్ని మోస్తూ నిచ్చెన ఎక్కడం, వేగంగా పరుగులు పెట్టడం లాంటివన్నీ చేయాలి. ఒళ్లో రెండు నెలల పసిపాప. పైగా సిజేరియన్. ఈ పరిస్థితుల్లో ట్రెనింగా? ఉద్యోగం వదులుకో! అన్నవాళ్లే ఎక్కువ. కానీ నన్ను నేను నిరూపించుకొనేందుకు వచ్చిన అవకాశాన్ని ఎలా వదులుకుంటాను. నా పరిస్థితి వివరిస్తే అధికారులు. మా అమ్మ, అమ్మమ్మని తోడుగా ఉండనిచ్చారు. అలా నాగ్‌పుర్‌లోని నేషనల్ ఫైర్ సర్వీస్ కాలేజ్ నుంచీ, ఇంగ్లండ్‌లోని మోర్టోన్ ఇన్ మార్ష్ కాలేజీ నుంచీ కోర్సు పూర్తిచేసి ఫైర్ ఫైటర్‌గా ప్రత్యేకత సాధించుకున్నా. ఒసారి కోయంబత్తూర్‌లో నిర్మాణంలో ఉన్న మండపం కూలిపోయింది. ఒకతను సిమెంటులో కూరుకుపోయాడు. గట్టిగా లాగితే. మిగిలిన గోడలు కూలిపోయే పరిస్థితి. ఒపిగ్గా ప్రయత్నించి అతనితో సహా, ఐదుగురిన్ని కాపాడా. దాంతో ప్రభుత్వం నాకు మరిన్ని బాధ్యతలు అప్పగించి 2008లో ఇండస్ట్రియల్ రిస్క్ మేనేజ్‌మెంట్ శిక్షణ కోసం జర్మనీ పంపింది. ఎలాంటి మంటలు నుంచైనా కాపాడే మెలకువల్ని అక్కడే నేర్చుకున్నా.

**బతుకుతానని అనుకోలేదు...**

2012.. సంక్రాంతి పండగరోజు అప్పుడు సెంట్రల్ చెన్నై అగ్నిమాపక అధికారిణిగా ఉన్నా. అర్ధరాత్రి ఒంటి గంటలకు కంట్రోల్‌రూమ్ నుంచి ఫోన్. కలశ్‌మహల్‌లో పెద్దఎత్తున మంటలు వ్యాపించి.. చాలామంది ఆపదలో ఉన్నారని, ఎంత ప్రయత్నించినా మంటలు అదుపులోకి రాకపోవడంతో హెల్మెట్, ఫైర్‌సూటో స్వయంగా మంటల్లోకి వెళ్లా. మంటలు అంతకంతకూ ఎక్కువై పైకప్పు నా మీద కూలింది. భరించలేనంత వేడి, పొగతో ఊపిరి పీల్చుకోలేకపోతున్నా. ఎవరూ ముందుకురాలేని పరిస్థితి. అప్పటికే



నా శరీరం సగం కాలిపోయింది. ముఖం కాలిపోవడం తెలుస్తూనే ఉంది. ఆ మగతలో నా పిల్లలు. ఇన్నేళ్ల నా కల, ఆశయం అన్నీ కళ్ల ముందు రీళ్లలా కదిలాయి. నా సంకల్పమే నన్ను బతికించిందేమో! ఆసుపత్రిలో 3 నెలలున్నా.. ప్లాస్టిక్ సర్జరీ అయ్యింది. నాటి ముఖ్యమంత్రి జయలలిత ఆసుపత్రికొచ్చి పలకరించారు. డిశార్చి అయ్యాక సాహస అవార్డు అందించారు. ఆ అవార్డు ప్రధానం నాతోనే మొదలైంది. తర్వాత ప్రెసిడెంట్ అవార్డునీ అందుకున్నా. ప్రస్తుతం తమిళనాడు ఉత్తర ప్రాంత సంయుక్త సంచాలకురాలిగా ఉంటూ ఐఎఎస్ హోదా తపన నాలో ఉంది. సవాళ్లకు ఎదురెళ్లే తత్వం ఉంటే ఏ ఆడపిల్లకైనా ఇలాంటి విజయాలు సాధ్యమే. టిఎన్‌పిఎస్‌సి వంటి ప్రభుత్వ బోర్డుల్లో సభ్యురాలిగా ఉంటూ ఆడపిల్లల ఎదుగుదలకి నా వంతు సహకారం అందిస్తున్నా.

# ఈ పండ్లతో ముఖానికి సొగసు..



ముఖానికి పండ్ల సొగసు..
పండ్లలో పోషకాలు, విటమిన్లు పుష్కలంగా ఉంటాయని మనకు తెలుసు. ఇవి ఆరోగ్యాన్ని కాపాడటమే కాదు, చర్మానికి సహజమైన నిగారింపునూ అందిస్తాయి. అది ఎలా అంటే..

**నారిజం..** ఫంక్షన్, పార్టీ అనగానే క్షణాల్లో నిగారింపు కోసం ఏదో కెమికల్ ఫ్రూట్ ప్యాక్ వేసేస్తారు. అలా కాకుండా నారింజను గుజ్జుగా చేసి అందులో స్పూన్ పసుపు, తేనె వేసి కలపాలి. ఈ మిశ్రమాన్ని మోముకు పట్టించి, అరగంటగి నీటితో కడిగేస్తే సరి. ఇందులోని విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు ముఖాన్ని ప్రకాశవంతంగా మారుస్తాయి. వృద్ధాప్య ఛాయలు రాకుండా చేస్తుంది.

**అరటి..** ఎండ లేదా మొటిమలు కారణంగా ముఖం మీద మచ్చలు ఏర్పడుతుంటాయి. వీటిని దూరం చేసేందుకు పండిన అరటిపండును మెత్తగా చేసుకుని అందులో చెంచా పెరుగు, పసుపు కలిపి పేస్ట్‌లా చేసుకోవాలి. దీన్ని ముఖం, మెడ భాగాల్లో అప్లై చేసి, 20 నిమిషాల తర్వాత నీటితో కడిగేయాలి. ఇలా వారానికి రెండుసార్లు చేయడం వల్ల అరటిలో ఉండే విటమిన్ ఎ,బి6, సి, పొటాషియం వంటివి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచి మచ్చలను మాయం చేస్తారు.

**దోసకాయ..** హైడ్రేషన్ కారణంగా చర్మం పొడిబారుతుంది. దోసకాయలో నీటి శాతం అధికంగా ఉండడమే కాదు. ముఖాన్ని తేమపూరితం చేస్తుంది. కొన్ని దోసకాయ ముక్కలను మెత్తని పేస్ట్‌లా చేసుకొని అందులో స్పూన్ తేనె, బ్రౌన్ షుగర్ వేసి బాగా మిక్సీ చేసుకోవాలి. ఆ మిశ్రమాన్ని ముఖానికి పట్టించి 15 నిమిషాలు పాటు ఉంచి ఆపై కడిగేసుకుంటే సరి. ఇది సహజ మాయిశ్చరైజర్‌లా పనిచేసి తాజాదనాన్ని అందిస్తుంది.


# బ్లౌజుకి త్రీడీ పూలందం..


















జడ లేదా ముడిలో ఒదిగే పువ్వులు అమ్మాయిల అందాన్ని రెట్టింపు చేస్తాయన్నది తెలిసిందే. అందుకే ఆ పూల డిజైన్లను దుస్తులమీదకీ తెచ్చేస్తుంటారు డిజైనర్లు. పెయింటింగుల్లోనూ ఎంబ్రాయిడరీలోనూ పూలను చొప్పిస్తుంటారు. అక్కడికీ చాలదనుకున్నారేమో.. ఆ పూలకు 3డీ ఎఫెక్ట్‌ను జోడించి మరీ బ్లౌజుల్ని డిజైన్ చేస్తున్నారిప్పుడు. సుతిమెత్తగా ఉండే నెట్, జార్జెట్, నైలాన్ ఫ్యాబ్రిక్కులతో గులాబీ, తామర, లిల్లీ వంటి పూలను తయారుచేసి బ్లవుజులమీదా చేతులపైనా ప్రత్యేకంగా అటాచ్ చేస్తున్నారు. దాంతో రిసెప్షన్ వేడుకలకు ఆధునికంగా తయారవ్వాలనుకునే పెళ్లికూతుళ్లు ఈ త్రీడీ ఎంబ్రాయిడరీ పూల జాకెట్ల అందానికి ముగ్దులై మనసు పారేసుకుంటున్నారు. మరి మీకూ నచ్చాయా?

# మిక్స్‌డ్ వెజ్ ఇడ్లీ..



బ్రేక్‌ఫాస్ట్ అనగానే చాలామందికి ముందుగా గుర్తుకొచ్చేది ఇడ్లీనే. అయితే ఎప్పుడూ ఒకేలా కాకుండా ఈసారి కూరగాయలతో కలిపి ఇలా కొత్తగా ప్రయత్నించి చూడండి.

**కావాల్సినవి :** రవ్వ-కప్పు, పెరుగు-అర కప్పు, నూనె-మూడు చెంచాలు, జీలకర్ర-అరచెంచా, శనగపప్పు, మినపప్పు, చెంచా చొప్పున ఇంగువ-చిటికెడు, కరివేపాకు-రెబ్బ, పచ్చిమిర్చి, అల్లం తరుగు, కాజూ, క్యారెట్, క్యాప్సికమ్, బీన్స్ తరుగు-చెంచా చొప్పున, బఠాణీలు, పల్లీలు-కొన్ని, పసుపు-చిటికెడు, ఉప్పు-తగినంత, కొత్తిమీర తురుము, కొద్దిగా, వంటసోడా-చిటికెడు.

**తయారీ :** పాన్‌లో నూనెవేసి వేడి చేయాలి. పోపు దినుసులతోపాటు కరివేపాకు, ఇంగువా వేసుకోవాలి. ఆపై పచ్చిమిర్చి, అల్లం తరుగు, కాజూ వేసి కాసేపు వేయించాలి. ఆ తర్వాత క్యారెట్, క్యాప్సికమ్, బీన్స్ తరుగు, బఠాణీలు వేసి వేయించాలి. కావాలనుకుంటే ఇతర కూరగాయల ముక్కలనూ వేసుకోవచ్చు. ఇప్పుడు ఉప్పు, పసుపులతోపాటు రవ్వను వేయాలి. మంట చిననగా చేసి మంచి వాసన వచ్చేవరకు వేయించాలి. స్టవ్ ఆఫ్ చేసి ఈ పొడిని మరో గినెనలోకి మార్చి చల్లారానచలి. ఇందులో పెరుగు తగినన్ని నీళ్లు పోసి ఇడ్లీ పిండిలా కలపాలి. కొత్తిమీర తురుమును జత చేయాలి. 15 నిమిషాల తర్వాత కొన్ని నీళ్లు పోసి బాగా కలపాలి. ఇడ్లీ ప్లేట్‌కి నెయ్యి రాసి పిండిని ఇడ్లీలా వేసుకోవాలి. కుక్కర్‌లో పెట్టి పదిహేను నిమిషాల మధ్యస్థ మంటపై ఉడికించాలి. అంఠతే మిక్స్‌డ్ వెజ్ ఇడ్లీలు రెడీ. వీటిని కొబ్బరి చట్నీ, సాంబార్‌తో తింటే చాలా బాగుంటాయి.

## చెలిచిట్కా


కొత్తచీపురు ఎక్కువ కాలం రావాలంటే కొంచెం నీటిలో ఉప్పువేసి వేడి చేయండి. వేడి చేసిన నీటిలో చీపురు మొదళ్ళను నానబెట్టండి.

# దాంపత్యంలో వాదనలకు తావులేదు !



ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు

**ప్రశ్న:** నాకు జీవితం మీద విరక్తి కలుగుతున్నది. ఎవరికోసం, ఎందు కోసం బ్రతకాలి అనిపిస్తోంది. నా భర్త వేధింపులు భరించలేకపోతున్నాను. ఆయన వ్యసనపరుడు పైగా కోపిష్టి రోజు తాగివచ్చి ఏదో ఒకటి వాగుతుంటారు. ఎదురు మాట్లాడితే భూతులు తిడతారు. ఉన్న ఒక కొడుకు అమెరికలో ఉద్యోగం చేస్తున్నాడు. అక్కడే ఉద్యోగం చేస్తున్న తెలుగు అమ్మాయిని పెళ్ళి చేసుకున్నాడు. ఆమెకు అహంకారం ఎక్కువ. ఆమె భర్తనే లెక్క చేయదు. మా వాడు పిల్లిలాగా బ్రతుకుతున్నాడు. వారికి మూడేళ్ల క్రితం పెళ్లి అయింది. ఒక పాపకూడ ఉంది. భర్తతో వేగలేక కొడుకు వద్ద ఉందామని చూశాను. అక్కడ కోడలు కొరివి లాగా ఉంది. నా పట్ల కనీస మర్యాద కూడా చూపదు. పని మనిషికంటే హీనంగా చూస్తుంది. అందుకే అక్కడ కూడ ఉండలేక పోతున్నాను. భర్త మీద కోపంతో కోడలి వద్దకు వెళితే పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్టు అవుతుందని భయపడుతున్నాను. భర్తతో వేగలేక కొడుకు కోడలితో కలిసి సాగలేక సతమతం అవుతున్నాను. నా వయస్సు 57 యేళ్ళు. రక్తపోటు, మధుమేహం సమస్యలు ఉన్నాయి. రోజు మందులు వాడుతున్నాను. మనసు బాగలేక పోవడంతో రాత్రుల్లో నిద్ర పట్టడం లేదు. రెండు రోజుల క్రితం మావారు అనవసరంగా నాతో వాదన పెట్టుకున్నారు. నాలోను అసహనం ఉండటం వల్ల మాటా మాటా పెరిగింది. ఆయన హఠాత్తుగా నామీద పడి కొట్టారు. జుట్టు పట్టుకుని లాగి బయటికి తోసివేశారు. దిక్కున వారికి చెప్పుకో అంటూ తూలనాడారు. విడాకులు ఇచ్చేస్తానని బెదిరించారు. ఇరుగు పొరుగు చూస్తే పరువు పోతుందని నేనే సర్దుకున్నాను. కొంత సేపటి తరువాత ఇంటిలోపలికి వెళ్ళి గదిలో పడుకున్నాను. రాత్రంతా అవమాన భారంతో ఏడ్చాను. ఇన్ని బాధలు పడి, రుగ్మతలున భరిస్తూ బ్రతకడం కంటే చావడం మేలని భావిస్తున్నాను. అయితే ఆత్మహత్య చేసుకోవడానికి కూడా ధైర్య చాలడం లేదు. మా వారు ప్రభుత్వ ఉద్యోగం చేసి వాలంటరీ రిటైర్‌మెంట్ తీసుకున్నారు. ఉద్యోగంలో ఉన్నప్పుడు బాగానే సంపాదించారు. స్వంత ఇల్లు కారు, పదికోట్ల విలువగల ఆస్తులు ఉన్నాయి. నాకు కూడ వంద సవర్ల బంగారు నగలు ఉన్నాయి. నా పేరుతో రెండు కోట్ల విలువగల ఇంటి స్థలం ఉంది. ఇంత ఉన్నా ప్రేమ, అనురాగం దొరకడం లేదు. మనశ్శాంతి కరువయ్యింది. ఈ పరిస్థితులలో ఏమి చేయాలో అర్థం కావడం లేదు. కొద్ది రోజులుగా నాలో డిప్రెషన్ లక్షణాలు కనిపిస్తున్నాయి. ఇటీవల సైకియాట్రిస్టును కలుద్దామని భావించాను. అయితే ఎందుకో మనస్కరించక మానుకున్నాను. ఇప్పుడు నా భర్తను మార్చుకుని సంతోషంగా బ్రతకడానికి ఏదైనా మార్గం ఉందాలేక చావే శరణ్యం అనుకోవాలా సలహా చెప్పండి. **- ఒక సోదరి, గుంటూరు.**



**జవాబు :** అమ్మా, మీ సమస్య అర్థం అయ్యింది. ఆత్మహత్య దేనికీ పరిష్కారం కాదు. చావే శరణ్యం అనుకోవడం తప్పు. మీ సమస్యను మీరే లోతుగా విశ్లేషిస్తే పరిష్కారం స్ఫురిస్తుంది. మీ వారు వ్యసనపరుడు అన్నారు. రోజు తాగి వచ్చి గొడవ పడుతున్నారు ఇక్కడ రెండు అంశాలను విడి విడిగాను, కలిపి ఆలోచించాలి. ఒకటి తాగుడు వ్యసనం అది ఇప్పటికి ఇప్పుడు వచ్చింది కాదనుకుంటాను. చాలా రోజుల నుంచి ఉంది. గతంలో మీరు భరించి ఉంటారు. అప్పుడే కొంత శ్రద్ధ తీసుకుని తాగుడు మాన్పించి ఉండవచ్చు. అందుకు ప్రయత్నం చేశారో లేదో తెలియడం లేదు. ఇప్పటికైనా మించిపోయింది. లేదు. ఆయనను సున్నితంగా మాట్లాడి ఒప్పించి డీ ఆడిక్షన్ చికిత్స చేయిస్తే సమస్య పరిష్కారం అవుతుంది. ఇక రెండవ అంశం ఆయన ప్రవర్తన. సహజంగా కొందరు భర్తలు అహంకారధోరణి ప్రదర్శిస్తుంటారు. వారికి కుటుంబ సంబంధాల పట్ల అంత శ్రద్ధ ఉండదు. కొందరి ప్రవర్తన మంచిది అయినప్పటికి తాగినప్పుడు కొంత విపరీతంగా ప్రవర్తిస్తారు. కొంతమంది తాగినప్పుడు చాలా నెమ్మదిగా ఉంటారు. కాబట్టి మీవారి సహజ ప్రవృత్తి, ప్రవర్తన అర్థం చేసుకోండి. ఆయనలో అహంకార స్వభావం ఉన్నట్లయితే కొంత సర్దుకునే ప్రయత్నం చేయండి. దాంపత్య జీవితంలో ఎవరో ఒకరు సర్దుకోవడం తప్పదు. ఇక్కడ హక్కులకంటే బరువు బాధ్యతలు ముఖ్యం. ఒకరు తగ్గి ప్రవర్తిసేన పరువేమీ పోదు. పైగా తగ్గడం వల్ల అనవసర గొడలు తగ్గుతాయి. అలాగే భర్త మనసు ఎరిగి లౌక్యం ప్రదర్శించండి. ఎట్టి పరిస్థితులలోను వాదనలు వద్దు. దాంపత్య జీవితంలో చర్చలే తప్ప వాదనలకు తావు లేదు. వాదనలు పెరిగితే వివాదాలు తలెత్తుతాయి. చర్చలు సాగితే సమస్యలు పరిష్కారం అవుతాయి. కాబట్టి మీ భర్తకు చికిత్స చేయించడానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వండి. ఆయన ఆరోగ్యం కోసం అన్న భావన కలిగించి ఒప్పించండి. అలాగే లౌక్యం ప్రదర్శిస్తూ సర్దుకునే ప్రయత్నం చేయండి. అలాగే మంచి అభిరుచులు, సత్సంబంధాలు పెంచుకుని మనసును డైవర్ట్ చేసుకోండి. రోజు సాయంత్రం, వీలైతే ఉదయం వాకింగ్ లేదా యోగ సాధన చేయండి. దీనివల్ల ఒత్తిడి తగ్గి, రాత్రి నిద్రపడుతుంది. అలాగే ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఇక కోడలి పట్ల కూడ మీ దృష్టి కోణం మార్చుకోండి. ఆమె ప్రవర్తనకు కారణాలు తెలుసుకోండి. మీ అబ్బాయితో ఆమె సంతృప్తి కరంగా ఉందా అన్న విషయం గమనించండి. ఆమె ప్రవర్తనలో లోపం ఉంటే పట్టించుకోవడం మానేయండి. అనవసరంగా ఆలోచించడం మానేయండి. మీతో మీరు గడపడం అలవర్చుకోండి.

వ్యధ

# సాయి సాయం



ఆధ్యాత్మికం

సాయిబాబా భక్తులకు సాయం చేస్తాడన్నది అందరకు విదితమే. అయితే ఏ రకంగా చేస్తారో, ఊహకు అందదు. నానా సాహెబ్ చందోర్కరుకు భిల్లుని రూపంలో నీటిని ఇచ్చాడు, బాలారాం మన్కడ్‌కు పల్లెటూరి బైతు రూపంలో టికెట్టు ఇచ్చాడు. డేంగ్లే పొలంలో, సాయి తన రూపంలోనే కనబడి బిడ్డను వర్షం బారి నుండి కాపాడాడు. అలా ఎన్నో, ఎన్నెన్నో! మహా సమాధి అనంతరం? అది 1956వ సంవత్సరంలో ఎస్. ఎస్.సి. పరీక్షలు చివరి రోజు తరువాత జరిగిన సంఘటన అంటే స్కూలు సెలవులలో జరిగినది. ఒక విద్యార్థి ఎస్.ఎస్.సి. చివరి పరీక్ష వ్రాసాడు. జ్వరం వచ్చింది. అతనికి తండ్రి లేదు. జ్వరంలోనే గడ్డ లేచింది. అయినా అది తగ్గింది. కానీ కాళ్లు చచ్చుబడ్డాయి. నడవలేకపోతున్నాడు. అతని తల్లి కలవరపడ్డది. వైద్యం చేయించింది. డబ్బు ఖర్చు అయింది గాని వ్యాధి తగ్గలేదు. ఎవరో షిరిడీ సాయినాథుని మహత్మం గూర్చి తెలిపారు. ఆమెలో ఆశ జనించింది. ఆశతో బాటుగా భక్తి కూడా మొదలైంది. ఆ తల్లి, కుమారులు ప్రయాసతో షిరిడీ చేరుకున్నారు. ఆమె కుమారుని బాబా మహాసమాధి దగ్గరకు తీసుకుపోతానంటే అతడు రానన్నాడు .కారణం సాయిపైన భక్తి లేక కాదు. తనను ఎవరో మోసుకుంటూ తీసుకువెళ్లాలి. అది అతనికి నచ్చలేదు. అందరూ నవ్వుతారని అతని బాధ. ఆమె ఒంటరిగానే సమాధి మందిరానికి, ద్వారకామాయికి వెళ్లి బాబాను వేడుకుంది. రెండవ రోజు కూడా అంతే. మూడవ రోజు కూడా అతను రానన్నాడు. ఆమె కాకడ ఆరతికి వెళ్లి ఎంతో ఆర్తితో వచ్చింది. మరల సమాధి మందిరం దగ్గరకు పోయి సాయిని కన్నీటితో ప్రార్థించింది. వెనుకకు తిరిగి చూచింది. ఒక స్తంభాన్ని పట్టుకుని నిల్చున్న కుమారుడు కనిపించాడు. ఆమె ఆశ్చర్యపోయింది. కుమారుడు తనను సమాధి మందిరమలోనికి తెచ్చాడని చెప్పాడు. అది సాయి లీలే అనుకున్నది ఆమె. కుమారునికి ఊతమిస్తూ సాయికి నమస్కారం చేయించింది. మెల్ల మెల్లగా ఒక నెల తిరిగేసరికి తన కాళ్ళ మీద నిలబడి నడవసాగాడు కుర్రవాడు. ఆ రోజు ఏప్రిల్ 29. ఇది భక్తికిసాయి ఇచ్చే ప్రతిఫలం.

**- యం.పి.సాయినాథ్**



# డర్బన్ జట్టుకు షాక్..

## ఫైనల్‌కు దూసుకెళ్లిన సన్‌రైజర్స్

**హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** దక్షిణాఫ్రికా టీ20 లీగ్ రెండో సీజన్‌లో డిపెండింగ్ చాంపియన్ సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేఫ్ అదరగొట్టింది. ఆల్‌రౌండ్ షోతో సత్తా చాటి వరుసగా రెండోసారి ఫైనల్‌కు దూసుకెళ్లింది. కేఫ్‌టౌన్‌లో జరిగిన క్వాలిఫయర్1లో డర్బన్ సూపర్ జెయింట్స్‌పై 51 పరుగులు తేడాతో విజయం సాధించింది. వర్షం అంతరాయం కలిగించిన ఈ మ్యాచ్‌లో



డేవిడ్ మలన్ (63) హాఫ్ సెంచరీతో చెలరేగగా, పేసర్లు మార్కో జాన్‌సెన్, ఒట్నియెల్ బార్టమన్‌లు బుల్లెట్ లాంటి బంతులతో డర్బన్ జట్టు ఫైనల్ ఆశలపై నీళ్లు చల్లారు ఎలిమినేటర్ పోరులో పార్ల్ రాయల్స్, జోబర్గ్ సూపర్ కింగ్స్ బుధవారం తలపడ్డాయి. ఈ మ్యాచ్ విజేత గురువారం జరుగబోయే క్వాలిఫయర్ 2లో డబ్న్ జట్టును ఢీకొననుంది. తొలుత బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ నిర్ణీత ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 157 పరులు చేసింది. మలన్ 45 బంతుల్లో 63 పరుగులు, 6ఫోర్లు, ఒకసిక్సర్‌తో డర్బన్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. మరో ఎండ్‌లో కెప్టెన్ ఎడెన్ మర్క్‌రమ్ (30) పరుగులతో రాణించాడు. అనంతరం భారీ ఛేదనలో డర్బన్ జట్టుకు శుభారంభం దక్కలేదు. ఓపెనర్ టోని డిజారనఇజ (2), మాథ్యూ బ్రీట్జ్‌కే (3)లు 13 పరుగులకే డగౌట్‌కు చేరారు. మ ఇడిలార్డర్‌లో వియాన్ మల్డర్ (38), హ్యెఈచ్ క్లాసెన్ (23)లు పోరాడినా, పేసర్లు మార్కో జాన్‌సెన్, ఒట్నియెల్ బార్టమన్ చెరో నాలుగు వికెట్లతో డర్బన్ జట్టును కోలుకోలేని దెబ్బతీశారు. దాంతో డర్బన్‌పై సన్‌రైజర్స్ జట్టు 51 పరుగుల తేడాతో గెలుపొందింది.




# మూడు ఫార్మట్లలో నంబర్ 1

## తొలి ఆసియా క్రికెటర్లుగా కోహ్లీ, బుమ్రా

**హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** భారత్ క్రికెటర్లు విరాట్ కోహ్లీ, స్పీడ్‌స్టర్ జస్ప్రీత్ బుమ్రా అరుదైన ఘనత సాధించారు. అన్ని ఫార్మాట్లలో నవంబర్ 1 ర్యాంక్ సాధించిన తొలి ఆసియా ఆటగాళ్లుగా రికార్డు సృష్టించారు. అంతర్జాతీయ క్రికెట కౌన్సిల్ (ఐసీసీ) బుధవారం ప్రకటించిన టెస్ట్ బౌలర్ ర్యాంకింగ్స్‌లో బుమ్రా నంబర్ 1 స్థానానికి చేరాడు. దాంతో కోహ్లీ తర్వాత టెస్టులు, వన్డేలు, టీ20ల్లో టాప్ ర్యాంక్ దక్కించికున్న తొలి భారత ఆటగాడిగా బుమ్రా నిలిచాడు. అంతేకాకుండా టెస్ట్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానం దక్కించుకునన తొలి పేసర్‌గా బుమ్రా చరిత్ర సృష్టించాడు. వైజాగ్ టెస్ట్‌లో సంచలన బౌలింగ్ ప్రదర్శనతో క్రికెట్ దిగ్గజాల ప్రశంసందుకున్న బుమ్రా మొదటిసారి ఫస్ట్ ర్యాంక్ సొంతం చేసుకున్నాడు. ప్రపంచంలోని గొప్ప క్రికెటర్లలో ఒకడైన కోహ్లీ అన్ని ఫార్మాట్లలో టన్నుల కొద్దీ పరుగులు సాధించాడు. క్లాస్ ఇన్నింగ్స్‌లతో పలు రికార్డులు బద్దలు కొట్టిన ఈ ఛేజ్ మాస్టర్ అన్ని ఫార్మట్లలో నవంబర్ 1 ర్యాంక్ సాధించాడు. విరాట్ 2013 వన్డే ర్యాకింగ్స్‌లో అగ్రస్థానం దక్కించుకున్నాడు. అనంతరం 2018లో నంబర్ 1 టెస్టు బ్యాటర్‌గా కోహ్లీ రికార్డు క్రియేట్ చేశాడు. టీ20ల్లోనూ పరుగుల వరద పారించిన కింగ్‌ను 2022లో అగ్రస్థానం వరించింది. కాగా బుమ్రా విషయానికి వస్తే రెండేళ్ల క్రితం వన్డేల్లో, టీ20ల్లో నవంబర్ 1 బౌలర్‌గా నిలిచాడు. ప్రస్తుతం ఈ యార్కర్ కింగ్ వన్డేల్లో ఆరో స్థానంలో, టీ20ల్లో 82వ ర్యాంక్‌లో కొనసాగుతున్నాడు. ఇప్పటి వరకూ 34 టెస్టులు ఆడిన బుమ్రా 10 సార్లు ఐదు వికెట్ల ప్రదర్శన చేశాడు. ఇంగ్లండ్‌తో వైజాగ్‌లో జరిగిన రెండో టెస్టులో 9 వికెట్లు తీసి 150 వికెట్లు ఖాతాలో వేసుకున్నాడు. ఈ స్పీడ్‌స్టర్ వన్డేలోలన 149, టీ20ల్లో 74 వికెట్లు పడగొట్టాడు.

# ఒకే టెస్టులో రెండు సెంచరీలు

## అరుదైన క్లబ్‌లో ఆరుగురు భారత్ క్రికెటర్లు



**హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** స్వదేశంతో దక్షిణాఫ్రికాతో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో కేన్ విలియమ్సన్ శతకాల మోత మోగిస్తున్నాడు. బే ఓవల్‌లో జరిగిన మొదటి టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీ బాదిన విలియమ్సన్, రెండో ఇన్నింగ్స్‌లోనూ వంద కొట్టాడు. తద్వారా ఒకే టెస్టులో రెండు సెంచరీలు బాదిన ఐదో న్యూజిలాండ్ ప్లేయర్‌గా రికార్డు నెలకొల్పాడు. విలియమ్సన్ కంటే ముందు గ్లెన్ టర్నర్, హోవర్త్, ఆంన్రడూ జోన్స్, పీటర్ ఫుల్టన్‌లు ఈ ఫీట్ సాధించారు. ఇతర జట్లులో కూడా ఒకే టెస్ట్ శతకాలు బాదిన క్రికెటరులన చాలా మందే ఉన్నారు. ఇక టీమిండియా విషయానికి వస్తే ఆరుగురు క్రికెటర్లు రెండు ఇన్నింగ్స్‌లో మూడు అంకెల స్కోర్ చేశారు. లెజెండరీ ఆటగాడు సునీల్ గవాస్కర్ ఏకంగా మూడుసార్లు ఈ ఫీట్ నమోదు చేయగా, మిస్టర్ డిపెండబుల్ రాహుల్ ద్రవిడ్ రెండు సార్లన డబుల్ ధమాకా మోగించాడు. విజయ్‌హజారే, విరాట్ కోహ్లీ, అజింక్యారహానే, రోహిత్ శర్మలు ఒకే టెస్టులో రెండు శతకాలతో ఈ క్లబ్‌లో స్థానం సంపాదించారు. ఇక భారత్ జట్టు తరపున ఒకే టెస్టులో రెండు శతకాలు బాదిన రికార్డు మాత్రం విజయ్ హజారే పేరిట ఉంది. భారత డాన్ బ్రాడ్‌మన్‌గా గుర్తింపు పొందిన హజారే 1948లో ఆస్ట్రేలియాతో ఆడిలైడ్‌లో జరిగిన టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో 116, రెండో ఇన్నింగ్స్‌లో 145 పరుగులు కొట్టాడు. ఆతర్వాత లిటిల్ మాస్టర్ సునీల్ గవాస్కర్ 1971లో వెస్టిండీస్‌పై రెండు సెంచరీలు బాదాడు. 1978లో గవాస్కర్ పాకిస్థాన్‌తో జరిగిన లాహోర్ టెస్టులో వెస్టండీస్‌పై ఈడెన్ గారెడ్స్‌లో రెండు ఇన్నింగ్స్‌లోనూ శతకంతో గర్జించాడు. దాంతో మూడుసార్లు ఈ పీట్ సాధించిన తొలి భారత క్రికెటర్‌గా గవాస్కర్ రికార్డు నెలకొల్పాడు. అలాగే రాహుల్ ద్రవిడ్ 1999లో మొదటిసారి న్యూజిలాండ్‌పై రెండు ఇన్నింగ్స్‌లోవంద కొట్టాడు. హామిల్టన్ టెస్టులో మొదట 190, ఆ తర్వాత 130 పరుగులు బాదాడు. తదుపరి 2005లో దయాది పాకిస్థాన్‌పై మిస్టర్ డిపెండబుల్ రెండు శతకాలతో విజృంభించాడు. భారత రన్ మిషీన్ విరాట్ కోహ్లీ కూడా ఈ అరుదైన క్లబ్‌లో చోటు దక్కించుకున్నాడు. విరాట్ 2014లో ఆస్ట్రేలియాపై అడిలైడ్ టెస్టులో 115, 141) రెండు సెంచరీలు బాదాడు. అజింక్యా రహానే 2015, రోహిత్ శర్మ 2019లో దక్షిణాఫ్రికాపై రెండు ఇన్నింగ్స్‌ల్లో సెంచరీలు కొట్టి వార్తల్లో నిలిచారు..



# దక్షిణాఫ్రికాపై కివీస్ రికార్డు విజయం

**హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** సొంతగడ్డపై దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి టెస్టులో న్యూజిలాండ్ సూపర్ విక్టరీ కొట్టింది. 281 పరుగుల తేడాతో భారీ విజయం సాధించింది. సుదర్ఘ్ పార్మాట్‌లో సఫారీలపై కివీస్‌కు ఇదే పెద్ద విజయం కావడం గమనార్హం. 1994లో జోహన్నెస్‌బర్గ్‌లో జరిగిన టెస్టులో కివీస్ 137 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాను ఓడించింది. 528 పరుగుల భారీఛేదనలో ఆల్‌రౌండర్ కైలీజేమీసన్ 4 వికెట్లు తీసి దక్షిణాఫ్రికాను ఓటమిఅంచుల్లోకి నెట్టాడు. దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్‌లో డేవిడ్ బెడింగన్ (87)ఒక్కడే హాఫ్‌సెంచరీతో పోరాడినా జట్టును గెలిపించలేక పోయాడు. శాంట్నర్ చివరి వికెట్ తీయడంతో 247 పరుగుల వద్ద సఫారీ జట్టు ఇన్నింగ్స్ ముగిసింది. డబుల్ సెంచరీతో చెల రేగిన యువ ఓపెనర్ రచిన్‌రవీంద్ర (240)కు ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఈ విజయంతో కివీస్ 2టెస్టులసిరీస్‌లో 1-0తోఆధిక్యంతోకి దూసుకెళ్లింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో భారీ స్కోర్ చేసింది. రచిన్ రవీంద్ర (240) డబుల్ సెంచరీ, కేన్ విలియమ్సన్ (118)సెంచరీలతో కదం తొక్కడంతో 511 పరుగులు కొట్టింది. అనంతరం సఫారీలను కివీస్ పేసర్లు హడలెత్తించారు. ఓవర్‌నైట్ స్కోరు 80/4తో మూడోరోజు తొలిఇన్నింగ్స్ కొనసాగించిన దక్షిణాఫ్రికా 162 పరుగులకు ఆల్‌అవుట్ అయింది. అనంతరం రెండోఇన్నింగ్స్ ప్రారంభించిన న్యూజిలాండ్‌ను విలియమ్సన్ (109) మరో సెంచరీతో ఆదుకున్నాడు. నాలుగో రోజు 179పరుగుల వద్ద ఇన్నింగ్స్ డిక్లేర్ చేసిన సౌథీ సేన దక్షిణాఫ్రికాను 247 పరుగులకే కట్టడి చేసి భారీ విజయాన్ని అందుకుంది.

# వాణిజ్యం


# ప్రపంచ చమురు డిమాండ్‌లో అగ్రస్థానంలో భారత్!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:** భారతదేశం పారిశ్రామికీకరణ చెందుతున్న తరుణంలో 2030 నాటికి ప్రపంచవ్యాప్తంగా చమురు డిమాండ్‌లో భారత్ మొదటి స్థానంలో ఉంటుందని అంతర్జాతీయ ఇంధన సంస్థ (ఐఇఎ) బుధవారం తెలిపింది. గోవాలో జరిగిన ఇండియా ఎనర్జీ వీక్‌లో ఈ నివేదికను విడుదల చేశారు. ప్రపంచంలోని మూడవ అతిపెద్ద చమురు దిగుమతి దారు, వినియోగదారు అయిన భారత్‌లో చమురు డిమాండ్ 2023 లో 5.5 మిలియన్ బ్యారెల్స్ నుంచి 2030 నాటికి 6.6 మిలియన్ బ్యారెల్స్‌కు చేరుతుందని ఐఇఎ నివేదిక అంచనా వేసింది. భారత్ రోజుకు దాదాపు 1.2 మిలియన్ బ్యారెళ్ల చమురు డిమాండ్‌ను సాధించడానికి సిద్ధంగా ఉంది. ఇది గ్లోబల్‌గా అంచనా వేసిన 3.2 మిలియన్ బ్యారెళ్లతో పోలిస్తే మూడింట ఒక వంతు కంటే ఎక్కువ పెరుగుతుంది. ఈ విభాగంలో చైనాను దాటుకుని భారత్‌లో చమురు డిమాండ్ మరింత పైకి చేరుతుందని నివేదిక అంచనా వేసింది. అలాగే భారత్ తమ చమురు డిమాండ్‌ను తీర్చడానికి ఏడేళ్ల వ్యవధిలో ఒక మిలియన్ బిపిడిల కొత్త రిఫైనింగ్ సామర్థ్యాన్ని అభివృద్ధి చేస్తుందని, 2030 నాటికి ముడి దిగుమతులను 5.8 మిలియన్ బిపిడిలకు పెంచుతుందని ఐఇఎ తెలిపింది. దేశీయంగా చమురు డిమాండ్ వృద్ధికి ప్రధాన మూలం డీజిల్ భారీ పారిశ్రామిక విస్తరణే అని నివేదిక పేర్కొంది. అయితే భారత్‌లో కొత్తగా ఎలక్ట్రిక్ వాహనాలు, ఇతర గ్రీన్ ఇంధనాల కారణంగా 2030 నాటికి 4.80 లక్షల బిపిడి అదనపు చమురు డిమాండ్ తగ్గుతుందని ఐఇఎ తెలిపింది.



# ఫ్లాట్‌గా ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబై, ఫిబ్రవరి 7:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఫ్లాట్‌గా ముగిసాయి. ఆసియా మార్కెట్ల నుంచి వచ్చిన అనుకూల సంకేతాలతో లాభాల్లో ప్రారంభమైన సూచీలు, తర్వాత నష్టాల్లోకి జారుకున్నాయి. ఐటి, ఫైనాన్షియల్ స్టాక్స్‌లో లాభాల స్వీకరణకు ఇన్వెస్టర్లు మొగ్గుచూపడమే ఇందుకు కారణం. చివరికి సెన్సెక్స్ 34.09 పాయింట్లు క్షీణించి 72,152 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ ఒక పాయింట్లు లాభపడి 21,930.50 పాయింట్ల వద్ద నిలిచింది. ఎస్‌బిఐ, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, బజాజ్ ఫైనాన్స్, నెస్లే ఇండియా, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. టెక్ మహీంద్రా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఇన్ఫోసిస్, టిసిఎస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు షేర్లు నష్టాలు చవిచూశాయి. డాలరుతో మారకంలో రూపాయివిలువ రూ.82.96గా ఉంది. జపాన్ నిక్కీ మినహా మిగిలిన ఆసియా మార్కెట్లు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్




ధర 79.04 డాలర్లు, ఔన్స్ బంగారం ధర 2050.60 డాలర్ల వద్ద ట్రేడయింది. టాటా గ్రూప్‌నకు చెందిన టిఆర్‌ఎఫ్ షేర్లు 20శాతం పెరిగాయి. టాటా స్టీల్‌లో విలీన ప్రతిపాదనను రద్దు చేసుకున్నట్లు ఆ కంపెనీ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొనడంతో షేర్లు రాణించాయి. ఎన్ఎస్ఇలో కంపెనీషేరు 19.99శాతం లాభంతో రూ.327.0 వద్ద నిలిచింది. పేటిఎం షేర్లు వరుసగా రెండోరోజూరాణించాయి. బుధవారం 10శాతం లాభంతో అప్పర్ సర్క్యూట్‌కు చేరి రూ.496.25వద్ద ముగిసింది. ప్రభుత్వ రంగానికి చెందిన కెనరా బ్యాంకు బోర్డు ఫిబ్రవరి 26న భేటీ కానుంది. ఈ భేటీలో ఈక్విటీ షేర్ల విభజన నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

# ఎస్ బ్యాంకు షేర్ల ర్యాలీ

**ముంబై, ఫిబ్రవరి 7:** దేశంలోని చాలా మంది ఇన్వెస్టర్లు ప్రస్తుతం బ్యాంకింగ్ రంగంలోని షేర్లను కొనుగోలు చేసేందుకు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు. ఈ క్రమంలో చాలా మంది దృష్టి తక్కువ ధరలో అందుబాటులో ఉన్న ఎస్‌బ్యాంకు షేర్లపై పడింది. ఇటీవల దేశంలోని అతిపెద్ద రిటైల్ బ్యాంకింగ్ దిగ్గజం హెచ్‌డిఎఫ్‌సి కొత్తగా 9శాతం వాటాలను ఎస్ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకుల్లో పెంచుకునేందుకు రిజర్వ్ బ్యాంకు నుంచి గ్రీన్ సిగ్నల్ లభించింది. దీంతో చాలామంది ఎస్ బ్యాంకు షేర్లను కొనేందుకు ఎగబడుతున్నారు. ఈ క్రమంలోనే బుధవారం కంపెనీ షేర్ ధర 6శాతానికిపైగా పెరిగి రూ.27.15కు చేరుకుంది. దీంతో షేరు కొత్త గరిష్టానికి చేరింది. గడచిన రెండు రోజుల్లో ఎస్‌బ్యాంకు షేర్లు 17శాతం కంటే ఎక్కువ పెరిగాయి. ఎస్ బ్యాంకులో తన వాటాను 9.5శాతానికి పెంచుకోవడానికి హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు గ్రూప్‌కు రిజర్వ్ బ్యాంకు అనుమతి లభించింది. ఈ ఆమోదం తర్వాత ఎస్ బ్యాంకు షేర్లలో బలమైన పెరుగుదల కొనసాగుతుండగా, షేర్లు మరింత పెరిగే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అంటున్నారు. దీనికి ముందు ఎస్ బ్యాంకు షేర్లు ఇన్వెస్టర్లను చాలా కాలం పాటు నిరీక్షించేలా చేశాయని మార్కెట్ విశ్లేషకుడు కుష్ బోహ్రా చెప్పారు. దాదాపు మూడేళ్ల తర్వాత స్టాక్ తిరిగి పుంజుకుంటోంది. నవంబర్ 2023లో ఎస్ బ్యాంకు షేర్లు రూ.16స్థాయిలో ట్రేడవుతుండగా, ప్రస్తుతం మాత్రం రూ.26 దాటాయి. బ్యాంకు షేర్లు ఈ స్థాయిని దాటితే తమ తదుపరి లక్ష్యం రూ.35 అవుతుందని బోహ్రా చెప్పారు. ఒకవేళ ఎస్ బ్యాంకు షేర్లు కీలకమైన రూ.35మార్కును విజయవంతంగా బ్రేక్ చేస్తే రానున్న కాలంలో 45 రూపాయల స్థాయికి చేరుకుంటాయని బోహ్రా తన అంచనాలను




వెల్లడించారు. దీంతో చాలా మంది రిటైల్ పెట్టుబడిదారులు దీర్ఘకాలిక పెట్టుబడి ఆలోచనతో ఎస్ బ్యాంకు షేర్లను కొనుగోలు చేసేందుకు ఎగబడుతున్నారు. గత కొన్ని నెలలుగా మంచి పెరుగుదల కనిపించింది.

# హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వడ్డీరేట్ల పెంపు

**ముంబై, ఫిబ్రవరి 7:** ప్రైవేటు రంగానికి చెందిన దేశీయ అతిపెద్ద బ్యాంకు హెచ్‌డిఎఫ్‌సి రుణాలపై వడ్డీరేట్లను సవరించింది. బెంచ్‌మార్క్‌గా వ్యవహరించే మార్జినల్ కాస్ట్ ఆఫ్ లెండింగ్ రేట్స్‌ను (ఎంసిఎల్ఆర్) 10 బేసిస్ పాయింట్ల మేర సవరించింది. పెరిగిన వడ్డీ రేట్లు ఫిబ్రవరి 8 నుంచి అమల్లోకి వస్తాయని బ్యాంకు తెలిపింది. దీంతో ఈ రేట్లతో అనుసంధానం అయిన రుణాలు ప్రియం కానున్నాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు ఎంసిఎల్ఆర్ రేట్లు 8.90శాతం నుంచి 9.35శాతం మధ్య ఉన్నాయి. ఓవర్‌నైట్ ఎంసిఎల్ఆర్ 10 బేసిస్ పాయింట్లు పెంచింది. దీంతో ఈ రేటు 8.80 శాతం నుంచి 8.90శాతానికి పెరిగింది. ఒక నెల ఎంసిఎల్ఆర్ 8.85 శాతం నుంచి 8.95శాతానికి, మూడు నెలల ఎంసిఎల్ఆర్ 9 శాతం నుంచి 9.10శాతానికి, ఆరు నెలల ఎంసిఎల్ఆర్‌ను 9.30శాతానికి బ్యాంకు సవరించింది. వినియోగదారు రుణాలకు అనుసంధానం అయ్యే యేడాది ఎంసిఎల్ఆర్‌ను 9.25శాతంనుంచి 9.3శాతానికి హెచ్‌డిఎఫ్‌సి సవరించింది. మూడేళ్ల ఎంసిఎల్ఆర్‌ను 9.35శాతంవద్ద స్థిరంగా ఉంచింది. ఎంసిఎల్ఆర్ అనేది రుణానికి వసూలు చేయాల్సిన కనీస వడ్డీరేటు. బ్యాంకులు ఎప్పటికప్పుడు ఈరేట్లను ప్రకటించాల్సి ఉంటుంది. అంతకంటే తక్కువ రేటును బ్యాంకులు వసూలు చేయకూడదు. ఆర్‌బిఐ రెపోరేట్లకు అనుగుణంగా ఎంసిఎల్ఆర్ మారుతూ ఉంటుంది. ఇక హెచ్‌డిఎఫ్‌సి బేస్ రేటు 9.25 శాతంగా ఉంది. 2023 సెప్టెంబర్ 25 నుంచి ఇది అమల్లో ఉంది. మరోవైపు ఆర్‌బిఐ మానిటరీ పాలసీ కమిటీ సమావేశం ఫిబ్రవరి 6న ప్రారంభమైంది. ఫిబ్రవరి 8న తన నిర్ణయాలను వెలువరించనుంది.

# డెలివరీ బాయ్‌గా పనిచేసిన ఫిన్‌టెక్ సిఇఒ!

**ముంబై, ఫిబ్రవరి 7:** అత్యున్నత విద్యాసంస్థల్లో చదివితేనే సృజనాత్మకత అబ్బుతుందనేది అపోహే అని క్రెడ్ సిఇఒ కునాల్‌షా నిరూపించారు. సాధారణ కాలేజీ నుంచి తత్వశాస్త్రంలో డిగ్రీ చేసిన యువకుడు ఫిన్‌టెక్ స్టార్టప్‌తో భారత్ దృష్టిని ఆకర్షించారు. అంత తెలివైన వ్యక్తి తత్వశాస్త్రం ఎందుకు చదివాడనే ప్రశ్నకు ఇన్ఫోఎడ్జ్ సిఇఒ సంజీవ్ బిక్‌చందానీ ఎక్స్ పోర్టుతో సమాధానం లభించింది. ఇటీవల సంజీవ్ ఓ కాఫీ షాప్‌లో క్రెడ్ సిఇఒ కునాల్‌షాను కలిశారు. ఈ సందర్భంగా వారి మధ్య జరిగిన సంభాషణలో ఆసక్తికర విషయాలు బయటకు వచ్చాయి. ఈ అంశాలను బిక్‌చందానీ ఎక్స్‌లో పోస్టు చేశారు. 'ఢిల్లీలోని ఓ కాఫీషాప్‌లో కునాల్ షాతో కలిసి కొద్దిసేపు గడిపాను. ఐఐటి, ఐఐఎం నుంచి వచ్చిన వారు అత్యధికంగా కనిపించే స్టార్టప్‌ల ప్రపంచంలో ఈ విల్సన్ కళాశాల తత్వశాస్త్ర విద్యార్థి నిలిచాడు. 'డిగ్రీలో ఫిలాసఫీనే ఎందుకు చదివావు, నీ 12వ తరగతి మార్కులకు అందులోనే సీటు వచ్చిందా? అనేక ఆసక్తితో ఆ కోర్సులో చేరావా?' అని ప్రశ్నించారు. ఇందుకు ఆయన స్పందిస్తూ, తన కుటుంబం నాడు దివాలా తీయడంతో డెలివరీ బాయ్, డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా ఫుల్‌టైమ్ ఉద్యోగాలు చేసినట్లు తెలిపారు. ఉదయం 8-10 గంటల మధ్యలో తరగతులు నిర్వహించే ఏకైక సబ్జెక్ట్ ఫిలాసఫీ కావడంతో దానిని ఎంచుకొన్నట్లు వెల్లడించారు. సెల్యూట్' అని సంజీవ్ పోస్టు చేశారు. దీనికి నెటిజన్లు స్పందిస్తూ, ఆయన జీవితం స్ఫూర్తిదాయకం అని పేర్కొన్నారు. కునాల్‌షా జీవితంలోని నిర్ణయాలు చాలా మందిని ఇప్పటికీ ఆశ్చర్యపరుస్తుంటాయి. క్రెడ్ సిఇఒ హోదాలో ఆయన కేవలం రూ.15వేల వేతనం మాత్రమే తీసుకొంటున్నట్లు గతేడాది 'ఆస్క్ మీ ఎనీథింగ్' కార్యక్రమంలో వెల్లడించి నెటిజన్లను ఆశ్చర్యపర్చాడు. సంస్థ లాభదాయకంగా మారే వరకు తన వేతనం ఇంతేనని పేర్కొన్నారు. ఇన్వెస్టర్ రూపంలో కునాల్ పలు స్టార్టప్‌ల్లో ఇప్పటికే పెట్టుబడులు పెట్టారు.




# అమెజాన్‌లో మళ్లీ లేఆఫ్స్..

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:** కొత్త యేడాదిలో రోజులు గడుస్తున్నా కొద్దీ తొలగింపుల గందరగోళం కార్పొరేట్ కంపెనీల్లో మరింతగా పెరిగిపోతోంది. వాస్తవానికి చక్కబడాల్సిన పరిస్థితులు మరింతగా దిగజారడం అన్ని రంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులను ఆందోళనలకు గురిచేస్తోంది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా టెక్ పరిశ్రమలో తొలగింపులు సంచలనంగా మారిపోయాయి. ఈ క్రమంలోనే అమెరికా టెక్, ఇ-కామర్స్ కంపెనీ అమెజాన్ తన హెల్త్‌కేర్ సెగ్మెంట్ నుంచి దాదాపు 400 మంది ఉద్యోగులను తొలగించాలని ప్లాన్ చేసింది. ఇదే విషయాన్ని కంపెనీ హెల్త్‌కేర్ సర్వీసెస్ అధికారి నీల్ లిండ్సే ఉద్యోగులకు లేఖ ద్వారా వెల్లడించారు. అమెజాన్ కొత్త ట్యాబ్‌ను తెరచిందని, దీని కారణంగా తన హెల్త్ కేర్ యూనిట్‌లో కొన్ని వందల ఉద్యోగాలు తగ్గించబడతాయని అందులో పేర్కొన్నారు. ప్రభావితమయ్యే ఉద్యోగుల సంఖ్యను మాత్రం రివీల్ చేయలేదు. అమెజాన్ వన్ మెడికల్, అమెజాన్ ఫార్మసీలో దాదాపు 115 స్థానాలు తొలగించబడవచ్చు. అంతేకాకుండా ఈ రంగంలో మరిన్ని ఉద్యోగుల తొలగింపులు జరిగే అవకాశం ఉంది. మొత్తం 400 మంది ఉద్యోగులు ఉపాధి కోల్పోవచ్చని అంచనా వేయబడింది. ప్రస్తుత సమయంలో కంపెనీ తన వన్ మెడికల్ విభాగం నష్టాలను భారీగా తగ్గించాలని చూస్తున్న తరుణంలో తాజా పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. అలా ఈ యేడాది అదనంగా 100 మిలియన్ డాలర్లు ఆదా చేయవలసిందిగా హెల్త్‌కేర్ కంపెనీని అమెజాన్ కోరింది. వన్ మెడికల్ తన స్థిర నిర్వహణ ఖర్చులను మొత్తం ఆదాయంలో 41శాతం నుంచి 20 శాతానికి తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకుంది. జులై 2022లో అమెజాన్ వన్ మెడికల్‌ను 3.9 బిలియన్ డాలర్లు వెచ్చించి కొనుగోలు చేసింది. కొత్త యేడాదిలో అమెజాన్ అనేక విభాగాల్లో తన ఉద్యోగులను తొలగింపులను ప్రకటిస్తోంది. ఈ యేడాది ఇప్పటి వరకు దాదాపు 32 వేల మంది టెక్కీలు తమ ఉద్యోగాలను కోల్పోయారు. తొలగింపులు చేస్తున్న కంపెనీలలో ఇ-కామర్స్ ప్లాట్‌ఫారమ్ అమెజాన్, సేల్స్‌ఫోర్స్ ఇంక్, మెటా ఇంక్ వంటి పెద్ద దిగ్గజాలు ఉన్నాయి.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.